అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 3-03-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 13 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

జేఎన్‌యూలో నిరసనలు చేస్తే

రూ.50 వేలు జరిమానా



న్యూఢిల్లీ : ప్రతిష్టాత్మక జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో విద్యార్థుల గొంతు నొక్కేందుకు వైస్ ఛాన్సెలర్ శాంతిశ్రీ కొత్త నిబంధనలను అమల్లోకి తేనున్నారు. ఈ నిబంధనల ప్రకారం... యూనివర్సిటీలో ఆందోళనలు, ధర్నాలు, నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులకు రూ.50 వేల వరకూ జరిమానా విధిస్తారు. అలాగే జరిమానాతో పాటు ఆ విద్యార్థి అడ్మిషన్‌ను కూడా రద్దు చేస్తూ వైస్ ఛాన్సెలర్ కొత్త నిబంధనలను తీసుకొచ్చారు. ప్రధాని మోడీపై బీబీసీ రూపొందించిన 'ద మోడీ క్వశ్చన్' డాక్యుమెంటరీని విద్యార్థి సంఘాలు జేఎన్‌యూలో ప్రదర్శించిన విషయం తెలిసిందే. కాగా, దానికి వ్యతిరేకంగానే వైస్ ...9లో

పెండింగ్‌లో బిల్లులు

గవర్నర్ తీరుపై సుప్రీంను ఆశ్రయించిన రాష్ట్ర ప్రభుత్వం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లులకు ఆమోదం తెలపకుండా రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పెండింగ్‌లో పెట్టారంటూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఇప్పటివరకు 10 బిల్లులపై ఆమోదముద్ర వేయకుండా పెండింగ్‌లో పెట్టారని పిటిషన్ దాఖలు చేసింది. సెప్టెంబరు నుంచి 7 బిల్లులు, గతనెల నుంచి 3బిల్లులు రాజ్‌భవన్ లో పెండింగ్‌లో ఉన్నాయని వివరించింది.ప్రతివాదులుగా గవర్నర్ కార్యదర్శి, కేంద్ర ...9లో

మేఘాలయలో హంగ్



మేఘాలయలో విజయం సాధించిన ఎన్‌పీపీ చీఫ్, సీఎం కాంన్‌రాడ్ సంగ్మా

- ఏ పార్టీకీ రాని స్పష్టమైన మెజారిటీ
- అతిపెద్ద పార్టీగా ఎన్‌పీపీ.. 26 స్థానాలు సొంతం
- రెండు సీట్లకే పరిమితమైన బీజేపీ
- త్రిపురలో బీజేపీ కూటమికి మెజారిటీ
- గత ఎన్నికల కంటే 11 స్థానాలు తగ్గుదల
- నాగాలాండ్‌లో ఎన్‌డీపీపీ-బీజేపీ కూటమి విజయం

న్యూఢిల్లీ : ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. మేఘాలయలో 59 స్థానాలకు గానూ ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాలేదు. అయితే నేషనల్ పీపుల్స్ పార్టీ(ఎన్‌పీపీ) అత్యధికంగా 26 స్థానాలను గెలుచుకొని అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇక త్రిపురలో 60 స్థానాలకు ఎన్నికలు జరగగా.. అధికార బీజేపీ కూటమి 33 స్థానాలు గెలుచుకొని ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన స్పష్టమైన మెజారిటీని సాధించింది. నాగాలాండ్‌లోనూ 60 స్థానాలకు నేషనలిస్ట్ డెమొక్రటిక్ ప్రొగ్రెస్సివ్ పార్టీ(ఎన్‌డీపీపీ)-బీజేపీ కూటమి 37 స్థానాల్లో విజయం సాధించి రెండో సారి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. త్రిపురలో గత నెల 16న, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల్లో గతనెల 27న అసెంబ్లీ ఎన్నికలు జరిగిన విషయం విదితమే.

మేఘాలయలో హంగ్.. బీజేపీకి షాక్

మేఘాలయలో గత ఎన్నికల్లో ఎన్‌పీపీతో కలిసి అధికారాన్ని పంచుకున్న బీజేపీకి ఈ ఎన్నికల్లో గట్టి దెబ్బ ఎదురైంది. ఎన్‌పీపీతో విభేదాలు రావడంతో బీజేపీ మేఘాలయలో ఒంటరి పోరుకు సిద్ధమైంది. మొత్తం 59 స్థానాలకు కాషాయ పార్టీ తన అభ్యర్థులను నిలబెట్టింది. కేవలం ఇద్దరు అభ్యర్థులు గెలుపొందారు. ఇక ఎన్‌పీపీ గత ఎన్నికల కంటే 6 సీట్లను పెంచుకొని 26 స్థానాలను కైవసం చేసుకున్నది. రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇక యూడీపీ 11 స్థానాలు, కాంగ్రెస్ 5 స్థానాల్లో, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) 5 సీట్లలో, ఇతరులు 10 స్థానాల్లో విజయం సాధించారు.

59 అసెంబ్లీ స్థానాలకు గానూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 30కి పైగా స్థానాలను గెలుచుకోవాల్సి ఉంటుంది. మొత్తమ్మీద ఏ పార్టీ కూడా అధికారానికి కావాల్సినన్ని స్థానాలు గెలుచుకోలేకపోయింది. దీంతో ఇక్కడ హంగ్ ...2లో

త్రిసభ్య కమిటీ సిఫారసుల మేరకే

ఈసీల నియామకం

ప్రస్తుత వ్యవస్థ రద్దు

- కమిటీలో ప్రధాని, ప్రతిపక్ష నేత, సీజేఐ
- సుప్రీం కీలక తీర్పు

ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సభ్యులుగా ఉన్న కమిటీనే ఎన్నికల సంఘంలో నియామకాలను చేపట్టాలని స్పష్టం చేసింది. ఈ త్రిసభ్య కమిటీ చేసిన సిఫార్సులను అనుసరించి కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి మాత్రమే నియమించాలని పేర్కొంది. ఈ మేరకు ఐదుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం 5-0 మెజార్టీతో ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది.



న్యూఢిల్లీ : సీఈసీ, ఎన్నికల కమిషనర్ల నియామకాల కోసం కొలీజియం వంటి వ్యవస్థను రూపొందించాలని కోరుతూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయమూర్తులు జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ సిటి రవికుమార్‌లతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. ఎన్నికల కమిషనర్ల నియామకాల్లో ప్రస్తుతమున్న వ్యవస్థను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. వీరి నియామకాల కోసం పార్లమెంట్ కొత్త చట్టం తీసుకొచ్చేంత వరకు ఈ త్రిసభ్య కమిటీ అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. ఒకవేళ ప్రతిపక్ష నేత లేకపోతే ప్రతిపక్షంలో మెజార్టీ పార్టీ సభ్యుడు కమిటీలో ఉండాలని సుప్రీంకోర్టు సూచించింది. అయితే, ఎన్నికల కమిషనర్ల తొలగింపు ప్రక్రియ, సీఈసీల తొలగింపు వలే ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని ధర్మాసనం ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. పారదర్శకత లేకపోతే వినాశకర పరిణామాలకు దారితీస్తుందని అభిప్రాయపడింది. రాజ్యాంగ పరిధిలోనే ఈసి పని చేయాలని, ఎన్నికల కమిషన్ న్యాయబద్ధంగా వ్యవహరించాలని సూచించింది.

"మీడియాలోని కొన్ని వర్గాలు, తమ అమూల్యమైన పాత్రను మరచిపోయి, సిగ్గులేకుండా పక్షపాతంగా మారినట్లు కనిపిస్తున్నాయి" అని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారం వ్యక్తం చేసింది. రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో ఎన్నికల కమిషనర్ల స్వతంత్రత, ఎన్నికల్లో ధనబలం పెరగడం, రాజకీయాలను నేరపూరితం చేయడం వంటి కొన్ని అంశాలపై వ్యాఖ్యానించింది. "డబ్బు బలం, రాజకీయాలను నేరపూరితం చేసే పాత్రలో భారీ పెరుగుదల ఉంది. మీడియాలోని కొన్ని వర్గాలు తమ అమూల్యమైన పాత్రను మరచిపోయి సిగ్గులేకుండా పక్షపాతంగా మారాయి" అని పేర్కొంది. "ఈసీ స్వతంత్రంగా ...9లో



మనోహర్ సప్రే | ఓపి భట్ | జస్టిస్ దేవ్‌ధర్ | కెవి కామత్ | నందన్ నీలేకని | సుందరేశన్

అదానీ వ్యవహారంపై ఆరుగురు సభ్యులతో కమిటీ

- న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే నేతృత్వం

న్యూఢిల్లీ : అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దీనిపై విచారణ జరిపించేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటుచేసింది. విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే నేతృత్వంలో ఆరుగురు సభ్యులతో కమిటీ నియమించింది. అదానీ-హిండెన్ బర్గ్ వివాదంపై దాఖలైన నాలుగు పిటిషన్ల బ్యాచ్‌ను విచారించిన ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ జెబి పార్ధీవాలాలతో కూడిన అత్యున్నత ధర్మాసనం గురువారం ప్యానెల్‌ను ఏర్పాటుచేసింది. ప్రస్తుత కమిటీకి సప్రే నాయకత్వం వహిస్తుండగా.. ముంబయి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జెపి దేవధర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ చైర్మెన్ ఓపి భట్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ...2లో

గిరిజన సంఘం నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

57 మందితో కార్యవర్గం

- రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా ధర్మానాయక్, శ్రీరాంనాయక్



మిర్యాలగూడ నుంచి
నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నూతన కమిటీ గురువారం ఎన్నికైంది. మిర్యాలగూడలోని ముడావత్ బిక్షానాయక్ నగర్‌లో జరిగిన ఆ సంఘం మూడో మహాసభలు విజయవంతంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రతినిధులు 57 మందితో కూడిన కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో ఆఫీసు బేరర్లుగా 13 మందిని మహాసభ ఎన్నుకుంది. రాష్ట్ర అధ్యక్షులుగా ఎం.ధర్మానాయక్, కార్యదర్శిగా ఆర్.శ్రీరాంనాయక్ తిరిగి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గుగులోతు ధర్మ డి.రవినాయక్, గుగులోత్ భీమాసాహెబ్, వి.వీరన్న, కొర్ర శంకర్, సహాయకార్యదర్శులుగా భూక్యా వీరభద్రం, ఆంగోత్ వెంకన్న, ఎం.బాలునాయక్, ఎం.రవినాయక్, ఎం.శంకర్‌నాయక్‌తోపాటు ఒక మహిళను కోఆప్షన్ సభ్యురాలిగా మహాసభ ఎన్నుకుంది.

హిందూత్వతో గిరిజనుల ఉనికి ప్రశ్నార్థకం

అధికారంతో బీజేపీ మభ్యపెడుతున్నది

- ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నేత బృందాకరత్

వివరాలు 2లో..

వంటగ్యాస్ ధర వెంటనే ఉపసంహరించుకోవాలి

రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాలు, ప్రజాసంఘాల నిరసన

- నిరసనలో పాల్గొన్న బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు
- మోడీ దిష్టిబొమ్మల దహనం
- తగ్గించాలి : ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లులక్ష్మి





నవతెలంగాణ- విలేకరులు

గ్యాస్ ధరల మంటపై ప్రధాని మోడీ దిష్టిబొమ్మలు దహనమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాలు, ప్రజాసంఘాలు, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొని కేంద్రంపై నిప్పులు చెరిగారు.

పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. సూర్యాపేటలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎనిమిదేండ్ల కిందట రూ.400 ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధరను రోజురోజుకూ పెంచడం మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు వంట గ్యాస్ ధర రూ.1176.50కు పెరిగిందన్నారు. అంతకు ముందు సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం నుంచి వాణిజ్య భవన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నకిరేకల్‌లో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు.

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండరు ధరలు తగ్గించాలని చిట్యాలటౌన్‌లో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని శివాజీ నగర్ కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో కట్టెల పొయ్యి, సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ...9లో

జయతీ ఘోష్‌కు అరుదైన గౌరవం

గ్లోబల్ అగ్రికల్చరల్ ఎకనామిక్ అవార్డుకు ఎంపిక



న్యూఢిల్లీ :ప్రముఖ ఆర్థిక విశ్లేషకురాలు, జేఎన్‌యూ మాజీ ప్రొఫెసర్ జయతి ఘోష్ గ్లోబల్ అగ్రికల్చరల్ ఎకనామిక్స్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ ఏడాదికి గాను ప్రతిష్టాత్మక పెన్ /జెకె గాల్‌బ్రైత్ అవార్డు ఆమెను వరించినట్టు అగ్రికల్చరల్ అండ్ ...5లో

10న ఢిల్లీలో దీక్ష

పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి : ఎమ్మెల్సీ కవిత డిమాండ్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10వ తేదీ ఢిల్లీలో నిరాహార దీక్ష చేపడుతున్నట్టు భారత జాగతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు. గురువారంనాడిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ తన ఎన్నికల మేనిఫెస్టోలో రెండుసార్లు హామీ ఇచ్చిందనీ, అమల్లోకి మాత్రం తేవట్లేదని అన్నారు. ఇందుకు నిరసనగా భారత జాగతి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఒక రోజు నిరాహార దీక్ష చేస్తున్నట్టు ప్రకటించారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దీక్ష చేపట్టాలనుకున్నామనీ, అయితే ఆ రోజు హెూలీ పండుగ ఉన్నందున 10వ తేదీన ...2లో

ఆర్బీఎల్ గుర్తింపు ఎన్నికల్లో

సీఐటీయూ హ్యాట్రిక్

31 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం

- ఓటేసిన గెలిపించిన కార్మికులందరికీ ధన్యవాదాలు : చుక్క రాములు



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని ఆర్బీఎల్ పరిశ్రమ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించింది. 31 ఓట్ల మెజార్టీతో సీఐటీయూ ఘనవిజయం సాధించింది. గురువారం రాణే బ్రేక్ లైనింగ్ పరిశ్రమ యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో డిప్యూటీ ...9లో

సోలార్‌పై కేంద్రం బాదుడు

ఉపకరణాలపై భారీగా పన్నులు పెంపు

- సబ్సిడీల కుదింపు
- ఈనెల 15 నుంచి అమల్లోకి...
- కుట్రపూరితం-రెడ్కో చైర్మెన్ వై సతీష్‌రెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సోలార్ విద్యుదుత్పత్తిపై కేంద్రం కొరడా ఝళిపించింది. ఇప్పటి వరకు దీనిపై ఇస్తున్న సబ్సిడీల్లో భారీగా కోతలు విధించింది. అలాగే సోలార్ ఉపకరణాలపై పన్నులనూ పెంచేసింది. ఫలితంగా వినియోగదారులపై మరింత ఆర్థికభారం పడనుంది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయాలు ఈనెల 15 నుంచి అమల్లోకి రానున్నాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. దేశంలోనే సోలార్ విద్యుదుత్పత్తిలో తెలంగాణ రెండో స్థానంలో ఉంది. ఇప్పుడు ఈ ప్రగతిని నిరోధించేలా కేంద్రం నిర్ణయాలు తీసుకుంటున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్ర నిర్ణయాల వల్ల 40 గిగావాట్ల ప్రాజెక్టులు నిలిచిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆందోళన వ్యక్తం చేసింది. వివరాల్లోకి వెళ్తే... పర్యావరణ పరిరక్షణ పేరుతో బొగ్గు ఆధారిత విద్యుదుత్పత్తిని తగ్గించుకొని, పునరుత్పాదక విద్యుదుత్పత్తిపై రాష్ట్రాలు దృష్టి పెట్టాలని గతంలో కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా జెన్‌కోలు థర్మల్ కేంద్రాల్లో ఉత్పత్తిని 2023-24లో 20 శాతం, 2024-25లో 35 శాతం, 2025-26లో 45 శాతం మేరకు తగ్గించుకోవాలని పేర్కొంది. ఆ స్థానంలో పునరుత్పాదక విద్యుత్‌ను ప్రోత్సహించాలని తెలిపింది. తాజాగా ఇప్పటి వరకు సోలార్ ప్యానల్స్‌పై ఇస్తున్న రాయితీల్లో కోత విధిస్తూ కేంద్రం రాష్ట్రాలకు ఉత్తర్వులు పంపింది. సోలార్ విద్యుత్ ఉపకరణాలపై జీఎస్టీని 5 శాతం నుంచి 12 శాతానికి పెంచుతున్నట్టు పేర్కొంది. ప్రస్తుతం గృహ వినియోగానికి ఒక కిలోవాట్ పీక్ సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటే రూ.21,320 సబ్సిడీ ఉంది. ఈ ...9లో

కేంద్రం చర్యలు కుట్రపూరితం



గుజరాత్ తర్వాత తెలంగాణలోనే సోలార్ విద్యుదుత్పత్తి అధికంగా ఉంది. ప్రస్తుతం దాదాపు 4వేల మెగావాట్ల వ్యవస్థాపిత సామర్థ్యం ఉంది. మరో రెండువేల మెగావాట్ల ప్రాజెక్టులు టెండర్ దశలో ఉన్నాయి. అవిపూర్తయితే సోలార్ విద్యుదుత్పత్తిలో గుజరాత్‌ను అధిగమిస్తాం. కేంద్రం సోలార్ విద్యుత్‌కు అడ్డంకులు సష్టించి దాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేలా నిర్ణయాలు తీసుకుంటున్నది. మరో రెండు మూడేండ్లలో సోలార్‌పై పూర్తిగా సబ్సిడీ ఎత్తేసే దిశగా ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. కేంద్రం వెంటనే తమ నిర్ణయాన్ని మార్చుకోవాలి. పునరుత్పాదక ఇంధన శక్తిలో అతి ముఖ్యమైన సోలార్‌ను ప్రోత్సహించేలా సబ్సిడీని పెంచాలి. జీఎస్టీ, దిగుమతి సుంకాలను వెంటనే తగ్గించాలి.

రెడ్కో చైర్మెన్ వై సతీష్‌రెడ్డి

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

గుడిసెలోకి దూసుకెళ్లిన లారీ

- నిద్రిస్తున్న ముగ్గురు వలస కార్మికులు మృతి



నవతెలంగాణ-రామచంద్రాపురం

సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలోని కొల్లూరు వద్ద అవుటర్ రింగ్ రోడ్‌పై లారీ అదుపుతప్పి పక్కనే ఉన్న గుడిసెలోకి దూసుకెళ్లింది. దీంతో గుడిసెలో నిద్రిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటన గురువారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. హర్యానా రాష్ట్రానికి చెందిన లారీ బియ్యం లోడ్‌తో పటాన్‌చెరు నుంచి గచ్చిబౌలి వైపు వెళ్తోంది. మార్గమధ్యంలో కొల్లూరు ఔటర్ రింగ్ రోడ్డు వద్దకు రాగానే నిద్ర మత్తులో ఉన్న డ్రైవర్ అజాగ్రత్త కారణంగా లారీ అదుపుతప్పి పక్కనే గల గుడిసెలోకి దూసుకెళ్లింది. దీంతో గుడిసెలో నివాసముంటున్న వలస కార్మికులు.. ఓఆర్ఆర్ చెట్లకు నీరు పోసి జీవనం సాగించే కర్నాటక రాష్ట్రానికి చెందిన బాబు రాథోడ్(48), కమలీ భాయ్(43), బసప్ప రాథోడ్(23) అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న మియాపూర్ ఏసీపీ నరసింహారావు సిబ్బందితో అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. బియ్యం లోడ్‌తో ఉన్న లారీని భారీ క్రేన్లు, జేసీబీలతో పక్కకు తీయించారు.

గౌరవెల్లి ప్రాజెక్టు హామీ ఏమైంది సీఎం..? పూర్తైతే 1.5లక్షల ఎకరాలకు నీరు

- గ్యాస్ పెంపుపై బీఆర్ఎస్ ఆందోళనలు బూటకం
- హాత్ సే హాత్ జోడో యాత్రలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ - సైదాపూర్

గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తయితే లక్షా 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని, కుర్చీ వేసుకుని ఈ ప్రాజెక్టును పూర్తి చేయిస్తానని చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు ఎందుకని ప్రాజెక్టు మొదలు పెట్టలేదని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా గురువారం కరీంనగర్ జిల్లాలోని సైదాపూర్ మండలం సర్వాయిపేటలో పర్యటించారు. ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి స్థానికంగా ఉన్న పాపన్న చారిత్రక ప్రదేశాలను సందర్శించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాచరిక పోకడలకు వ్యతిరేకంగా చేతివృత్తులు, పేదల పక్షాన పోరాడిన సర్దార్ పాపన్న స్ఫూర్తితో నేడు బహుజనులు ఏకమై పోరాడాలన్నారు. ఇప్పుడు తెలంగాణ ముసుగులో కొంత మంది దొరలు ఈ ప్రాంతాన్ని దోచుకుంటున్నారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక మైనింగ్స్ నుంచి రక్షణ కల్పించి ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. గ్యాస్ ధర పెంపుపై బీఆర్ఎస్ చేస్తున్న నిరసనలు బూటకమని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ధర పెంపుపై వచ్చే నష్టాన్ని భరించకుండా జనాన్ని తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

మేఘాలయలో హంగ్

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ ఏర్పడింది. దీంతో మేఘాలయ రాజకీయాల్లో ప్రభుత్వ ఏర్పాటుపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. అయితే, తుది ఎన్నికల ఫలితాల అనంతరం ముందుకు ఎలా వెళ్లాలనే దానిపై నిర్ణయం తీసుకుంటామనీ ఎన్‌పీపీ చీఫ్, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కాంన్‌రాడ్ సంగ్మా అన్నారు. మేఘాలయలో ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎన్‌పీపీకి మద్దతు తెలపాలనీ ఆ రాష్ట్ర బీజేపీకి మా పార్టీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా సూచించారని అసోం సీఎం హిమంత విశ్వ శర్మ ట్వీట్ చేశారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు కోరుతూ సీఎం కాన్‌రాడ్ సంగ్మా కేంద్ర మంత్రి అమిత్ షాకు ఫోన్ చేశారని వివరించారు. బీజేపీ ఎన్‌పీపీకి మద్దతు తెలిపినా బలం 28కే చేరుతుండటం గమనార్హం. గత ఎన్నికల్లో ఎన్‌పీపీ, బీజేపీ కూటమి.. యూడీపీ, ఇతరులతో కలిసి మేఘాలయలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

త్రిపురలో బీజేపీ కూటమికి తగ్గిన స్థానాలు

త్రిపురలో తిరుగులేదనీ, అత్యధిక స్థానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలమని ధీమాతో ఎన్నికలకు వెళ్లిన బీజేపీకి ఎదురు దెబ్బ తగిలింది. గతంలో కంటే 11 స్థానాలను తక్కువగా పొందింది. మొత్తం 60 స్థానాలున్న త్రిపుర అసెంబ్లీ ఎన్నికల పోరు వామపక్ష కూటమి, బీజేపీ కూటమికి మధ్య హోరాహోరీగా సాగింది. ఓటర్లను, అభ్యర్థులను బెదిరించడం.. రిగ్గింగ్‌కు పాల్పడటం.. ముఖ్యంగా వామపక్ష కూటమి అభ్యర్థులపై దాడికి తెగబడటం, అధికార దుర్వినియోగం వంటి చర్యలకు బీజేపీ దిగింది. అధికారులు కూడా ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా వ్యవహరించడం వంటి ఘటనలు త్రిపుర ఎన్నికల్లో చోటు చేసుకున్నాయి.

అయినప్పటికీ బీజేపీ పార్టీకి గత ఎన్నికల కంటే స్థానాలు తగ్గాయి. గత ఎన్నికల్లో బీజేపీ, ఐపీఎఫ్‌టీ (ఇండీజీనియస్ ప్రొగ్రెస్సివ్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర) కూటమికి మొత్తం 44 స్థానాలు (బీజేపీకి 36, ఐపీఎఫ్‌టీకి 8) రాగా.. ప్రస్తుతం 11 స్థానాలు తగ్గి అది 33కి పరిమితమైనా రాష్ట్రంలో రెండో సారి అధికారాన్ని చేపట్టనున్నది. వామపక్ష, కాంగ్రెస్ కూటమి 14 సీట్లలో విజయం సాధించింది. ప్రత్యేక రాష్ట్ర సాధన డిమాండ్‌తో తొలిసారిగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో నిలిచిన టిప్రా మోతా చక్కటి ప్రదర్శనను కనబర్చింది. మొత్తం 13 స్థానాలను గెలుచుకొని బీజేపీ కూటమికి గట్టి షాక్ ఇచ్చింది. ఐపీఎఫ్‌టీ ఓట్లను టిప్రా మోతా చీల్చి ఈ సీట్లను గెలిచిందని విశ్లేషకులు తెలిపారు.

నాగాలాండ్‌లో..

నాగాలాండ్‌లో మొత్తం 59 స్థానాలకు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇక్కడ ఎన్‌డీపీపీ-బీజేపీ కూటమి 40:20 నిష్పత్తిలో సీట్ల పంపకం జరుపుకొని పోటీ చేశాయి. ఎన్‌డీపీపీ 25 స్థానాలు, బీజేపీ 12 స్థానాలు గెలుచుకొని రెండో సారి ఇక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నాయి. గత ఎన్నికల్లో ఇక్కడ ఎన్‌డీపీపీ, బీజేపీ.. జేడీ(యూ), ఇండిపెండెంట్ సాయంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే.

అదానీ వ్యవహారంపై ఆరుగురు సభ్యులతో కమిటీ

(మొదటిపేజీ తరువాయి)

నందన్ నీలేకని, బ్యాకింగ్ దిగ్గజం కెవి కామత్, కార్పొరేట్ న్యాయవాది సోమశేఖర్ సుందరేశన్‌లను కమిటీ సభ్యులుగా నియమించింది. ఈ ప్యానెల్‌కు అన్నివిధాలా సహకారాన్ని అందించాలని కేంద్రంతోపాటు, ఆర్థిక చట్టబద్ధమైన సంస్థలను, సెబీ చైర్‌పర్సన్‌ను ధర్మాసనం ఆదేశించింది.

సెబీ నిబంధనలలోని సెక్షన్ 19 ఉల్లంఘన జరిగిందా, స్టాక్ ధరల్లో ఏమైనా అవకతవకలు జరిగాయా అనే దానిపై దర్యాప్తు చేయాలని, రెండు నెలల్లో విచారణ జరిపి స్టేటస్ రిపోర్టు సమర్పించాలని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. రెగ్యులేషన్ నిబంధనల ఉల్లంఘన ఉంటే కచ్చితంగా సెబి విచారణ చేపట్టాలని పేర్కొంది. ఈ విషయంలో గతంలో కేంద్రం సీల్డ్ కవర్లో పంపిన ప్రతిపాదనలను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించిన విషయం తెలిసిందే.

కదం తొక్కిన అంగన్‌వాడీలు

సమస్యలు పరిష్కరించాలంటూ భారీ నిరసన ర్యాలీలు

- కలెక్టరేట్లు, ఐసీడీఎస్ కార్యాలయాల ఎదుట ధర్నా
- అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి : అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి

అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ కదం తొక్కారు. ఐసీడీఎస్‌ను ప్రయివేటీకరించే కుట్రను నిరసిస్తూ.. తమ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. మూడ్రోజులపాటు సమ్మె చేపట్టారు. గురువారం రెండో రోజు భారీ నిరసన ర్యాలీలు తీశారు. అనంతరం కలెక్టరేట్లు, ఐసీడీఎస్ కార్యాలయాల ఎదుట ధర్నా చేశారు.





రంగారెడ్డి- వికారాబాద్ జిల్లాలో...



మహబూబ్‌నగర్ జిల్లాలో...

నవతెలంగాణ- విలేకరులు

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, సీఐటీయూ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ ఎదుట వందలాది మందితో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, ఐసీడీఎస్‌కు కేంద్రం బడ్జెట్ పెంచాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టీచర్లతో సమానంగా అంగన్వాడీ ఉద్యోగులకు వేతనం, పెన్షన్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించాలని, జీఓ నెం 14, 19, 8ను వెంటనే సవరించాలని కోరారు.

ధర్నాలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి

అంగన్‌వాడీల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని, ఈ విషయంపై ఈరోజే ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని మాజీ ఎమ్మెల్యే జూలకటి రంగారెడ్డి అన్నారు.

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ.. ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలని, అంగన్వాడీలపై రాజకీయ ఒత్తిడిలను తగ్గించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలకే ఫుడ్ సరఫరా చేయాలన్నారు. నల్లగొండ ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు.

రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అంగన్‌వాడీలు ధర్నాలు, ర్యాలీలు, నిరసనలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలకేంద్రంలో ఒంటి కాలిపై నిల్చొని నిరసన తెలిపారు. ఆమనగల్‌లో సీఐటీయూ జిల్లా నాయకులు కురుమయ్య ఆధ్వర్యంలో ఐసీడీఎస్ కార్యాలయం నుంచి స్థానిక బస్టాండ్ వరకు భారీ ర్యాలీ తీశారు. మాడ్గుల, కడ్తాల్, తలకొండపల్లి, ఆమనగల్ ఐసీడీఎస్ పరిధిలోని సుమారు 300 మంది అంగన్‌వాడీలుఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. రాజేంద్ర నగర్ ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. అనంతరం చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ తీశారు.

హన్మకొండ కలెక్టరేట్ వరకు ప్రదర్శన చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.పద్మ ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. మహబూబాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జనగామ జిల్లా కలెక్టరేట్ ఎదుట బైటాయించి ప్లకార్డులు ప్రదర్శించారు. కలెక్టరేట్ ఎదుట వంటావార్పు, భోజనాలు చేసి తమ బాధలను వెలిబుచ్చారు.

ఖమ్మం జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలు దీక్ష చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో కలెక్టరేట్ ఎదుట దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ప్రారంభించారు. ఈ దీక్షలో ఓ టీచర్ తన చంటి బిడ్డతో వచ్చి పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ ఎదుట రెండో రోజు దీక్షా శిబిరాన్ని కొనసాగించారు. నిర్మల్ జిల్లా కలెక్టరేట్, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఐసీడీఏఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు నిరసన తెలిపారు.

హిందూత్వతో గిరిజనుల ఉనికి ప్రశ్నార్థకం

ముదావత్ బిక్షానాయక్ నగర్ నుంచి
బి.బసవపున్నయ్య

బీజేపీ, ఆర్ఎస్ఎస్ గిరిజన తెగల మధ్య తగవులు, తెంపులు పెడుతూ వారి ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్నాయని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నేత, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకారత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్రమత్తంగా ఉండటం ద్వారా మతోన్మాద ప్రమాదాన్ని ఎదుర్కోవాలని సూచించారు. గిరిజన పరిస్థితులను అధ్యయనం కోసం ప్రత్యేకంగా ఒక సర్వేను నిర్వహించాలనీ, తద్వారా సమస్యలను గుర్తించి పోరాటాల రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా విద్యారంగంలో ఈ తరహా సర్వే అవసరమని వ్యాఖ్యానించారు. తమ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకోవడం కోసం లక్షలాది మంది గిరిజనులను ఫణంగా పెట్టేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు సిద్ధమయ్యాయని విమర్శించారు. గురువారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) మూడో రాష్ట్ర మహాసభల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. గిరిజనుల రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులపై ప్రస్తుతం విస్తృతంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో, వారి ప్రయోజనాలను దెబ్బతీసేందుకు కేంద్రంలోని మోడీ సర్కారు, ఆర్ఎస్ఎస్ కుతంత్రాలకు పాల్పడుతున్నాయని నిరసన వ్యక్తం చేశారు. గిరిజనులపై తప్పుడు కేసులు, లాఠీ ఛార్జీలు, దోపీడీ,దాడుల ద్వారా భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. గిరిజన సంఘం పోరాటాలు, త్యాగాలతో నిర్మిస్తున్నారనీ, ఆ ప్రయత్నం కొనసాగించాలని సూచించారు.

రాజకీయాలకు అతీతంగా పోరాటం
ట్రైకార్ చైర్మెన్ రాంచందర్‌నాయక్

రాజకీయాలకు అతీతంగా పోరాడటం ద్వారానే గిరిజనులపై వివక్ష, దోపిడిని ఎదుర్కోవాలని తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్ ఈ. రాంచందర్‌నాయక్ పిలుపునిచ్చారు. భూమి గిరిజనుల ఆయుధమనీ, దానినే నమ్ముకుని బతుకుతున్నారని చెప్పారు. నేడు కారల్‌మార్క్స్, ఎంగెల్స్, అంబేద్కర్ ఫోటోలతోపాటు కుమ్రం భీమ్, బిర్సా ముండా, సేవాలాల్ మహారాజ్ ఫోటోలను కూడా పెడుతున్నారని చెప్పారు. దశాబ్దకాలంపాటు వామపక్ష విద్యార్థి రాజకీయాల్లో పనిచేశానని చెప్పారు. పోడుభూములపై గిరిజనసంఘం చేస్తున్న ఉద్యమాలను అభినందిస్తున్నట్టు చెప్పారు.

దళితులు, గిరిజనులు ఐక్యం గా ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పుణ్యమేనని చెప్పారు. అట్టడుగున ఉన్న గిరిజన సమస్యలపై తెలంగాణ గిరిజన సంఘం పనిచేయడం సంతోషమని వ్యాఖ్యానించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని కోరారు. కష్టపడిపనిచేస్తే ఫలితాలు వస్తామని చెప్పారు.

సమస్యలు ఒకేలా ఉన్నాయి
ఆదివాసీ అధికార్ రాష్ట్రయ మంచ్ జాతీయ నాయకులు గురుశాంత్

కర్నాటకతోపాటు తెలంగాణలోనూ గిరిజనుల సమస్యలు ఒకేలా ఉన్నాయని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకులు గురుశాంత్ అన్నారు. మేము సైతం పోరాటాలు చేయగలమని, ఈ మహాసభ విశ్వాసాన్ని కల్పిస్తున్నదన్నారు. సోదర రాష్ట్రాలు మనవనీ, కలిసి ఉద్యమ ప్రణాళిక చేద్దామన్నారు. కర్నాటక గిరిజనుల్లో అనేక తెగలు ఉన్నాయని చెప్పారు. ఎస్టీ సబ్‌ప్లాన్‌ను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అటవీహక్కుల అమలుకోసం నిరంతం ఉద్యమాలు అవసరమని వ్యాఖ్యానించారు. మేము గిరిజన సమస్యలపై రెండు లక్షలకుపైగా దరఖాస్తులు పెడితే, తొమ్మిది వేలు మాత్రమే పరిష్కారమయ్యాయని గుర్తు చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు రాజకీయ అధికారాన్ని వాడుకోవడం ద్వారా గిరిజనులను మభ్యపెడుతున్నాయని చెప్పారు. పూజలు, భజనల ద్వారా గిరిజనులను మోసం చేస్తున్నాయని గుర్తు చేశారు.

10న ఢిల్లీలో దీక్ష

(మొదటిపేజీ తరువాయి)

దీక్ష చేపడుతున్నట్టు చెప్పారు. ఈ దీక్షకు అన్ని పార్టీలు, సంఘాలను ఆహ్వానిస్తున్నామన్నారు. 13 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈ సెషన్‌లోనే మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2014, 2019 ఎన్నికల్లో బీజేపీ మహిళా రిజర్వేషన్ బిల్లుకు చట్టరూపం కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. తొమ్మిదేండ్లయినా దీనికి చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ డిప్యూటీ సీఎం సిసోడియా అరెస్టు తర్వాత కవితను అరెస్టు చేస్తారని బీజేపీ నేతలు చెప్తున్నారనీ, దీనిపై స్పందించాలని విలేకరులు కోరారు. ఆ విషయాలు కేంద్ర దర్యాప్తు సంస్థలు చెప్పాలనీ డిమాండ్ చేశారు.

నిమ్స్‌లో చిన్నారులకు గుండె సర్జరీలు

యూకే నుంచి వచ్చిన వైద్య బృందం సహకారంతో చికిత్స

- మంత్రి హరీశ్‌రావు ఆహ్వానం మేరకు వచ్చిన బ్రిటన్ బృందం
- నాలుగు రోజుల్లో 8 మందికి సర్జరీలు పూర్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిమ్స్ ఆస్పత్రిలో గత నాలుగు రోజులుగా చిన్నారులకు అరుదైన గుండె సర్జరీలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు ఎనిమిది మందికి సర్జరీలు పూర్తయ్యాయి. వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు ఆహ్వానం మేరకు బ్రిటన్ నుంచి డాక్టర్ వెంకట రమణ దన్నపునేని నేతృత్వంలోని ఆరుగురు వైద్యుల బృందం, నిమ్స్ వైద్యులు, నీలోఫర్ హాస్పిటల్ డాక్టర్ల పరస్పర సహకారంలో ఈ సర్జరీలు నిర్వహించారు. చిన్నారులకు గుండె సర్జరీలు చేయడం అనేది ఎంతో క్లిష్టమైనది. ఖరీదైనది. ప్రయివేటులో దాదాపు రూ.ఐదు లక్షల వరకయ్యే ఈ చికిత్సను పేద చిన్నారులకు ఉచితంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. ఇందులో భాగంగా నెల రోజుల వయసున్న శిశువుకు సర్జరీని విజయవంతంగా చేయడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్‌కు చెందిన నెల రోజుల వయసున్న శిశువు (తల్లి ఫాతిమా) ఇటీవల తీవ్ర హృద్రోగ సమస్యలతో నిమ్స్ ఆసుపత్రిలో చేరింది. అప్పటికే శిశువు బరువు కేవలం 2.5 కిలోలు. ఆర్టీరియల్ అనాటమీ, మల్టిపుల్ వెంట్రిక్యులార్ సెప్టల్ డిఫెక్ట్స్‌తో హాస్పిటల్‌లో చేరింది. బ్రిటన్ నిపుణులు, నిమ్స్ వైద్యులు, నీలోఫర్ డాక్టర్లు కలిసి ఒక బృందంగా ఏర్పడ్డారు. గత నెల 28వ తేదీన శిశువుకు ఆర్టీరియల్ స్విచ్ రిపేయిర్, మల్టిపుల్ వీఎస్‌డీ క్లోజర్ సర్జరీలు విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వ దవాఖానలో ఇలాంటి సర్జరీ జరగడం రాష్ట్రంలోనే మొదటిసారి కాగా, శిశువు ప్రస్తుతం ఐసీయూలో ఉన్నది. క్రమంగా కోలుకుంటున్నది.

మంత్రి హరీశ్ రావు అభినందనలు

అరుదైన సర్జరీ చేసి శిశువు ప్రాణం కాపాడిన నిమ్స్ వైద్యులను వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు అభినందించారు. బ్రిటన్ నుంచి ప్రత్యేక వైద్య బృందం వచ్చి నిమ్స్ లో చిన్నారులకు చేసే సర్జరీల్లో పాల్గొనడం, సహకారం అందించడం గొప్ప విషయం. శిశువు త్వరలోనే పూర్తిగా కోలుకొని తల్లి ఒడికి చేరాలని ఆకాంక్షించారు.

నేటినుంచి పీజీఈసెట్ దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఆన్‌లైన్‌లో శుక్రవారం నుంచి ప్రారంభమవుతుంది. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు ఏప్రిల్ 30 వరకు గడువున్నది.

మే రెండు నుంచి నాలుగో తేదీ వరకు సమర్పించిన దరఖాస్తుల ను సవరించేందుకు అవకాశమున్నది. ఆలస్య రుసుం రూ.250తో మే ఐదు వరకు, రూ.వెయ్యితో పదో తేదీ వరకు, రూ.2,500తో 15 వరకు, రూ.ఐదు వేలతో అదేనెల 24వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించొచ్చు. హైదరాబాద్, వరంగల్‌లో మే 29 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు రాతపరీక్షలను నిర్వహిస్తారు. ఎస్సీ,ఎస్టీ, వికలాంగులు రూ.600, ఇతరులు రూ.1,100 దరఖాస్తు ఫీజు చెల్లించాలి. ఇతర వివరాలకు https:pgecet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనాల శాఖ
టెండర్ ప్రకటన
డిస్ట్రిక్ట్ ఆర్&బి కార్యాలయం (ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్)
మహబూబ్‌నగర్ ఎన్ఐటి టెండర్ నోటీసు
1. మహబూబ్‌నగర్ జిల్లాలో నాలుగు (04) పనుల నిమిత్తం టెండర్లను ఆహ్వానిస్తున్నాం. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఆర్&బి) ఎంబిఎన్ఆర్ టెండర్ నోటీసు నెం.డిబి/పిఎ టు ఇఇ/18/టెండర్/ఆర్&బి/ఎంబిఎన్ఆర్/2022-23, తేది:01-03-2023.
2. టెండరర్లు టెండర్ షెడ్యూల్‌ను 03-03-2023 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. చివరి తేది:06-03-2023, మధ్యాహ్నం గం.3-00 వరకు.
సం/- డిస్ట్రిక్ట్ రోడ్స్ & బిల్డింగ్స్ ఆఫీసర్, మహబూబ్‌నగర్
DIPR. R.O.No. 3696-DP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనాల శాఖ
రివైజ్ చేయబడిన టెండర్ ప్రకటన
దిగువ పేర్కొన్న మూడు (03) పనుల నిమిత్తం టెండర్లను ఆహ్వానిస్తున్నాం. ఎన్ఐటి నెం.డిబి/బిఎన్జి/32/2022-23/1 నుంచి 3, తేది:27-02-2023, భువనగిరిలో కోర్టు మరమ్మతు పనులు, కల్వర్టు, పని పూర్తి చేసేందుకు అయ్యే మొత్తం: రూ.16.60లక్షలు. టెండర్ డాక్యుమెంట్ల యొక్క డౌన్‌లోడ్ మరియు బిడ్ యొక్క సమర్పణ-ఆన్‌లైన్ చేసేవిధి సమర్పణ: 03-03-2023 నుంచి 10-03-2023, మధ్యాహ్నం గం.3-30 వరకు. టెక్నికల్ బిడ్ ప్రారంభం తేది యొక్క ఓపెనింగ్ తేది: 10-03-2023, మధ్యాహ్నం గం.3-30. ప్రైస్ బిడ్ 10-03-2023, సాయంత్రం గం.4-00కు ప్రారంభించ బడుతుంది. ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ యొక్క వెబ్‌సైట్‌లో టెండర్ డాక్యుమెంట్లు 03-03-2023 నుంచి 10-03-2023 వరకు అందుబాటులో ఉంటాయి. టెండర్ వివరాలను పొందేందుకు సందర్శించాల్సిన వెబ్‌సైట్ www. tender. telangana.gov.in
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జిల్లా (ఆర్&బి) ఆఫీసర్ యాదాద్రి భువనగిరి
DIPR. R.O.No. 3698-DP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము, కోదాడ
కొటేషన్ నోటీసు
లేఖ నెం. ఎంసికె/ఇ1/ /2022-23 తేది:01-03-2023
విషయం: పురపాలక సంఘము, కోదాడ-ఇంజనీరింగ్ విభాగం-కోదాడ పురపాలక సంఘం పరిధిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కొరకు తూకం నిర్వహించే యంత్రం, ఎస్‌డబ్ల్యుఎం ట్విన్ షాఫ్ట్ ష్రెడ్డర్ మెషిన్, ప్లాస్టిక్ బెయిలింగ్ యంత్రం, ప్లాస్టిక్ ష్రెడ్డర్, జెడ్‌బాడీ ఫ్రీజర్ బాక్స్, మహీంద్ర ట్రాక్టర్ మరియు ట్రాక్టర్ ట్రాలీ సప్లయి చేయుటకు కొటేషన్లు కోరుట- గురించి.
కోదాడ పురపాలక సంఘం-ఇంజనీరింగ్ విభాగం-కోదాడ పురపాలక సంఘం పరిధిలో ఈ క్రింద తెలిపిన పనులకు కొటేషన్లు కోరబడుచున్నవి.
1. కోదాడ మున్సిపాలిటీలో ఎస్‌డబ్ల్యుఎం (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) కోసం 50కిలోల తూకం వేసే యంత్రం యొక్క సరఫరా మరియు డెలివరీ మరియు బిగింపు. 2)కోదాడ మున్సిపాలిటీలో ఎస్‌డబ్ల్యుఎం ట్విన్ షాఫ్ట్ ష్రెడ్డర్ యంత్రం యొక్క సరఫరా మరియు డెలివరీ మరియు బిగింపు (సామర్థ్యం గంటకు 2000కిలోల కంటే అధికంగా ఉండాలి.) 3) కోదాడ మున్సిపాలిటీలో ప్లాస్టిక్ బెయిలింగ్ యంత్రం యొక్క కంప్రెషర్ ఫోర్స్ 40 టన్నుల కంటే అధికంగా ఉన్నవాటిని సరఫరా చేయాలి మరియు డెలివరీ చేయాలి మరియు బిగించాలి, వీటి యొక్క కంప్రెషింగ్ టైమ్ 25 నుంచి 30సెకన్లు ఉండాలి మరియు బేల్ యొక్క బరువు 100 నుంచి 150కిలోలు ఉండాలి. 4)కోదాడ మున్సిపాలిటీలో కట్టర్ యొక్క మందం 15 నుంచి 20 మరియు ఆర్‌పిఎం 1440 నుంచి 2400 ఆర్‌పిఎం, పవర్ 5 నుంచి 10హెచ్‌పి) ప్లాస్టిక్ (ష్రెడ్డర్ యొక్క బిగింపుతో పాటుగా వీటి సరఫరా మరియు డెలివరీ చేపట్టాలి. 5) కోదాడ మున్సిపాలిటీలో జిపిఎస్ కిట్, ట్రాక్టర్ టాప్, స్పేర్ కిట్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, ఎక్స్‌ట్రా ఫిట్, బంపర్, హిచ్, 39హెచ్‌పి, మహీంద్ర 275 ఎక్స్‌పి+పిఎస్ యొక్క సరఫరా మరియు డెలివరీ. 7) కోదాడ మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణలో భాగంగా ట్రాక్టర్ ట్రాలీ యొక్క సరఫరా మరియు డెలివరీ.
పైన తెలిపిన పనులకు పురపాలక సంఘ కార్యాలయం నందు తేది:06-03-2023, సాయంత్రం 5-00 గంటల వరకు కొటేషన్లు సమర్పించగలరు.
సం/- కమిషనర్
పురపాలక సంఘము-కోదాడ
DIPR. R.O.No. 12950-PP/CL/ADVT/1/2022-23

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: 27బికెసి, సి 27, జి బ్లాక్, బంద్రా కుర్ల కాంప్లెక్స్, బంద్రా (ఈస్ట్), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: కొటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జెనెరల్ ఎకె వైద్య మార్గ్, మలాడ్ (ఈస్ట్), ముంబయి-400097. www.kotak.com

వేలం- ప్రకటన

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/లు దిగువ సూచించినట్లు బంగారు ఆభరణాలు/ వస్తువుల హామీపై బంగారు రుణ సదుపాయం పొందియున్నారు. రుణగ్రహీత/లు వాయిదాలు మరియు బాకీయున్న బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో డిఫాల్టయ్యారు మరియు ఫలితంగా ఏదైతే బకాయి మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/లను కోరుతూ బ్యాంకు నోటీసులను జారీచేసింది. అయితే, రుణగ్రహీత/లు వారి బాకీయున్న బకాయిలను తిరిగి చెల్లించుటకు/క్లియర్ చేయుటలో విఫలం చెందియున్నందున, బ్యాంకుపేరున తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను బ్యాంకు వేలం వేస్తుంది. దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం దిగువ ఇచ్చిన ప్రదేశాల వద్ద నిర్వహించబడును.
దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం ఇచ్చట నిర్వహించబడును: తేది: 13 మార్చి-2023 & 14 మార్చి-2023 & 15 మార్చి-2023 & 16 మార్చి-2023, సమయం: ఉ.11.00 గం.లు, ప్రదేశం: సంబంధిత బ్రాంచి ఆవరణలలో

ApplApac	వినియోగదారుని పేరు	రాష్ట్రం	సబ్ లోకేషన్	బ్రాంచి పేరు	స్థూల బరువు	వేలం తేది
GLN2162232	అగర్వాల్ అభిషేక్	తెలంగాణ	హైదరాబాద్	సర్దార్‌పటేల్ రోడ్	151.20	13-Mar-23
GLN2219210	అర్బాత్ అజ్మి	తెలంగాణ	హైదరాబాద్	కావూరిహిల్స్	20.45	14-Mar-23
GLN1549780	బారడ్ రాజేందర్	తెలంగాణ	హైదరాబాద్	అర్మూర్	189.10	16-Mar-23
GLN2304685	చెన్నారెడ్డి దీపక	తెలంగాణ	హైదరాబాద్	అమీర్‌పేట్	23.20	15-Mar-23
GLN2410770	ఐరేని రమేష్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	18.00	15-Mar-23
GLN2390560	జాతంగి నవీన్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	30.30	15-Mar-23
GLN2412661	కాట్రపల్ శ్రీను	తెలంగాణ	హైదరాబాద్	ఏ.ఎస్.రావు నగర్	20.40	13-Mar-23
GLN2257519	కొల్లిబోయన ఉషా	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	37.00	15-Mar-23
GLN2125943	మల్లాని మమత	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	122.60	15-Mar-23
GLN2125962	మల్లాని మమత	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	137.20	15-Mar-23
GLN2418503	మారం పవన్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	398.10	15-Mar-23
GLN2338837	ముంద్రు శ్యాం	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	38.40	15-Mar-23
GLN2268883	నూని పిలువు	తెలంగాణ	హైదరాబాద్	మిర్యాలగూడ	26.30	16-Mar-23
GLN2213809	పానుగంటి శిరీష	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	19.90	15-Mar-23
GLN2235974	శేషగిరిరావు శాంతి	తెలంగాణ	హైదరాబాద్	అమీర్‌పేట్	39.30	15-Mar-23
GLN1656900	శివ్ గణేష్ అగర్వాల్	తెలంగాణ	హైదరాబాద్	హిమాయత్‌నగర్	48.30	13-Mar-23
GLN2419262	శ్రీనివాస్ సింధం	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	51.50	16-Mar-23
GLN2309564	శివ గోర్లన	తెలంగాణ	హైదరాబాద్	ఆక్స్‌ఫర్డ్ ప్లాజా	14.80	13-Mar-23
GLN2237137	సుధాకర్ తిరువియం	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	13.10	14-Mar-23
GLN2365625	సునిల్ కుమార్ పట్నాయక్	తెలంగాణ	హైదరాబాద్	సర్దార్‌పటేల్ రోడ్	11.10	13-Mar-23
GLN2267545	సయ్యద్ ఖుదా బక్ష్ మాహదవి	తెలంగాణ	హైదరాబాద్	మలక్‌పేట్	32.50	15-Mar-23
GLN2402620	తాడి జ్యోతిప్రియ	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	14.00	14-Mar-23
GLN1626830	వేర్పుల యాకయ్య	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	13.40	15-Mar-23
GLN2060540	ఎద్దుల రాధిక	తెలంగాణ	హైదరాబాద్	ఆర్మూర్	27.10	16-Mar-23
GLN2261052	అరుమిల్లి సునిల్	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	52.10	14-Mar-23
GLN2393380	బి రాకేష్	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	81.00	14-Mar-23
GLN2430795	బి రాకేష్	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	50.50	14-Mar-23
GLN1792487	బి నర్సింగ్ రావు	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజగిరి	63.52	13-Mar-23
GLN1731774	బొల్లు రవి	తెలంగాణ	హైదరాబాద్	సోమాజిగూడ	258.70	15-Mar-23
GLN1766536	బొల్లు రవి	తెలంగాణ	హైదరాబాద్	సోమాజిగూడ	80.00	15-Mar-23
GLN2414552	చేప్యాల రాజేందర్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	35.60	16-Mar-23
GLN2421809	చేప్యాల రాజేందర్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	14.10	16-Mar-23
GLN2349850	చిరుమామిళ్ళ చక్రవర్తి	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	43.10	14-Mar-23
GLN1719849	దొంతుల వెంకటేశ్వర్లు	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	15.20	16-Mar-23
GLN2411039	దూదేకుల జాఫర్	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	14.50	14-Mar-23
GLN2437270	జి. శ్రీలత	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	24.00	15-Mar-23
GLN2429468	గణేష్ బండారి	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	63.30	16-Mar-23
GLN2345354	గరిపల్లి మహిపాల్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	107.90	16-Mar-23
GLN2463091	గరిపల్లి మహిపాల్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	182.80	16-Mar-23
GLN2431260	గొడిసెల నాగార్జున	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	68.60	16-Mar-23
GLN2337667	జాప రాజు	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	105.10	16-Mar-23
GLN2331155	కె వెంకటరావు	తెలంగాణ	హైదరాబాద్	ఏ.ఎస్.రావు నగర్	9.80	13-Mar-23
GLN2275082	కానపర్తి పవన్	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	20.40	14-Mar-23
GLN2179376	కంద్రేకుల సత్య ఫణి కుమార్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	37.30	15-Mar-23
GLN2188610	కటింగు వంశి	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	24.30	14-Mar-23
GLN1716696	లగిశెట్టి అంజనేయులు	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	20.60	16-Mar-23
GLN2420064	లోకేష్ దూబే	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	15.70	14-Mar-23
GLN2423853	లోకేష్ దూబే	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	29.50	14-Mar-23
GLN2451661	ముదావత్ మోహన్	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజగిరి	23.20	13-Mar-23
GLN2323380	నీలరావు అనిల్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	60.00	15-Mar-23
GLN2321712	పఠాన్ రహీం ఖాన్	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజగిరి	23.40	13-Mar-23
GLN2450299	పట్వారి శివశంకర్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	52.10	15-Mar-23
GLN2442486	పిట్ల సురేష్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	25.10	16-Mar-23
GLN2345948	సయ్యద్ అక్బర్	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	28.24	15-Mar-23
GLN2363266	సయ్యద్ అక్బర్	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	41.00	15-Mar-23
GLN2437247	సయ్యద్ అక్బర్	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	15.20	15-Mar-23
GLN2297056	తుప్పటి కరుణాకర్	తెలంగాణ	హైదరాబాద్	శంషాబాద్	12.10	14-Mar-23
GLN2133288	వింజమూరి సంతోష్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	16.40	15-Mar-23
GLN2185843	వినుకొండ ధీరజ్	తెలంగాణ	హైదరాబాద్	హబ్సిగూడ	18.10	13-Mar-23
GLN2222820	విష్ణువర్ధన్ రెడ్డి పల్లోళ్ళ	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	32.10	14-Mar-23
GLN2337821	విష్ణువర్ధన్ రెడ్డి పల్లోళ్ళ	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	26.20	14-Mar-23

వేలం రోజున రెండు ఐటీవలి ఫోటోగ్రాఫులతోపాటు వెరిఫికేషన్ కొరకు వారి ఒరిజినల్‌తోపాటు వారి ఫోటో-గుర్తింపు, సంతకం మరియు నివాస రుజువు యొక్క కాపీని దాఖలు చేయవలసిందిగా బిడ్డరుదారులను కోరబడుచున్నది. బిడ్డరుదారులకు ఏ విధమైన నోటీసు ఇవ్వకుండానే వేలం నిర్వహించు యొక్క వేదిక/ తేది/ సమయం మార్పుచేయు లేదా రద్దుచేయు అధికారాలను బ్యాంకు కలిగియుంటుంది.
వేలం ప్రక్రియ యొక్క ఖర్చును వినియోగదారుని ఖాతాకు డెబిట్ చేయబడుతుంది. ఖాతా మొత్తానికి బిడ్ మొత్తం సరిపోని విషయంలో మిగతా మొత్తాన్ని వినియోగదారుని నుండి రికవరీచేయు అధికారాలు బ్యాంకు కలిగియుంటుంది.
వేలం యొక్క నియమ & నిబంధనలకు సంబంధించి ఏవేని తదుపరి వివరాల కొరకు, మీరు దిగువ పేర్కొన్న వ్యక్తి/లను సంప్రదించవలసిందిగా కోరబడుచున్నది.
కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్, ఫోన్: 9700699936

సమానత్వం, లౌకికతపై బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ దాడి

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్



మిర్యాలగూడ నుంచి నవతెలంగాణ ప్రత్యేకప్రతినిధి

దేశంలో సమానత్వం, లౌకికత్వంపై బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ తీవ్ర దాడిచేస్తున్నాయని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకారత్ విమర్శించారు. ప్రజల హక్కులకు రక్షణగా ఉన్న రాజ్యాంగంపై దాడిచేస్తున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని కించపరిచేలా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో 'రాజ్యాంగ హక్కులు-సవాళ్లు' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. దీనికి రిటైర్డ్ ఉద్యోగులసంఘం నాయకులు జగదీశ్‌చంద్ర అధ్యక్షత వహించారు. మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు అంబటి నాగయ్య, సోషల్‌మీడియా ఇన్‌ఛార్జీ బి. జగదీశ్, సోషల్‌వర్కర్ సుబ్బారావు, మహిళా సంఘం పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బృందాకారత్ మాట్లాడుతూ 75 ఏండ్లుగా దేశ స్వాతంత్ర్య ఫలాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంపై గతంలోనూ దాడి జరిగినా, ఇంత తీవ్రంగా లేదని గుర్తుచేశారు. బీజేపీ ఫాసిస్టు సంస్థ ఆర్ఆర్ఎస్ జోక్యం పెరిగిందని చెప్పారు. సమ్మె హక్కు, రైతుల హక్కులు, పోరాడే హక్కు , శ్రామిక హక్కులను కాలరాసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ సంయుక్త ఎజెండాతో ముందుకుపోతున్నాయని విమర్శించారు.

ఆర్టికల్ 14, 19కి వ్యతిరేకంగా ఈ సంస్థలు పనిచేస్తున్నాయని గుర్తుచేశారు. చట్టం ముందు అందరూ సమానమని చెప్పడం బీజేపీ, ఆర్ఆర్ఎస్‌కు నచ్చడం లేదని అన్నారు. అందుకే సమానత్వం, లౌకికత్వాన్ని టార్గెట్ చేస్తున్నాయని చెప్పారు. మౌళిక హక్కులను ప్రశ్నార్థకం చేసే చర్యలను కేంద్రం తీసుకుంటున్నదని వివరించారు. రాజ్యాంగ పీఠికలో ఏ ఒక్క మతానికి సంబంధించిన ప్రస్తావన ఉండదని చెప్పారు. భారతీయ నాగరికతలపై దాడిచేయడమే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ పనిచేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగం మౌళిక స్వభావాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నాలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అమాయక ముస్లిం, క్రిస్టియన్లపై దాడులు జరుగుతున్నాయని వివరించారు. ఆత్మగౌరవం, ప్రజాస్వామ్యం, లౌకికత్వానికి సంబంధించిన సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ఉపా చట్టం కింద మేధావులు, హక్కుల కార్యకర్తలను అరెస్ట్‌చేయడం దారుణమని ఖండించారు. స్టాన్‌స్వామీ జైల్లోనే చనిపోయాడనీ, హైదరాబాద్‌కు చెందిన వరవరరావును అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. దేశంలో పౌరస్వేచ్ఛ తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ఎలక్షన్ కమిషన్, సుప్రీంకోర్టు, హక్కుల సంస్థలు, మహిళా సంస్థ తదితర రాజ్యాంగబద్ధ వ్యవస్థలను బీజేపీ బలహీనం చేసిందన్నారు.

అందుకే కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను కేంద్రం ఇష్టానుసారంగా నియమించడానికి విల్లేదంటూ సుప్రీంకోర్టు గురువారం సంచలన తీర్పు చెప్పిందన్నారు. ప్రధాని, సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడితో కూడిన ప్యానెల్ ఎన్నికల అధికారులను ఎంపిక చేయాలని చెప్పిందన్నారు. దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసే పోరాటంలో సీపీఐ(ఎం)వెనక్కి తగ్గేది లేదు, రాజీ అసలే లేదని వ్యాఖ్యానించారు.

మహాసభల్లో ఆమోదించిన తీర్మానాలు

మిర్యాలగూడలో నిర్వహించిన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలో పలు తీర్మానాలు చేశారు.

- గిరిజన బంధు తక్షణమే అమలు చేయాలి.
- పోదు భూములను సాగు చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి.
- వాల్మీకిబోయ ఇతర 11 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చకూడదు.
- గిరిజన యూనివర్సిటీని తక్షణమే ఏర్పాటు చేయాలి.
- 10 శాతం రిజర్వేషన్‌పై తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలి.
- గిరిజనుల మధ్య ఘర్షణ పెంచుతున్న బీజేపీ వైఖరిని ఖండించాలి.
- తండా పంచాయతీలకు సంవత్సరానికి రూ.5 కోట్ల నిధులు ఇవ్వాలి.
- మైదాన ప్రాంత గిరిజనులకు ఐటీడీఏ ఏర్పాటు చేయాలి.
- కేంద్రం తీసుకొస్తున్న అటవీ సంరక్షణ నియమాలను ఉపసంహరించుకోవాలి.
- లంబాడీ, ఇతర తెగల భాషలను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలి.
- గిరిజన విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్స్ స్కూల్ పథకంలో ప్రతి సంవత్సరం 2000 సీట్లు కేటాయించాలి.
- ట్రైకార్ కింద దరఖాస్తు పెట్టుకున్న గిరిజనులకు రుణాలు ఇవ్వాలి.
- జాటోతు తానునాయక్ మ్యూజియం ఏర్పాటు చేసి విగ్రహం పెట్టాలి.
- గిరిజన విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వాలి.
- భూమి లేని గిరిజనులకు 3 ఎకరాల భూమి ఇవ్వాలి.
- గిరిజన విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలి.
- ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ కల్పించాలి.
- జిల్లా యూనిట్‌గా తీసుకొని అసెంబ్లీ సీట్లను కేటాయించాలి.
- బడ్జెట్లో కేటాయించిన నిధులన్నీ ఖర్చు చేయాలి.
- పుట్టిన ప్రతి గిరిజన బిడ్డకూ రూ.5 లక్షలు డిపాజిట్ చేయాలి.



రంగన్న 'ప్రజలగొంతుక' రెండో ఎడిషన్ ఆవిష్కరణ

మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రచించిన 'ప్రజలగొంతుక' ద్వితీయ సంకలనాన్ని బృందకారత్ ఈసందర్భంగా ఆవిష్కరించారు. తొలి ప్రతిలో రెండువేల పుస్తకాలు, రెండో ఎడిషన్‌లో మూడు వేల పుస్తకాలు ముద్రించారు. నవతెలంగాణ బుక్‌హౌస్ ఈపుస్తకాన్ని ప్రింట్ చేసింది. మేధావులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు ముందుమాట రాశారు. సభలో సీనియర్ జర్నలిస్టు బి.బసవపున్నయ్య పుస్తక పరిచయం చేశారు. పుస్తకంలోని ముఖ్యాంశాలు సభికులకు వివరించారు.

డాక్టర్ నాగార్జున రెడ్డి బదిలీ

ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాకతీయ మెడికల్ కాలేజీ అనేస్తీషియా విభాగం అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ నాగార్జున రెడ్డిని ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం. రిజ్వీ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ ప్రీతి ఘటన తర్వాత ఆమె కుటుంబ సభ్యులు, బంధు వులు డాక్టర్ నాగార్జున రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. డాక్టర్ ప్రీతి ఫిర్యాదు చేస్తే డాక్టర్ సైఫ్ లకు కౌన్సిలింగ్ చేయకుండా ప్రీతికే కౌన్సిలింగ్ ఇచ్చారని ప్రీతి సోదరుడు ఆరోపించారు. ప్రీతి కుటుంబ సభ్యులు, ఇతర ప్రజా సంఘాల నుంచి వస్తున్న ఒత్తిడితో ప్రభుత్వం ఎట్టకేలకు నాగార్జునరెడ్డిపై బదిలీ వేటు వేసింది.

మంత్రి కేటీఆర్‌కు ధన్యవాదాలు

- తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో141 మున్సిపాల్టీల్లో రూ:282 కోట్లతో ఆధునిక ధోబీఘాట్లు నిర్మించేందుకు వీలుగా ఉత్తర్వులు జారీ చేసినందుకు పురపాలకశాఖ మంత్రి కె.తారకరామారావుకు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ధన్యవాదాలు తెలిపింది. ఈ మేరకు గురువారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడిరాజు నరేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో దానికి రూ.2 కోట్లతో రూ.282 కోట్లతో ఉత్తర్వులు జారీ చేయడాన్ని స్వాగతించారు. రజక వృత్తిదారుల సంఘం ఎన్నో సంవత్సరాల నుంచి అనేక ఉద్యమాలు, ఆందోళనలు నిర్వహించి అన్ని జిల్లాలు, మున్సిపాల్టీ, మండల కేంద్రాల్లో మెకనైజ్ లాండ్రీ (ధోబిఘాట్లు) నిర్మించాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించిందని గుర్తుచేశారు. ప్రత్యేకంగా ఎగ్జిబిషన్స్ కూడా నిర్వహించిందనీ, ప్రభుత్వానికి వినతిపత్రాలు కూడా ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వం ప్రకటనల వరకే పరిమితం కాకుండా త్వరితగతిన నిధులు విడుదల చేసి, స్థలాలు కేటాయించి,అన్ని జిల్లాల్లో నిర్మాణాలు

శ్రీ చైతన్య కాలేజీపై చర్యలు తీసుకోవాలి

ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్

- నార్సింగి శ్రీ చైతన్య కాలేజీ ఎదుట నిరసన దీక్ష



నవతెలంగాణ-గండిపేట్

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శ్రీ చైతన్య కాలేజీపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా నార్సింగిలోని శ్రీచైతన్య కాలేజ్ ఎదుట దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి సాత్విక్ మరణానికి కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో చైతన్య, నారాయణ కాలేజీల వ్యాపారాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రయివేట్ కాలేజీల ఆగడాలపై చర్యలు తీసుకోకపోవడంతోనే ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయని అన్నారు. ఏడు వేల స్కూల్స్ మూతపడినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ కాలేజీలు, స్కూళ్లను కాపాడకుండా శ్రీ చైతన్య, నారాయణ కాలేజ్‌లను ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్రంలో స్కూల్స్, కాలేజీలను ప్రయివేటుకు అప్పజెప్పేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ర్యాంకుల కోసం శ్రీ చైతన్య కాలేజీ వ్యాపారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు శ్రీ చైతన్య కాలేజ్ యాజమాన్యానికి అమ్ముడుపోయినట్టు మాట్లాడుతున్నారని ఆరోపించారు. పోలీసు వ్యవస్థ ఉన్నదా లేదా అనుమానం కల్గుతుందన్నారు. విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు ప్రయివేట్ కాలేజీల్లో కాకుండా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదువుకోవాలన్నారు. బ్రాంచీల పేరుతో వేల కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నారన్నారు. ట్విట్టర్‌లో స్పందించే ప్రభుత్వం. నగరానికి పక్కనే ఉన్న నార్సింగ్ కాలేజీకి వచ్చి విచారణ చేయాలన్నారు. రాష్ట్రంలో హోమ్ మినిస్టర్, పోలీస్ శాఖ లేనట్టేనని, పోలీసులు శ్రీ చైతన్య కాలేజీకి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మంత్రి కేటీఆర్, సీఎం కేసీఆర్ స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వేసవిలో శుద్ధమైన నీరందిస్తాం

మిషన్‌భగీరథ సమీక్షలో మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఈ వేసవిలో తాగునీటి ఇబ్బందులు రానివ్వబోమనీ, అందరికీ మిషన్‌భగీరథ ద్వారా శుద్ధమైన నీటిని అందిస్తామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో గల ఎర్రమంజిల్‌లో మిషన్ భగీరథ-ఎండాకాలం సన్నద్ధతపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రానున్న ఎండాకాలం నేపథ్యంలో నిరాటంకంగా నిర్వర్తించాల్సిన తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. వేసవిలో రిజర్వాయర్‌లలో నీటి నిలువలు తగ్గకుండా చూడాలని సూచించారు. కరెంట్ సప్లయ్‌తోపాటు పైపులైన్‌లను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. లీకేజీలు రాకుండా చూసేందుకు ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కరెంటు సమస్యలొచ్చినా నీటి సరఫరాకు ఆటంకం రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంపుల మెయింటెనెన్స్ సరిగ్గా చూడాలనీ, పైప్‌లైన్ లీకేజీలు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఫిల్టర్ బెడ్లు, ట్యాంకుల క్లీనింగ్ చేయాలని ఆదేశించారు. పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలకు తాగునీరు అందించాలన్నారు. ఈ సమీక్షలో ఈఎన్‌సి, ఈఈలు, అన్ని జిల్లాల ఎస్ఈలు, ఇతర ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అసైన్డ్ భూమిని పేదలకు పంచాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు



నవతెలంగాణ-గాంధారి

ప్రభుత్వ అసైన్డ్ భూమిని పేదలకు పంచాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని మతు సంగెం గ్రామంలో భూపోరాటంలో భాగంగా గురువారం ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి.. సీపీఐ(ఎం) జెండా ఎగురవేశారు. అనంతరం నాగలి పట్టి దుక్కి దున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడా వ్యాపారస్తులకు, కాంట్రాక్టర్లకు వేలాది ఎకరాలప్రభుత్వ భూములను అప్పనంగా అప్పగిస్తున్నాయని, నిరుపేదలకు ఎకరం భూమి కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో భూమి లేని నిరుపేదలకు మూడెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం చేసుకునే వారికి భూమి లేదని.. కానీ వ్యవసాయం చేయని వారికి వేలాది ఎకరాల భూములు ఉన్నాయని అన్నారు. కామారెడ్డి జిల్లాలో వేలాది ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూములున్నాయని, వాటిని వెంటనే పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. మతుసంగెం గ్రామంలో కొందరు రాజకీయ నాయకుల అండదండలతో ప్రభుత్వ అసైన్డ్ భూములను ఆక్రమించుకొని బోగస్ పట్టాలు చేసుకున్నారని, ఇలాంటి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోని నిరుపేదలకు పంచి పెట్టాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రభుత్వం దళితులకు మూడెకరాలు భూమి ఇస్తామని హామీ ఇచ్చిందని, ఇలాంటి బోగస్ పట్టాలు రద్దు చేసి దళితులకు, భూమిలేని అన్ని వర్గాల ప్రజలకు భూములు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోవాలని లేకుంటే, సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భూపోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌వీ రమ, జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్, నాయకులు మోతీరాం నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కమ్మరి సాయిలు, మధు, భీమ్‌సింగ్, లక్ష్మిబాయి, మల్లేష్, రాంసింగ్, చింటూ, దేవిసింగ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో హై టెన్షన్..

- 'గండ్రల' సవాళ్లు, ప్రతిసవాళ్లతో ఉద్రిక్తత
- 144 సెక్షన్ అమలు.. భారీగా మోహరించిన పోలీసులు
- హనుమకొండలో గండ్ర సత్యనారాయణ హౌస్ అరెస్ట్
- భూపాలపల్లిలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సైతం హౌస్ అరెస్ట్



నవ తెలంగాణ-భూపాలపల్లి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణ సవాళ్లు.. ప్రతిసవాళ్లతో జయశంకర్-భూపాలపల్లి జిల్లాలో గురువారం ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఈ క్రమంలో పోలీసులు 144 సెక్షన్ విధించి.. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌తోపాటు ఆయా మండలాల్లో భారీగా మోహరించారు. ఉదయమే కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావును, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతిని హౌస్ అరెస్టు చేశారు. ఇదిలా ఉంటే, జిల్లా కేంద్రంతోపాటు భూపాలపల్లి నియోజకవర్గంలోని ఆయా మండలాల అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలను, కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు.

గత బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యానారాయణ పోటాపోటీగా సవాళ్లు విసురుకున్న విషయం తెలిసిందే. తాను ఎలాంటి అక్రమాలు, భూ ఆక్రమణలకూ పాల్పడలేదని, కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే అక్రమాలు, కబ్జాలపై ఆధారాలతో సిద్ధంగా ఉన్నా.. నిరూపిం చేందుకు గురువారం భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో చర్చకు రావాలంటూ గండ్ర సత్యనారాయణ ప్రతి సవాల్ విసిరారు. దీంతో భూపాలపల్లి రాజకీయాల్లో ఉద్రిక్తంగా మారింది. వరుసగా మూడు రోజులుగా భూపాలపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది.

రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా కాంగ్రెస్ నేతలు ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలను, కటౌట్లను కట్టనీయకుండా బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అదేరోజు సాయంత్రం పబ్లిక్ మీటింగ్‌లో రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుండగా కాంగ్రెస్ నేతలపై, రేవంత్ రెడ్డి కాన్వాయ్ పై రాళ్లు, కోడిగుడ్లతో దాడి జరిగింది. ఇదంతా గండ్ర రమణారెడ్డి అనుచరులే చేస్తున్నారని, ఎమ్మెల్యే పథకం ప్రకారం వరుస దాడులకు ఉసిగొల్పుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే గండ్ర, కాంగ్రెస్ నేత సత్యనారాయణ సవాళ్లు విసురుకోవడం, గురువారం భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో వేదికగా నిర్ణయించుకోవడంతో పోలీసు శాఖ అప్రమత్తమైంది. గురువారం నుంచి వారం రోజులపాటు జిల్లా కేంద్రంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్పీ సురేందర్ రెడ్డి తెలిపారు.

భారీ బందోబస్తు

జిల్లా కేంద్రంలో ఎస్పీ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు చేపట్టారు. ఉదయం నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను, కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అంబేద్కర్ చౌరస్తాలో భారీగా పోలీసులు మోహరించారు.

పోటాపోటీగా దిష్టిబొమ్మల దహనం

144 సెక్షన్ అమల్లో ఉన్నా జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహం ముందు బీఆర్ఎస్ కార్యకర్తలు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఇది తెలుసుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు సైతం ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్యే గండ్ర హౌస్ అరెస్ట్

అంబేద్కర్ సెంటర్ వేదికగా బహిరంగ చర్చకు రానున్న నేపథ్యంలో హన్మకొండలో నివాస ముంటున్న కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణను తెల్లవారుజామునే హౌస్ అరెస్టు చేసి భారీగా పోలీసులు మోహరించారు. అలాగే, బహిరంగ చర్చకు వచ్చేందుకు సిద్ధపడుతున్న తరుణంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు గండ్ర జ్యోతిని భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హౌస్ అరెస్టు చేశారు.

డబ్బుల కోసం బాలునిపై గంజాయి గ్యాంగ్ దాడి

నవతెలంగాణ-రాజేంద్రనగర్

డబ్బుల కోసం బాలుడిని గంజాయి గ్యాంగ్ గుట్టల పైకి తీసుకెళ్లి దారుణంగా కొట్టి హింసించిన ఘటన రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు, బాలుడి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్ పరిధిలోని శాస్త్రిపురం దానమ్మ జోపిడి కిరణా షాప్‌కి బాలుడు వెళ్లాడు. అక్కడే స్థానికంగా ఉండే గంజాయికి బానిసైన మహ్మద్ సైఫ్, అబ్బూ, సమీర్ బాలుడికి మాయమాటలు చెప్పి సమీపంలోని గుట్టలపైకి తీసుకెళ్లారు. అక్కడికి వెళ్లిన తర్వాత బాలుడిని డబ్బులు ఇవ్వమని అడిగారు. తన వద్ద డబ్బులు లేవని చెప్పడంతో అతన్ని తీవ్రంగా కొట్టి, హింసించారు.

దక్షిణ మధ్య రైల్వే

ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నెం.C/E.29/Elec/M/SC/63/REV/OT/2022-23 తేది:01-03-2023

భారత రాష్ట్రపతి కొరకు మరియు తరపున దిగువ పేర్కొన్న సంతకందారు దిగువ పేర్కొన్న పని నిమిత్తం తేది:23-03-2023, గం.15-00 వరకు

ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. క్రమ సంఖ్య 01) ఇ-టెండర్ నెం.C/E.29/Elec/M/SC/63/REV/OT/2022-23, ఇ-టెండర్ నెం. E-M-SC-63-OT-2022-23 పని పేరు: పని పేరు: సికింద్రాబాద్ డివిజన్-ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్- మెయింటెనెన్స్ ఆఫ్ డి.జి. సెట్స్ 3.5కెవిఏ నుంచి 500 కెవిఏ వరకు సికింద్రాబాద్ డివిజన్‌లో ఇన్‌స్టాల్ చేయబడినవి రెండేండ్ల కాలపరిమితి కొరకు ఏర్పాటు చేయడం. టెండర్ విలువ : రూ. 49,99,364.60/-ఇఎండి (రూ.ల్లో): 100000.00, సిటిఎఫ్: (రూ.ల్లో) 0.00, పని పూర్తి చేయాల్సిన కాలపరిమితి: 24 నెలలు

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్,(ఎం) సికింద్రాబాద్

A0308

పూర్తి వివరాలు, టెండర్ షరతులు, నిబంధనల కోసం మరియు టెండర్ డాక్యుమెంట్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకునేందుకు దిగువ వెబ్‌సైట్లను సంప్రదించాలి.

http://www.ireps.gov.in or www.scr.indianrailways.gov.in

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | **నూజివీడు శాఖ, కృష్ణాజిల్లా-521201. ఫోన్:08656-235155.**

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

చీఫ్ మేనేజర్, నూజివీడు శాఖ, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, (యాక్ట్ 54 ఆఫ్ 2002 ప్రకారం) వారి నుండి

దిగువ వారికి

ఋణగ్రహీతలు మరియు స్థిరాస్తి వివరములు

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) మెస్సర్స్ అమృతమాయి మిల్క్ ప్రొడక్ట్స్, ఆర్.యస్.నెం.96/ఈ/1/1 మరియు 96/ఈ/1/2, లంక సాగర్ అడ్డ రోడ్డు, అడివి మల్లెల గ్రామం, కొండ్రుపాడు పంచాయతీ, పెనుబల్లి మండలం-507302, ఖమ్మం జిల్లా, తెలంగాణ రాష్ట్రం. 2) శ్రీ తాళం దొరబాబు, తండ్రి: తాళం వెంకటేశ్వరరావు, 3) శ్రీ తాళం పూర్ణచంద్రరావు, తండ్రి: శ్రీనివాసరావు, 4) శ్రీ తాళం లీల కృష్ణరావు, తండ్రి: శ్రీనివాసరావు, 5) శ్రీ నక్క కోటేశ్వరరావు, తండ్రి: నాగేశ్వరరావు, 6) శ్రీమతి తాళం మనిమ్మ, భర్త: తాళం వెంకటేశ్వరరావు, డోర్.నెం.3-47, దేవరగుంట గ్రామం-521201, కృష్ణాజిల్లా.

ఆస్తి వివరములు: 1) ఖమ్మంజిల్లా, పెనుబల్లి మండలం, కొండ్రుపాడు గ్రామపంచాయతీ, అడవిమల్లెల గ్రామం, ఆర్.యస్.నెం. 96/ఈ/1/1/ఏ, 96/ఈ/2/ఏ, 97/ఈ/2/ఏ, 96/ఈ/1/1/ఏఏ, 96/ఈ/2/ఏఏ, 97/ఈ/2/ఏఏ, 96/ఈ/1/1/ఈ, 96/ఈ/2/ఈ, 97/ఈ/2ఈ, ఎకరం 3.00 సెంట్లల భూమిలో నిర్మించిన ఫ్యాక్టరి భవనం శ్రీ తాళం దొరబాబు గారికి చెందినది ఈ దిగువ హద్దులలో **ఉత్తరం:** బోనం పిచ్చిరెడ్డి గారి వ్యవసాయ భూమి, **దక్షిణం:** డొంక, **తూర్పు:** లంక సాగర్ వరకు ఆర్ & బి రోడ్డు, **పడమర:** బోనం పిచ్చిరెడ్డి గారి వ్యవసాయ భూమి. 2) నూజివీడు మండలం హనుమంతులగూడెం గ్రామంలో ఉన్న వ్యవసాయేతర భూమి ఎకరం 2.84 సెంట్లు (మార్పిడి చేయబడింది). ఏ) ఏలూరు జిల్లా, నూజివీడు మండలం,హనుమంతులగూడెం గ్రామం, ఆర్.యస్. నెం: 77/15 & 17/17 లో గల ఎకరం 1.14 సెంట్ల వ్యవసాయేతర భూమి. ఐటెం.నెం-1: ఆర్ఎస్ నెం: 77/17 లో ఎకరం 0.32 1/2 సెంట్ల వ్యవసాయేతర భూమి ఈ దిగువ హద్దులలో **ఉత్తరం:** యండ్రపాటి ఏలేషా భూములు. **దక్షిణం:** చింతా ఉదయ భాస్కరరావు అమ్మిన తాళం దొరబాబు భూమి, **తూర్పు:** తాళం మణెమ్మ భూమి, **పడమర:** నల్లిబోయిన వీరరాఘవరావు భూమి. **ఐటెం.నెం.2:** ఆర్.యస్.నెం. 77/15 లో ఎకరం 0.49 సెంట్ల వ్యవసాయేతర భూమి ఈ దిగువ హద్దులలో: **ఉత్తరం:** దివ్వెల బ్రహ్మాండరావు అమ్మిన తాళం దొరబాబు భూమి, **దక్షిణం:** వాగు, **తూర్పు:** వాగు, **పడమర:** తాళం మణెమ్మ భూమి. **ఐటెం.నెం.3:** ఆర్.యస్.నెం: 77/17 లో ఎకరం 0.32 1/2 సెంట్ల వ్యవసాయేతర భూమి ఈ దిగువ హద్దులలో: **ఉత్తరం:** కూరటి విజయ గౌరి అమ్మిన తాళం దొరబాబు భూమి, **దక్షిణం:** వాగు, **తూర్పు:** తాళం మణెమ్మ భూమి, **పడమర:** నల్లిబోయిన వీరరాఘవరావు భూమి. బి) ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, నూజివీడు మండలం, హనుమంతుని గూడెం గ్రామంలో ఆర్.యస్. నెం: 77/12 లో ఎకరం 1.08 సెంట్ల వ్యవసాయేతర భూమి శ్రీ తాళం దొరబాబు గారికి చెందినది ఈ దిగువ హద్దులలో **ఉత్తరం:** యండ్రపాటి యేసబాబు భూమి మొదలైనవి. **దక్షిణం:** హక్కుదారుని భూమి, **తూర్పు:** రోడ్డు, **పడమర:** పల్లిపాము రుబేసు మరియు బుల్లా శామ్యూల్ గార్ల భూమి. సి) ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, నూజివీడు మండలం, హనుమంతునిగూడెం గ్రామంలో ఆర్.యస్.నెం: 77/16 లో ఎకరం 0.62 సెంట్ల వ్యవసాయేతర భూమి ఈ దిగువ హద్దులలో **ఉత్తరం:** పులిపాక తిరుపతయ్య భూమి, **దక్షిణం:** వాగు, **తూర్పు:** తాళం మణెమ్మ భూమి, **పడమర:** టి.మణెమ్మ భూమి అమ్మిన నల్లిబోయిన కుట్టియ్య.

ఆస్థి-1: రిజర్వు ధర: రూ. 1,31,27,000/- (అక్షరాల ఒక కోటి ముప్పై ఒక్క లక్షల ఇరవై ఏడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్థి-2: రిజర్వు ధర: రూ. 98,50,000/- (అక్షరాల తొంభై ఎనిమిది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)

డిమాండ్ నోటీసు తేది: 20-04-2022, **స్వాధీనత నోటీసు తేది: 25-10-2022.**

విషయం: SARFAESI Act (Act 54 of 2002) క్రింద **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** కు తనఖా పెట్టిన మీకు చెందిన పైన వివరించిన ఆస్తి బకాయి మొత్తము రాబట్టుటకు అమ్మకం జరుగుతుంది.

పై బ్యాంకు వారి ద్వారా 13(2) విభాగం క్రింద **డిమాండ్ నోటీసు** పంపినప్పటికీ మీరు బ్యాంకుకి చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనారు.

పై చట్ట పరిధిలో సంక్రమించిన అధికారాలతో, పై ఆస్థిని స్వాధీనపరచుకోవడమైనది. ఆస్థిని స్వాధీనం చేసుకొన్నప్పటికీ, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నూజివీడు శాఖ** కు మీరు బకాయి పడిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 30 దినముల తర్వాత పై ఆస్తులను బహిరంగ ఇ-వేలం ద్వారా **రిజర్వు ధర** కు గాని అంతకంటే ఎక్కువకు గాని విక్రయించబడును.

వేలం తేది, సమయం మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరములు అమ్మకం ప్రకటన ద్వారా విడిగా జారీచేయబడును మరియు అత్యధిక ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తిని విక్రయించబడును. ప్రైవేట్ అమ్మకం లేదా కొటేషన్ పొందడం ద్వారా ఎవరైనా వ్యక్తులకు ఆస్తిని విక్రయించే ప్రతిపాదన మీకు ఏదైనా ఉన్నచో, ఆ విషయమును లెటర్ / ప్రకటన స్వీకరించిన తేది నుండి 07 దినములలోగా మాకు తెలియపరచవలెను. మీరు అట్లు తెలియపరచనిచో మీకు అటువంటి ప్రతిపాదన ఏది లేదని భావించి, పైన సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా సదరు ఆస్తిని విక్రయించుటకు సిద్ధపడి తదుపరి చర్యలు తీసుకోబడును. ఇంకనూ మీరు చెల్లించవలసిన బకాయి మొత్తంతో పాటు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతరత్రా వ్యయములు పైన **తెలిపిన డిమాండు నోటీసు తేదిలలో** సూచించబడినవి. అమ్మకం కొరకు నిర్ధారించిన తేదీ లోగా చెల్లించనిచో, ఇందు షెడ్యూలులో తెలిపిన ఆస్తిపై అమ్మకమునకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోబడవని ఇందుమూలముగా మీకు సూచించడమైనది. (సెక్షన్ 13 (8) చట్టం ప్రకారం విడిపించుకునే హక్కు కలదు).

తేది : 02-03-2023
ప్రదేశం : నూజివీడు

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సంపాదకీయం

చైనాపై అమెరికా 'ప్రచార దాడి'

తైవాన్ అంశంపై చైనాను రెచ్చగొట్టేందుకు మరోసారి అమెరికా పూనుకుంది. మరిన్ని ఆర్థిక ఆంక్షలు విధించేందుకు ముందుకు పోతున్నది. అమెరిన్ కాంగ్రెస్‌లో మెజారిటీగా ఉన్న రిపబ్లికన్లు దూకుడుగా ఉన్నారు. ఇప్పటికే గత ఐదు సంవత్సరాల్లో పది బిలియన్ డాలర్ల విలువగల ఆయుధాలు అందచేసిన అమెరికా తాజాగా మరో 62 కోట్ల డాలర్ల ఎఫ్16 యుద్ధ విమానాలు, సంబంధిత పరికరాలు ఇచ్చేందుకు ఒప్పందం

> ఉక్రెయిన్ పరిణామాలను చూసిన తరువాత చైనా లేదా మరొక దేశంగానీ పశ్చిమ దేశాల ఎత్తుగడలను ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తాయి. దానిలో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు. వియత్నాం, ఇరాక్, ఉక్రెయిన్ దాడులలో అమెరికా తన ఆయుధాలను పరీక్షించుకుంటున్నది. తైవాన్ అంశంలో అవసరమైతే తమ బలాన్ని ప్రయోగించాల్సి ఉంటుందని చైనా బహిరంగంగానే చెప్పింది.

కుదుర్చుకుంది. వాటిని అందచేస్తున్న రేతియాన్, లాక్‌హీడ్ మార్టిన్ కంపెనీలపై చైనా నిషేధం విధించింది. దీని మీద అమెరికా-తైవాన్ ప్రాంత పాలకులను హెచ్చరిస్తూ గురువారంనాడు చైనా ఫైటర్ జెట్లు తైవాన్ ప్రాంతంలో విన్యాసాలు జరిపినట్లు వార్తలు. తాజాగా ఫైటర్ జెట్లను విక్రయించటాన్ని సమర్థించుకొనేందుకు అమెరికా "ప్రచార దాడి" ప్రారంభించింది. తైవాన్‌ను ఆక్రమించుకొనేందుకు 2027 నాటికి సిద్ధంగా ఉండాలని షీ జింపింగ్ మిలిటరీని ఆదేశించినట్లు, ఉక్రెయిన్లో రష్యామిలిటరీ ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసిన తరువాత ఆక్రమించుకోగలమా లేదా అని సందేహాలు వెలిబుచ్చినట్లు, చివరికి సిద్ధంగా గావాలని నిర్ణయించినట్లు, అయితే ఆ మేరకు 2027లేదా మరొక సంవత్సరంలో గానీ ఆక్రమించుకుంటారని తాము కచ్చితంగా చెప్పటం లేదు గానీ ముప్పు పెరుగుతోందని సీఐఏ అధిపతి విలియం బర్న్స్ సీబీఎస్ టీవీతో చెప్పాడు. తమ అంచనా ప్రకారం తైవాన్ దురాక్రమణను పూర్తి చేస్తామనే విశ్వాసం చైనా నేతలు, కమాండర్లకు లేదని కూడా అన్నాడు. ఇది చైనా మీద ఒత్తిడి తెచ్చే ఒక మైండ్ గేమ్, రెచ్చగొట్టటం తప్ప మరొకటి కాదు. అమెరికన్ల తీరుతెన్నులను, సన్నాయి నొక్కులను అర్థం చేసుకోలేనంత అమాయకంగా చైనా లేదు.



ఉక్రెయిన్ సమస్యకు, తైవాన్ అంశానికి ముడిపెట్టటం, తైవాన్‌ను దురాక్రమించుకొనేందుకు చైనా పూనుకున్నదని చెప్పటమే పెద్ద అబద్ధం. తైవాన్ అసలు ఒక దేశం కాదు, అమెరికా కూడా దాన్ని గుర్తించటంలేదు. చైనాలో ఒక తిరుగుబాటు ప్రాంతంగా 1949 నుంచి ఉంటున్నది. ఒకే చైనా అన్న దాన్ని ఐరాస అంగీకరించిన తరువాత తైవాన్ దానిలో ఎప్పటికైనా విలీనం కావటం తప్ప మరొక అవకాశమే లేదు. కమ్యూనిస్టు విముక్తి గెరిల్లాల ధాటికి తట్టుకోలేని నాటి చైనా మిలిటరీ, ఆయుధాలను అమెరికా, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఒక పథకం ప్రకారం విడిగా ఉన్న తైవాన్ దీవికి తరలించారు. అప్పటి నుంచి దాన్ని మరింతగా ఆయుధాలిచ్చి ప్రోత్సహిస్తున్నారు. తొంభై తొమ్మిది సంవత్సరాల పాటు బ్రిటిష్ వారి పాలనలో ఉన్న హాంకాంగ్, అదే విధంగా పోర్చుగీసు కౌలు ప్రాంతంగా ఉన్న మకావో దీవులను గడువు తీరిన తరువాత చైనాలో విలీనం చేసుకోవాల్సి ఉంది. హాంకాంగ్ అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ వాణిజ్యకేంద్రంగానూ, మకావు ఒక పెద్ద జూద ప్రాంతంగా ఉంది. వాటిని ఒకే దేశం-రెండు వ్యవస్థలు అన్న విధానం కింద ప్రత్యేక పాలనా మండళ్లుగా ఉంచుతూ, జాతీయభద్రతా అధికారాన్ని మాత్రం చైనా ప్రభుత్వం దఖలు పరచుకుంది. ఒప్పందం ప్రకారం 50సంవత్సరాల తరువాతనే 2049 నాటికి వాటిని ప్రధాన భూభాగంలో విలీనం చేస్తారు. అదే విధానాన్ని తైవాన్ ప్రాంతానికి కూడా వర్తింపచేస్తామని చైనా చెప్పింది. అమెరికా దన్ను చూసుకొని అక్కడి వేర్పాటు వాదులు స్వాతంత్ర్యం కావాలని కోరుతున్నారు. ఒకవైపు వారిని రెచ్చగొడుతూ మరోవైపు తగు సమయంలో శాంతియుత పద్ధతిలో విలీనం కావాలని అమెరికా ప్రపంచాన్ని నమ్మింపచూస్తున్నది.

తైవాన్ అంశంపై జపాన్, ఆస్ట్రేలియా ఇతర దేశాలతో కలసి దక్షిణ చైనా సముద్రంలో కుట్రలకు తెరతీసి చైనా మీద దాడికి దిగితే అమెరికా కూటమికి చావుదెబ్బ తప్పదు. ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఇవ్వటం తప్ప అమెరికా లేదా ఇతర నాటో దేశాలు తమ మిలిటరీని పంపటంలేదు. అందువలన అమెరికా మిలిటరీ వస్తుందని, తమను ఆదుకుంటుందని తైవాన్ వేర్పాటు వాదులు భావిస్తే అది భ్రమ మాత్రమేనని ఉక్రెయిన్‌ను చూసి అర్థం చేసుకోవాలని తైవాన్ ప్రాంత పౌరులకు చైనా చెబుతున్నది. అమెరికాలోని ఒక సంస్థ చాలా పరిమిత సంఖ్యలో జరిపిన సర్వే ప్రకారం అవసరమైతే చైనా మీద మరిన్ని ఆంక్షలు పెట్టండి, వైమానిక, నౌకదాడులు జరపాలని మాత్రమే ఎక్కువ మంది చెప్పారు. వియత్నాం, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లపై అమెరికా మిలిటరీ దాడుల్లో తిన్న ఎదురుదెబ్బల తరువాత తమ సైనికుల ప్రాణాలను ఇంకేమాత్రం ఫణంగా పెట్టకూడదనే వైఖరి అమెరికాలో పెరుగుతోంది. అందుకే తమ చేతికి మట్టి అంటకుండా ఇతర దేశాలను ప్రోత్సహించి వారికి తమ అస్త్ర శస్త్రాలను అమ్ముతున్నది. తైవాన్ విలీనం తప్పనిసరైతే అక్కడి ఆధునిక సెమికండక్టర్ పరిశ్రమలను మొత్తంగా ధ్వంసం చేయాలన్న దాని దుష్ట పథకం కూడా వెల్లడైంది.

ఉక్రెయిన్ పరిణామాలను చూసిన తరువాత చైనా లేదా మరొక దేశంగానీ పశ్చిమ దేశాల ఎత్తుగడలను ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తాయి. దానిలో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు. వియత్నాం, ఇరాక్, ఉక్రెయిన్ దాడులలో అమెరికా తన ఆయుధాలను పరీక్షించుకుంటున్నది. తైవాన్ అంశంలో అవసరమైతే తమ బలాన్ని ప్రయోగించాల్సి ఉంటుందని చైనా బహిరంగంగానే చెప్పింది. కనుక ఒకటికి రెండుసార్లు తన బలాన్ని, ఎత్తుగడలను సమీక్షించుకుంటుంది. అమెరికా, దాన్ని నమ్ముకుంటున్న దేశాలు గ్రహించాల్సిందేమంటే ఎన్ని ఆధునిక మారణాయుధాలను అమెరికా ప్రయోగించినా ఇంతవరకు ఎక్కడా అది గెలవలేదు. అలాంటిది చైనాను ఢీకొని బయటపడుతుందంటే ఎవరు నమ్ముతారు.



సమాజంలో జీవించే హక్కులేదా?

చట్టాల గురించి కనీస అవగాహన దేశంలో ప్రతీ పౌరుడి ప్రాథమిక కర్తవ్యం. మహిళలపై దాడులు, లైంగిక హింసలు, వేధింపులు భౌతికంగా నిర్మూలించడం, అఘాయిత్యాల నిరోధించడానికి ఇండియన్ ఫీనల్ కోడ్‌తో సహా ఎన్నో చట్టాలు ఉన్నాయి. కానీ అనునిత్యం దేశంలో ఎక్కడో ఒక చోట వారి మాన, ప్రాణాలను నిలువరించలేక పోతున్నాయి. చట్టాలు ఎంత పటిష్టంగా ఉన్నా ఉన్మాదం వంద రెట్లు అధికంగా ఉంది. గృహహింస నిరోధక చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, సతిసహగమన చట్టం, పోక్సో యాక్ట్, నిర్భయ చట్టం, దిశా, అశ్లీలత వ్యతిరేక చట్టాలు ఎన్ని వచ్చినా అమ్మాయిలపై అఘాయిత్యాలను, ప్రేమోన్మాదుల దాడులను, యాసిడ్, లైంగిక దాడులను నివారించలేక పోయాయి. ఇప్పటికైనా లోపం ఎక్కడుందో గ్రహిస్తే మంచిది. రోజు రోజుకూ పేట్రేగి పోతున్న అశ్లీల సినిమాలు, సాహిత్యం, ప్రకటనలు, కట్టడిచేయలేని ప్రభుత్వాలు అనవసర విషయాల పట్ల శ్రద్ధ చూపించడం, కేవలం ప్రచార ఆర్భాటాలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు తప్ప చేసిందేమిలేదు. దిశ చట్టం అమలులోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే దాదాపు ఇరవై మంది ఇంజినీరింగ్ చదివే అమ్మాయిలు చంపివేయబడ్డారంటే వార్తలకందని, నిరక్షరాస్యులైన అబలలు ఎందరో?

"పురుషులందరూ స్వేచ్ఛగా జన్మించినట్లయితే, మహిళలందరూ బానిసలుగా ఎలా పుడతారు?" అన్నట్టు మహిళలపై హింస అనేది సామాజిక, ఆర్థిక, అభివృద్ధి, చట్టపరమైన, విద్యా, మానవ హక్కులు, ఆరోగ్యం (శారీరక, మానసిక) సమస్య. 'నాకు దక్కనిది మరెవ్వరికి దక్కద్దు' అనే ధోరణి ఇప్పుడు యువతలో బాగా పెరిగిపోతోంది. అదో హీరోయిజంలా ఫీలవుతోంది. శ్రద్ధగా చదువుకొని... లైఫ్‌లో సెటిల్ అవ్వాల్సిన వయసులో చెడుధోరణిలో పయనిస్తోంది. తాము ఏం చేసినా పెద్దగా శిక్షపడేదేమీ ఉండదన్న ఆలోచనలో ఉన్నట్లుగా అర్థమవుతోంది. ముఖ్యంగా ఈ ధోరణి దేశంలోని యువతలో బాగా కనిపిస్తోంది. దేశంలో పెడదోవపట్టిన యువకుల మైండ్‌లో ఇది బలంగా స్థిరపడిపోయినట్లుగా కనిపిస్తోంది. అందుకే ప్రేమపేరిట అమ్మాయిలపై నిత్యం దాడులకు పాల్పడుతూనే ఉన్నారు. ఇటువంటి వారి పట్ల సంఘటనలు జరిగినప్పుడే సీరియస్‌గా పరిగణిస్తోంది ప్రభుత్వం. ఏదో కొద్ది రోజులు హడావిడి చేసి వదిలేస్తుండడంతో యువతలో ఆ పెడధోరణి నానాటికీ పెరుగుతోంది. తాజాగా ప్రేమోన్మాదానికి మరోయువతి బలైంది. తనకు దక్కని ప్రేమ ఇంకెవరికి దక్కకూడదన్న ఉన్మాదంతో తెలుగు రాష్ట్రాల్లో హింసా ప్రవృత్తి నానాటికీ పెరిగిపోతోంది. పరువు, ప్రతీకారం అంటూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని హత్యలకు పాల్పడటం సర్వ సాధారణమైంది. మన దేశం సామాజికంగా ఇంకా వెనుకబడే ఉంది. చదువు, సంపాదన కోసం ఆడపిల్లలను కుటుంబాలకు దూరంగా పంపటం, తమకు నచ్చని ప్రేమ వివాహాలు చేసుకున్న వారిపై హత్యాయత్నాలు చేయటం దారుణం. సమాజంలో కులాంతర వివాహాలు ప్రోత్సహిస్తుంటే కుల దురహంకార హత్యలు గర్హనీయం. కాలానుగుణంగా మార్పులు సహజం, వీటికి తల్లిదండ్రులు సర్దుకుపోవాలి. తమకిష్టంలేని వారిని వివాహం చేసుకుంటే నచ్చచెప్పటం, వినకపోతే తెగతెంపులు చేసుకొని వదలివేయాలి. కుల దురహంకార హత్యలతో కుటుంబా ల్లో విషాదం తప్ప సాధించేది ఏమీ లేదు. సమాజంలో ఉన్మాదం పెరిగిపోవటానికి ప్రభుత్వాల బాధ్యత కూడా ఉంది. సంక్షేమ పథకాల భారాన్ని మద్యం అమ్మకాల ద్వారా పూడ్చుకోవాలని చూస్తుంటే విచ్చలవిడితనం, నేరప్రవృత్తి పెరుగుతోంది. మానవత్వం మరిచి క్రూరంగా ప్రవర్తించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలి. ప్రసార మాధ్యమాలు బ్రేకింగ్ న్యూస్, షాకింగ్ న్యూస్ అంటూ హింసాత్మక ఘటనలు పదే పదే చూపుతుంటే యువతపై దాని ప్రభావం పడుతుంది. టీవీ ఛానళ్లు స్వీయ నియంత్రణ పాటిస్తే సమాజానికి మేలు చేసినట్టే.

పోలీసులు మాత్రం నిందితుల్ని శిక్షించడంలో విఫలమవుతున్నారు. కొన్ని రాజకీయ ప్రాధాన్యం ఏర్పడే కేసుల్లో సీఎం పరిహారం ప్రకటిస్తున్నారు. దాంతో మొత్తం వ్యవహారం సైలెన్స్ అవుతోంది. ప్రభుత్వం తరఫున ఇదే నిర్లక్ష్య ధోరణి కనిపిస్తే భవిష్యత్తులో మరిన్ని హత్యలు తప్పవేమో. ఇప్పటికైనా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దేశ ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం ఎన్ని కఠినమైన చట్టాలు చేసినా, చుట్టూ ఉన్న సమాజం మనుషులలో మార్పు రానిది ప్రయోజనంలేదు. ఈ రోజు సామజిక మాధ్యమాల ద్వారా మంచి కంటే చెడును ఎక్కువ ఆకళింపు చేసుకొని ఇలాంటి దారుణాలకు పాల్పడు తున్నారు. ఉపాధి లేకుండా యువతను నిర్వీర్యం చేసిన ఘనత మన పాలకులది. ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన వారిలో తొంభైశాతం మందికి ఉద్యోగాలు లేవు, ప్రయివేటు రంగంలో పనిచేసే వారికి అరవై శాతం మందికి జీతాలు లేవు, ఎనభై శాతం ప్రజలు అభద్రతా భావంతో జీవితాన్ని నెట్టుకొస్తున్న సమయంలో ఇలాంటి దారుణాలకు కొదవ లేకుండా పోయింది.

వ్యంగ్య చక్రవర్తి, పద్మభూషణ్ జస్‌పాల్ భట్టీ

వ్యంగ్యమే తన ఆయుధంగా సాంస్కృతికంగా పోరాడుతూ సమాజంలో నవ్వుల పూలు వెదజల్లుతూ, ప్రజల్ని సీరియస్‌గా ఆలోచించమని హెచ్చరించిన విదూషకుడు, మానవీయ విలువల పరిరక్షకుడు జస్‌పాల్ భట్టి. ఆయన గురించి ప్రత్యేకమైన ఉపోద్ఘాతం అక్కరలేదు. టి.వి. కార్యక్రమాలు చూసే ప్రేక్షకులందరికీ ఆయన పరిచయమే. "ఉల్టా పుల్టా", "ఫుల్ టెన్షన్", "ఫ్లాప్ షో" వంటి కామెడీ సీరియళ్ళతో ఆయన తనను తాను ఒక ప్రత్యేకమైన కళాకారుడిగా, దర్శకుడిగా పరిచయం చేసుకున్నారు. ఎంత హాస్యమో, అంత వ్యంగ్యం, ఎంత వ్యంగ్యమో అంత సీరియస్‌నెస్ ఆయన లోనూ, ఆయన టెలివిజన్ సీరియల్స్‌లోనూ ఉంటుంది. నవ్వించడమంటే మజాకా కాదు అంటా రాయన. అది ఆయనకొక సీరియస్ బిజినెస్. ఒక విద్యుక్త ధర్మం, ఒక బాధ్యత!! ఈ సమాజాన్ని, ఈ మనుషుల్ని ఆయన అమితంగా ప్రేమిస్తారు. అందుకే వారి లోపాల్ని, లొసుగుల్ని నిర్దాక్షిణ్యంగా వెల్లడిస్తారు.



డాక్టర్ దేవరాజు మహారాజు

రయిత, నటుడు, దర్శకుడు జస్‌పాల్ భట్టి (57) 2012 అక్టోబర్ 25న ఒక రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మృతి చెందడంతో హిందీ నాటక, టీవీ, సినీరంగాలు దిగ్భ్రాంతికి గురయ్యాయి. గత మూడు దశాబ్దాలుగా ఆయా రంగాలలో ఆయన చేసిన కృషి, భారతీయ ప్రేక్షక హృదయాల్లో తాజాగా ఉంది. పదునైన వ్యంగ్యం, సున్నిత హాస్యం, ప్రతి ప్రదర్శనలో అవినీతి పరులకు దిమ్మదిరిగే ముగింపు ఆయన స్వంతం. 1955 మార్చి 3న అమృత్‌సర్‌లో పుట్టిన ఈ పంజాబీ కళాకారుడు చదువుకునే రోజుల్లోనే హాస్య సంభాషణా చతురిడిగా గుర్తింపు పొందాడు. ప్రత్యేకమైన వ్యక్తిత్వం, అసమానమైన ప్రతిభ గలవాడిగా ప్రాచుర్యం పొందాడు. భార్య

> చిన్న పిల్లల సమస్యలకు స్పందిస్తూ కూడా జస్‌పాల్ కొన్ని ప్రదర్శనలు రూపొందించారు. ఒక ప్రదర్శనలో నర్సరీ క్లాసు పిల్లలు డిక్షనరీలు, ఎన్‌సైక్లో పీడియాలు మోసుకెళు తుంటారు. దీని శీర్షిక "భవిష్యత్తు కూలీలు". మరో ప్రదర్శనలో "మిస్ వల్గారిటీ మిస్టర్ చీప్"ల ఎన్నిక జరిగింది. ఇందులో అమ్మాయిలు నాలుగువందల గ్రాముల బరువు గల బట్టలు వేసుకుని శరీరంలో ఇరవై అయిదుశాతం భాగాన్ని మాత్రమే కప్పుకోవాలట. దీన్ని లోకల్‌బస్తీ 'గుండా దర్దీదళ్' వాళ్ళు స్పాన్సర్ చేశారట. ఈవ్ టీజింగ్‌లో గొప్ప ప్రావీణ్యమున్న వాళ్ళు ఈ ప్రదర్శనకు న్యాయ నిర్ణేతలట!? ఒక ప్రదర్శనలో తన నాన్‌సైన్స్ క్లబ్ "హవాలా పార్టీ" స్థాపించిందని దానిలో సభ్యత్వానికి అవినీతి పరులనే ఆహ్వానిస్తోందని ప్రకటించారు.

సవితా భట్టి కూడా కళాకారిణే! టీవీ సీరియల్స్‌లో ఆవిడ ఆయనకు భార్యగా నటించి రాణించారు. కొడుకు జస్‌రాజ్ భట్టి, కూతురు రాబియా భట్టి. కొడుకు జస్‌రాజ్ భట్టి నడుపుతున్నప్పుడే కారు అదుపుతప్పి, రోడ్డు పక్కన చెట్టుకు గుద్దుకోవడం వల్ల ప్రమాదం సంభవించింది. దేశంలో విపరీతంగా పెరిగిపోయిన విద్యుత్ కోతలను దృష్టిలో పెట్టుకుని ఆయన తీసిన 'పవర్ కట్' పంజాబీ వ్యంగ్య చలనచిత్రానికి సంబంధించి ప్రమోషన్ కార్యక్రమానికి వెళుతూ ప్రమాదానికి గురయ్యారు. ఆ చిత్రంలో హీరో పేరు కరెంట్. హీరోయిన్ పేరు బిజిలి. కొడుకు జస్‌రాజ్ అందులో హీరో పాత్ర పోషిస్తున్నా భట్టిసాహెబ్ తనదైన శైలిలో థర్మల్ పవర్‌స్టేషన్ దర్శించుకుని 'ఆశిస్సులు' పొందారట!

ఎదుటివారిని చెప్పుతో కొడితే పెద్ద గొడవ అయిపోతుంది. అదే మఖ్‌మల్ గుడ్డలో చుట్టికొడితే గొడవ కాదు సరికదా, ఎదుటివాడు సంతోషిస్తాడు. జస్‌పాల్ భట్టి చేస్తున్న పని ఇదే! ఏ విషయాన్ని తీసుకున్నా నెగటివ్ ఎప్రోచ్‌తో హాస్యం పండించడం, నవ్వులొంచి తేరుకున్నాక మఖ్‌మల్ గుడ్డలోంచి చెప్పుతీసి చూపించడం ఆయన స్వభావం! ఓహెూ ఇప్పటిదాకా ఆనందించి ఎవరినో చూసి కాదు కదా, నన్ను చూసి నేనే కదా? అని ప్రతిమనిషీ ఆలోచనలో పడతాడు. జస్‌పాల్ భట్టి ఎలక్ట్రికల్ ఇంజనీయర్. చండీఘర్‌లో స్థిర నివాసం. ఆయన చదువుకుంటున్న రోజుల్లో కళాశాల సాంస్కృతిక కార్యక్రమాల పోటీ జరిగింది. ఎందరో ఎన్నో వేషాలు కట్టారు. ఎన్నో రకాల ప్రదర్శన లిచ్చారు. జస్‌పాల్ భట్టి సాదాసీదాగా, మేకప్ లేకుండా రంగస్థలం మీద కాలు పెట్టాడు. ఏవో రెండు మూడు చిన్న చిన్న మాటలు చెప్పాడు. జనం కడుపుబ్బ నవ్వారు. ఇంకా చెప్పమని గోల పెట్టారు. ఆనాడు ఆయన ఎన్నుకున్న విషయమేమంటే... "స్త్రీ కన్నీళ్ళు" ఆయన ఉపన్యాస ధోరణి ఈ విధంగా సాగింది...



"మనం స్త్రీలను ఎక్కువగా ఏడిపించాలి. స్త్రీ కన్నీళ్ళతో గనక వరదలొస్తే ఆ నీటికి ఆనకట్టలు వేసి, డామ్‌లు నిర్మించి, విద్యుత్తు ఉత్పత్తి చేయాలి. విద్యుత్తు మనదేశానికి ఎంతో అవసరం" ఎవరో వెనక నుండి 'ఫన్నీ' అని అరిచారు. జస్‌పాల్ భట్టి "ఫన్నీ కాదు, నేను లాజిక్ మాట్లాడుతున్నాను" అని సమయస్ఫూర్తితో సీరియస్‌గా చెప్పేసరికి యువప్రేక్షకులు మరింతగా గగ్గోలు పెట్టి, చప్పట్లు చరిచి, ఉత్సాహం చూపారు. వారి ఉత్సాహం చూసి ఆయన మరికొంత సేపు మాట్లాడారు. పోటీలో ప్రైజ్ రాలేదుగాని "తన ఆలోచనలో, తన మాటలలో ఏదో ప్రత్యేకత ఉంది. కొత్తదనం ఉంది. జనాన్ని ఆకర్షించే శక్తి ఉంది. దాన్ని వృధాగా పోనీయొద్దు" అని ఆయన తన గురించి తాను ఒక కచ్చితమైన అభిప్రాయం ఏర్పరుచుకున్నారు. ఫలితంగానే 'నాన్‌సెన్స్ క్లబ్' అవతరణ జరిగింది. దాని ద్వారా సమాజానికి చురకలంటించే ప్రదర్శనలు కొనసాగాయి. ఆయన తన ప్రదర్శనల్ని 'కార్టూన్ స్ట్రీట్ షో'గా అభివర్ధించుకున్నారు.

వార్తా పత్రికల్లో కార్టూన్‌లు జనాన్ని నవ్విస్తూనే తీవ్రంగా ఆలోచింపజేస్తుంటాయి. నాటక రంగానికి - స్ట్రీట్ - షోకు, కార్టూన్‌కు ఎటువంటి సంబంధమూ లేదు. కానీ రెండూ ఒక కోణంలో జన చైతన్యానికి ఉపయోగపడుతున్నాయి. ఈ రెండింటి ప్రాముఖ్యాన్ని, విలువను, అవసరాన్ని అర్థం చేసుకుని, జస్‌పాల్ భట్టి తనదైన శైలిలో వినూత్న ప్రదర్శనలకు రూపకల్పన చేశారు. ఆయన ప్రదర్శనల గొప్పతనమేమంటే... అందులో డ్రామా ఉండదు. సంభాషణలుండవు. సంగీతముండదు. పాత్రల ప్రవేశమూ, నిష్క్రమణమూ ఉండవు. అయినా ఆయన తీసుకున్న ఇతివృత్తమేమిటో ప్రేక్షకులకు సులభంగా అర్థమవుతుంది. ఆయన ఇచ్చే సందేశమేదో తెలిసిపోతుంది. ఆయన ఎంత వ్యంగ్యంగా, విపరీతార్థాలతో, ఎంత ముక్కుసూటిగా విషయం చెపుతున్నా దాని వెనక కళాకారుడిగా ఆయన భుజాన వేసుకున్న బాధ్యతేమిటో తెలిసిపోతూనే ఉంటుంది.

ఒక కార్టూనిస్ట్ తనకు కేటాయించిన చిన్న స్థలంలో కావల్సిన వాతావరణాన్ని సృష్టిస్తాడు. పాత్రల హావభావాలు చిత్రిస్తాడు. కార్టూన్ కింద ఒక కాప్షన్ ఇస్తాడు. అందులో కావల్సినంత హాస్యం, వ్యంగ్యం ఉంటూనే ఒక కొత్త కోణంలో ఆలోచించమన్న సూచన ఉంటాయి. జస్‌పాల్ భట్టి ప్రదర్శనల్లో సరిగ్గా ఇవన్నీ ఉంటాయి. ఆయనకు ప్రత్యేకమైన రంగస్థలం అక్కర్లేదు. వీధిలోనే అతి సామాన్యంగా ప్రదర్శన ఇప్పించేవాడు. దానికి సంబంధించిన పాత్రలు కొద్దిపాటి మేకప్ చేసుకుని ఉంటాయి. ఆ ప్రదర్శనకు సంబంధించిన నినాదం ఒక బ్యానర్ మీద రాసి ఉంటుంది. లేదా ఆయనే స్వయంగా చిన్న ఉపోద్ఘాతం ఇస్తారు. అంతే... ఉదాహరణకు మహిళా దినోత్సవం సందర్భంగా పెద్ద సెంటర్‌లో "పెళ్ళికొడుకుల అమ్మకం - గ్రాండ్ బంపర్ సేల్" అనే పెద్ద బ్యానర్ కడతారు. దాని కింద పెండ్లి కొడుకుల్లా తయారైన ఓ ఇరవై మంది యువకుల్ని నిలబెడతారు. వాళ్ళ ధరవరలు, వాళ్ళ విద్యార్హతలు వాళ్ళకే వేళ్ళాడుతూ ఉంటాయి. డాక్టర్, ఇంజనీయర్, లెక్చరర్, ఐఏయస్, పిహెచ్‌డి, క్లర్కు, బ్యాంక్ ఆఫీసర్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వగైరా... ధరవరలంటే ఇక్కడ వారు తీసుకోబోయే కట్నం. ఇంత కట్నానికి అమ్ముడు పోవడానికి సిద్ధంగా ఉన్నామని పెండ్లికొడుకులు అలా నిలబడ్డారన్నమాట! పైగా భట్టి ఆ బ్యానర్ మీద మరో విషయం కూడా రాయిస్తాడు. మహిళా దినోత్సవ సందర్భంగా ముప్ఫయిశాతం తగ్గింపు అని! అంటే మహిళా దినోత్సవ పర్వదిన సందర్భంగా ముప్ఫయిశాతం తగ్గింపునకే వరులు దొరుకుతున్నారని చెప్పడం.

మరో ప్రదర్శనలో జస్‌పాల్ భట్టి వివాహమహోత్సవం జరిపిస్తారు. బ్రాహ్మణుడు మంత్రాలు చదువుతాడు. తాళి కట్టడం అయిపోతుంది. అప్పగింతలు అయిపోతాయి. ఆ తర్వాత అమ్మాయి అత్తగారు (పెళ్ళికొడుకు తల్లి) రంగప్రవేశం చేస్తుంది. శాస్త్రోక్తంగా అమ్మాయి మీద కిరోసిన్ జల్లి, అగ్గిపుల్ల గీస్తుంది. ఇన్ని వేల మంది కొత్త కోడళ్ళు అత్తల చేతుల్లో చస్తూ ఉంటే మనం ఊరుకోవడమెందుకూ? ఆ పనేదో శాస్త్రోక్తంగా పెండ్లి తంతులో ఒక భాగంగా చేస్తే సరిపోతుంది కదా? అని జస్‌పాల్ వాదం. ఈ సమాజం వరకట్నపు చావుల్ని

> ఒక కార్టూనిస్ట్ తనకు కేటాయించిన చిన్న స్థలంలో కావల్సిన వాతావరణాన్ని సృష్టిస్తాడు. పాత్రల హావభావాలు చిత్రిస్తాడు. కార్టూన్ కింద ఒక కాప్షన్ ఇస్తాడు. అందులో కావల్సినంత హాస్యం, వ్యంగ్యం ఉంటూనే ఒక కొత్త కోణంలో ఆలోచించమన్న సూచన ఉంటాయి. జస్‌పాల్ భట్టి ప్రదర్శనల్లో సరిగ్గా ఇవన్నీ ఉంటాయి. ఆయనకు ప్రత్యేకమైన రంగస్థలం అక్కర్లేదు. వీధిలోనే అతి సామాన్యంగా ప్రదర్శన ఇప్పించేవాడు. దానికి సంబంధించిన పాత్రలు కొద్దిపాటి మేకప్ చేసుకుని ఉంటాయి. ఆ ప్రదర్శనకు సంబంధించిన నినాదం ఒక బ్యానర్ మీద రాసి ఉంటుంది. లేదా ఆయనే స్వయంగా చిన్న ఉపోద్ఘాతం ఇస్తారు. అంతే...

ఆపలేకపోతే ఇక ఇలాగే చేయాలి అని చెప్పడమన్నమాట! మన మెంత హీనమైన సమాజంలో బతుకుతున్నామో ఆలోచించుకొమ్మని చెప్పడమన్న మాట! ఇలాంటి అత్తల వల్లనే మన దేశం ప్రపంచంలో మంచి ప్రాచుర్యం పొందిందట!

చిన్న పిల్లల సమస్యలకు స్పందిస్తూ కూడా జస్‌పాల్ కొన్ని ప్రదర్శనలు రూపొందించారు. ఒక ప్రదర్శనలో నర్సరీ క్లాసు పిల్లలు డిక్షనరీలు, ఎన్‌సైక్లో పీడియాలు మోసుకెళ్తుంటారు. దీని శీర్షిక "భవిష్యత్తు కూలీలు". మరో ప్రదర్శనలో "మిస్ వల్గారిటీ మిస్టర్ చీప్"ల ఎన్నిక జరిగింది. ఇందులో అమ్మాయిలు నాలుగువందల గ్రాముల బరువు గల బట్టలు వేసుకుని శరీరంలో ఇరవై అయిదుశాతం భాగాన్ని మాత్రమే కప్పుకోవాలట. దీన్ని లోకల్‌బస్తీ 'గుండా దర్దీదళ్' వాళ్ళు స్పాన్సర్ చేశారట. ఈవ్ టీజింగ్‌లో గొప్ప ప్రావీణ్యమున్న వాళ్ళు ఈ ప్రదర్శనకు న్యాయ నిర్ణేతలట!? ఒక ప్రదర్శనలో తన నాన్‌సైన్స్ క్లబ్ "హవాలా పార్టీ" స్థాపించిందని దానిలో సభ్యత్వానికి అవినీతి పరులనే ఆహ్వానిస్తోందని ప్రకటించారు. మన రాజకీయాలెంత భ్రష్టు పట్టిపొయ్యాయో ఆలోచింప చేస్తుందీ ప్రదర్శన! ఒక సూట్‌కేస్‌లో కోటి రూపాయలు పడతాయా లేదా అని మహా మహా మేధావులు చర్చలు జరపడాన్ని జస్‌పాల్ భట్టి ఎద్దేవా చేశారు. విషయం అందరికీ తెలిసిందే గనక, 'సూట్ కేస్ పెద్దది చేయించడం, లేదా కరెన్సీ నోట్లు మరింత పలుచగా తయారు చేయించడం చేయాలి' అని సూచించారు. అవినీతిని చట్టబద్ధం చేయమని అన్ని పార్టీల నాయకులు ప్రదర్శనలివ్వాలి - అని ఆయన వాదం! ఈ రకంగా తీవ్రంగా ఆలోచించాల్సిన అంశాలను తన నాన్‌సెన్స్ క్లబ్ తరఫున ప్రదర్శించారు. 'నాన్ సెన్స్' అంటూనే ఎంతో 'సెన్స్'కు ఆయన పునాదులు వేశారు. ఆరోగ్యకరమైన హస్యం, సన్నితమైన విమర్శ ఉన్నందువల్ల ఆయన 'కార్టూన్ స్ట్రీట్ షో'లు, దూరదర్శన్, టెలివిజన్ సీరియల్స్, పంజాబ్, హిందీ సినిమాలు అన్నీ రక్తికట్టాయి. 'పవర్‌కట్' సినిమా ప్రమోషన్‌కు వెళుతూ తన జీవితపు పవర్‌కట్ చేసుకోవడం విషాదం! మొదటిసారి జస్‌పాల్ భట్టి ఒక సీరియస్ విషయంలో తన ప్రేక్షకుల్ని సీరియస్‌గా బాధపెట్టారు. అయితే అదే చివరిసారి కూడా కావడం మహా విషాదం! మరణానంతరం ఈ కళాకారుడికి భారత ప్రభుత్వం 2013లో పద్మభూషణ్ ప్రకటించింది.

వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త.

'ప్రపంచ పెట్టుబడిదారుల సమ్మేళనం' ఎవరికోసం?

విశాఖపట్నంలో 2023 మార్చి 3,4 తేదీల్లో భారీ ఏర్పాట్లతో ప్రపంచ పెట్టుబడిదారుల సమ్మేళనానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సన్నాహాలు చేసింది. 40 దేశాల నుండి ప్రతినిధులు, దేశంలోని బడా పెట్టుబడిదారులు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు కొలువుదీరనున్నారు. ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబాయి, బెంగళూర్, హైదరాబాద్‌లలో సదస్సులు పెట్టి కార్పొరేట్ కంపెనీలను విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023కు ముఖ్యమంత్రి స్వయంగా ఆహ్వానిస్తున్నారు. దేశాభివృద్ధికి పారిశ్రామిక ప్రగతి ఎంతో అవసరం. 1991లో పి.వి.నరసింహరావు ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో సరళీకరణ పేరుతో పారిశ్రామిక విధానాలను పూర్తిగా మార్చివేశారు. బడా పెట్టుబడిదారులకు, విదేశీ బహుళజాతి పెట్టుబడిదారులకు అను కూలంగా పారిశ్రామిక విధానం మారి పోయింది. వామపక్ష ప్రభుత్వాలు తప్ప వీరికి రాయితీలు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వంతో పాటు అన్ని రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. సింగిల్ విండోతో ప్రారంభమై నేడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేస్తున్నాయి. మూడు వారాల్లోనే అన్ని అనుమతులు ఇస్తూ దేశంలోనే ఫస్ట్ ర్యాంకులో ఉన్నామని పాలకులు జబ్బలు చరుచుకుంటున్నది.



సిహెచ్. నర్సింగరావు

గత నాలుగేండ్లలో పారిశ్రామిక అభివృద్ధికి చేసిన కృషి నామమాత్రం. పారిశ్రామిక వైఫల్యాలను కప్పిపుచ్చుకోవటానికి నేడు ఆర్భాటంగా ప్రచారం సాగిస్తున్నారు. తమ రాజకీయ ప్రయోజనాలకు సమ్మిట్‌ను ఉపయోగించుకుంటున్నారు. కార్పొరేట్లకు భూములు అప్పగించడం తప్ప కొత్తగా పరిశ్రమలు వస్తాయని ఆశించలేం. గతంలో 2013 భూ సేకరణ చట్టాన్ని రాష్ట్రంలో నేటికీ అమలు చేయలేదు. 2016 నుండి వరుసగా మూడేండ్లు సమ్మిట్లు సాగాయి. రూ.18.6 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. కానీ వచ్చింది రూ.1.84 లక్షల కోట్లుగా గత ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హిందూస్థాన్ పెట్రోలియం విస్తరణకు ఖర్చుచేసిన రూ.25 వేల కోట్లు కూడా ఉంది. ప్రభుత్వరంగ పెట్టుబడులను కలిపినా 10వ వంతు కూడా వాస్తవంగా పెట్టుబడులు రాలేదు. ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అనేక అవకాశాల వల్ల వచ్చిన పరిశ్రమలే తప్ప సమ్మిట్ల వల్ల వచ్చింది లేదు. ఆంధ్రప్రదేశ్ వంటలు, గారెలు, బూరెలు తిని... వచ్చిన ప్రతి నిధులు ప్రభుత్వాన్ని ప్రశంసించి ఎం.ఓ.యు.లు చేస్తారు. విశాఖలోని రిషికొండలో డేటా సెంటర్ కోసం అదానికి 3సార్లు 199 ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాయి. 60వేల ఉద్యోగాలు వస్తాయని అదాని ఆశలు పెట్టాడు. నేటికీ డేటా సెంటర్ నిర్మాణం కానీ, ఒక్కరికి ఉద్యోగం కానీ రాలేదు. ఇటీవల గౌతం అదాని బండారం గాలిబుడగలా బద్దలైనా ఈ సమ్మిట్‌కు ఆయనను ఆహ్వానించడంలో అర్థం ఏమిటి? పెట్టుబడిదారుల ముందు సాగిలా పడటాన్ని నలుగురు నవ్విపోతారని కూడా రాష్ట్ర ప్రభుత్వం వెనకాడటంలేదు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడా పెట్టుబడిదారు లకు, విదేశీ బహుళజాతి పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలను రూపొందిస్తున్నాయి. కానీ దానిని కప్పి పుచ్చి పరిశ్రమల కోసం ప్రజల ఆర్థికాభివృద్ధికి పాటుపడు తున్నట్లు హైడ్రామాలు ఆడుతున్నాయి. విశాఖ సమ్మిట్‌కు సుమారు రూ.250 కోట్లు ప్రజాధనం ఖర్చు కాగలదని అంచనా వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడా పెట్టుబడిదారులకు అనేక రూపాల్లో రాయితీ లిస్తున్నది. భూములు, గనులు, సముద్రతీరం, విద్యుత్‌ను చౌకగా పెట్టుబడిదారులకు అప్పగిస్తు న్నారు. పెట్టుబడిదారులు మార్కెట్ రేటుకు రైతులు నుంచి భూములు కొనాలి. కానీ ప్రభుత్వాలే రైతులపై ఒత్తిడి చేసి బలవంతంగా రైతుల నుంచి భూములు చౌకగా లాక్కుంటున్నాయి. గత విద్యుత్ బోర్డు విధానం ప్రకారం పేదలకు విద్యుత్‌ను క్రాస్ సబ్సిడీ ద్వారా చౌకగా అందించాలి. నేడు



పారిశ్రామిక వేత్తలకు విద్యుత్‌ను చౌకగా అందిస్తున్నారు. ఇతర రాష్ట్రాలను పోటీ చూపించి రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు ఎర్రతివాచీలు వేసి ఆహ్వానిస్తున్నాయి. మోడీ ముఖ్యమంత్రిగా ఉండగా గుజరాత్‌లోని ముంద్ర పోర్టును అదానికి అప్పనంగా అప్పగించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు పోర్టులన్నింటినీ ముఖ్యమంత్రి జగన్ నేడు అదానికి అప్పగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అదానిప్రదేశ్‌గా మారుస్తున్నారు. ఈ విధానం రాష్ట్రానికి తీవ్రమైన హాని కలిగిస్తుంది. రాష్ట్ర ప్రయోజనం ఇందులో సున్నా. కార్మిక చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఉల్లంఘిస్తున్నాయి. 50లక్షల మంది షెడ్యూల్ రంగంలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు పెంచలేదు. కాని ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. కార్మికుల నిజ వేతనాలు పడిపోతున్నాయి.

ముఖ్యమంత్రి జగన్ ప్రతి రోజూ ఒక రంగం ప్రోత్సాహం గురించి ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఫుడ్ ప్రాసెస్ ఇండస్ట్రీ అభివృద్ధికి బ్రహ్మాండమైన అవకాశాలున్నాయని ఊదరగొట్టారు. 2022లో 6 షుగర్ ఫ్యాక్టరీలు ప్రభుత్వం మూసివేస్తూ జీఓ జారీచేసింది. షుగర్ పరిశ్రమను అభివృద్ధి చేయటానికి 'ఇథనాల్' ఉత్పత్తిని జోడించే ప్రక్రియ అన్ని ప్రయివేట్ షుగర్ ఫ్యాక్టరీలూ ప్రారంభించాయి. కానీ మన రాష్ట్రంలో ముఖ్యంగా కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలన్నింటినీ మూసి వేశారు. షుగర్ ఫ్యాక్టరీల స్థలాలు అమ్ముకోవటానికే రాష్ట్ర ప్రభుత్వం ఈ కుట్ర పన్నింది. ప్రజానీకానికి వంద సంవత్సరాలు తీపి తినిపించిన చెరుకు రైతుల పొట్టలు కొట్టింది. అధికారంలోకి వచ్చిన మొదటి మూడునెలల్లోనే విశాఖలోని చిట్టివలస, విజయనగరంలోని మరో మూడు జ్యూట్ మిల్లులు మూతపడ్డాయి. ఈ పరిశ్రమల్లో పనిచేసే 15వేల మందిని రాష్ట్ర ప్రభుత్వం నడిరోడ్డుపై నెట్టింది. పంచదార, జ్యూట్ పరిశ్రమల కంటే ఫుడ్ ప్రాసెసింగ్ గొప్పదా? గత నాలుగేండ్లలో వచ్చిన పరిశ్రమలన్నింటిలో వచ్చిన ఉద్యోగాలు ఎన్ని? ఉన్న పరిశ్రమలు మూసివేసిన కారణంగా... పోయిన ఉద్యోగాలు ఎన్ని? రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం ప్రకటించాలి.

భారీ పరిశ్రమలు ఎందుకు రావడం లేదు? ప్రయివేటు అంటే లాభాలు. ఎన్ని సమ్మిట్లు పెట్టినా బాగా లాభాలు వస్తాయంటేనే పెట్టుబడిదారులు ముందుకు వస్తారు. 2008 నుండి ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం కొనసాగుతూ ఉంది. ఉపాధి భారీగా వచ్చే స్టీల్, అల్యూమినియం, జింక్, రాగి వంటి పరిశ్రమలన్ని నష్టాల్లో ఉన్నాయి. భారీ పరిశ్రమల్లో ప్రయివేటు వారు పెట్టుబడులు పెట్టడానికి శ్రద్ధ చూపటం లేదు. దీనికి కారణం పెట్టుబడులు ఎక్కువ పెట్టాలి. పరిశ్రమ నిర్మాణానికి కనీసం 5 నుండి 10 సంవత్సరాలు పడుతుంది. అంటే లాభాలు రావడానికి ఆలస్యం అవుతుంది. ప్రయివేటు పెట్టుబడిదారులకు అర్జెంట్‌గా లాభాలు కావాలి. రాష్ట్రంలో గత 30సంవత్సరాల్లో ఒక్క భారీ పరిశ్రమ కూడా రాలేదు. స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్ఇజెడ్)లు మాత్రమే వస్తున్నాయి. ఈ జోన్‌లో పరిశ్రమలకు ఐదేండ్లపాటు పన్నులు ఉండవు. ఇవి సర్కస్ కంపెనీలు. కొంత కాలం తర్వాత వెళ్లి పోతాయి. తిరుపతి జిల్లా శ్రీసిటీ, అచ్యుతాపురం బ్రాండిక్స్ కంపెనీలు ఈ కోవకు చెందినవే. 20సంవత్సరాల నుంచి విశాఖ - చెన్నరు పారిశ్రామిక కారిడార్‌లో భారీగా పరిశ్రమలు వస్తాయని ప్రభుత్వాలు ఎంత ఊదరకొట్టినా... అవి రావడంలేదు. ఈ కారిడార్‌లో ప్రతిపాదించిన కార్బన్, పెట్రో, పెట్రో రసాయనాల కాలుష్య పరిశ్రమలను ప్రజలు తిరస్కరిస్తున్నారు. నిర్దిష్ట కార్యాచరణ, అమలు లేని వ్యవహారశైలి వల్ల ఇలాంటి సమ్మిట్‌లు ఎన్నిపెట్టినా నిష్ప్రయోజనమే.

> భారీ పరిశ్రమలు ఎందుకు రావడం లేదు? ప్రయివేటు అంటే లాభాలు. ఎన్ని సమ్మిట్లు పెట్టినా బాగా లాభాలు వస్తాయంటేనే పెట్టుబడిదారులు ముందుకు వస్తారు. 2008 నుండి ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం కొనసాగుతూ ఉంది. ఉపాధి భారీగా వచ్చే స్టీల్, అల్యూమినియం, జింక్, రాగి వంటి పరిశ్రమలన్ని నష్టాల్లో ఉన్నాయి. భారీ పరిశ్రమల్లో ప్రయివేటు వారు పెట్టుబడులు పెట్టడానికి శ్రద్ధ చూపటం లేదు. దీనికి కారణం పెట్టుబడులు ఎక్కువ పెట్టాలి. పరిశ్రమ నిర్మాణానికి కనీసం 5 నుండి 10 సంవత్సరాలు పడుతుంది. అంటే లాభాలు రావడానికి ఆలస్యం అవుతుంది.



www.praja.khammam@gmail.com

అనుదినం...జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



దేశవ్యాప్తంగా రైతుల రుణమాఫీ చేయాలి

పట్టణ ప్రాంతాలలో ఉపాధిహామీ పథకం కొనసాగించాలి

రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పాదయాత్ర

నవతెలంగాణ-వైరాటౌన్

దేశవ్యాప్తంగా రైతుల రుణమాఫీ చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఉపాధిహామీ పథకం కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామంలో గురువారం రైతులు, కూలీలు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ ఏప్రిల్ 5న ఢిల్లీలో పది లక్షల మంది రైతులు, కార్మికుల మహా ప్రదర్శన జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చర్యలు వేగవంతం చేసిందని, కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగంకు భారీ కోత విధించిందని అన్నారు. ఉపాధి హామీ పథకంకు నిధులు కేటాయింపు పెంచాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు మహా ప్రదర్శన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, మహిళ సంఘం జిల్లా నాయకురాలు మచ్చా మణి, రైతు సంఘం నాయకులు ఇమ్మడి సుధీర్, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గుమ్మా నరసింహారావు, సిఐటియు జిల్లా నాయకులు పాపగంటి రాంబాబు, రైతు సంఘం గ్రామ అధ్యక్షులు పుచ్చకాయల రామయ్య, కార్యదర్శి కామినేని రవి, వాసిరెడ్డి విద్యాసాగర్ రావు, పల్లెబోయిన కష్ణ, దుద్దుకూరి వీరమ్మ, చిత్తారు మురళి, ఇమ్మడి రామారావు, మహేష్, వెంకటేశ్వరరావు, తిరుపతిరావు పాల్గొన్నారు.



బ్యాంకు డైరెక్టర్ల బృందానికి ఎంపీ నామ ఆతిథ్యం

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం ఆంధ్రాబ్యాంక్ కర్షక సేవా సమితి చైర్మన్ బీరెడ్డి నాగచంద్రరెడ్డి, డైరెక్టర్లు, సిబ్బందితో కూడిన బృందం ఢిల్లీలో జరుగుతున్న జాతీయ కిసాన్ మేళాలో పాల్గొనడానికి శుక్రవారం ఢిల్లీకి చేరుకొన్నారు. చైర్మెన్‌తో పాటు 11 మంది బ్యాంక్ డైరెక్టర్లు, ఇద్దరు సిబ్బందినీ సాదరంగా స్వాగతించిన లోక్ సభలో బిఆర్ఎస్ పక్ష నేత, ఖమ్మం ఎంపి నామ నాగేశ్వరరావు అక్కడి తన నివాసంలో అందరికి వసతి సౌకర్యం కల్పించారు. వారితో కలిసి మధ్యాహ్నం భోజనం కూడా చేశారు. 3 రోజులు పాటు ఈ మేళా జరుగనున్న, తరువాత వారి స్టడీటూర్ కూడా ఉందని, అందుకు అవసరమైన ఏర్పాట్లు కుడా ఎంపి నామ చేశారు.



డబల్ బెడ్రూమ్ ఇళ్ల పంపిణీపై విచారణ

నవతెలంగాణ-కల్లూరు

డబల్ బెడ్‌రూమ్ పంపిణీలో అవకతవకలు జరిగాయంటూ ఆరోపణలు రావడంతో ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ గురువారం విచారణ చేపట్టారు. ఇటీవల మేజర్ పంచాయతీ పరిధిలోని ఖాన్ ఖాన్ పేట సమీపంలో నిర్మించిన 96 గృహాలకు లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారు. 1200 దరఖాస్తులు రాగా అందులో 231 మందిని అర్హులుగా గుర్తించారు. 231 మందికి లాటరీ తీసి 96 మందికి ఇల్లు కేటాయించారు. అందులో అనర్హులకు ఎక్కువ మందికి ఇల్లు కేటాయించారని ఆరోపిస్తూ అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా 27 మందికి అనర్హులకు ఇచ్చారంటూ ఆర్డీవోకి, కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశం మేరకు ఆర్డీవో విచారణ చేపట్టారు. ఫిర్యాదులో ఉన్న 27 మంది గృహాలకు వెళ్లి విచారణ చేశారు.

సమాజంలో మార్పు రావాలి

జిల్లా జడ్జి టి.శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ- తల్లాడ



సమాజంలో గంటకో మహిళ వరకట్నపు వేధింపులతో చనిపోతున్నారని, సమాజంలో మార్పు రావాల్సిన అవసరం ఉన్నదని జిల్లా జడ్జి డాక్టర్ టి.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం రాత్రి తల్లాడ బాల భారతి విద్యాలయంలో ఇమ్మడి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన చట్టాలపై అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ వరకట్నం తీసుకోవద్దని, పరుల సొమ్ముకు ఆశ పడవద్దని, కక్షలు పెంచుకోవద్దని సూచించారు. పరుల సొమ్మును ఆశిస్తే కక్షలు పెరుగుతాయని, తద్వారా కేసులు కావటం కోర్టుల చుట్టూ తిరగటం సమయం వృథా అవుతుందని, ఆర్థికంగా నష్టపోతారన్నారు. ఇద్దరన్నదమ్ములు పొలాలు పంచుకోవడానికి ఘర్షణలకు దిగితే వారి పొలాలు అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. ఏ సమస్య వచ్చినా ఆత్మహత్యలకు పాల్పడవద్దని, ఆత్మస్థైర్యంతో జీవించాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు అన్నారు. ఎంత చదువుకున్నా సంస్కారం లేకపోతే వృథా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గంట శ్రీలత, ఎంపీడీవో బి.రవీందర్ రెడ్డి, వైరా సీఐ సురేష్, సర్పంచ్ పి.సంధ్యారాణి, ఎస్సై సురేష్, కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గుది'బండ'



- గ్యాస్ సిలిండర్ ధరల పెంపుపై ఆగ్రహం
- గృహ వినియోగ సిలిండర్‌పై రూ.50 పెంపు
- కమర్షియల్ గ్యాస్‌పై రూ.150 వాయింపు
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7.5 లక్షల గ్యాస్ కనెక్షన్లు
- సుమారు రూ.3 కోట్ల అదనపు భారం
- నిన్న సీపీఐ(ఎం) నిరసన...నేడు బీఆర్ఎస్ ధర్నా

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

సామాన్యులపై మరోమారు గ్యాస్ భారం పడింది. గృహ అవసరాలకు వినియోగించే ఎల్పీజీ 14.2 కేజీల సిలిండర్ ధరను రూ.50మేర పెంచుతున్నట్లు చమురు సంస్థలు బుధవారం ప్రకటించాయి. వాణిజ్య అవసరాలకు వినియోగించే సిలిండర్‌పై రూ.150 పెంచాయి. ఆ వెంటనే పెంచిన ధరలను అమల్లోకి తెచ్చాయి. మరో మారు గ్యాస్ ధర రూ.50 పెరగడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 7.5 లక్షల మంది గృహ వినియోగదారులపై రూ.3 కోట్లకు పైగా భారం పడింది. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని, సామాన్యులపై బండ భారం దించాలని విపక్షాలు ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. దీనిలో భాగంగా గురువారం ఖమ్మంలోని సరిత క్లినిక్ సెంటర్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంతో పాటు ప్రధాని మోడీ దిష్టిబమ్మను దహనం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాత కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించనున్నారు. దీనిలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, ఎమ్మెల్యేలు పాల్గొంటారు.

- 20 నెలల్లో రూ.300 పెంపు...

2021 జూన్ నుంచి గ్యాస్ ధరలు క్రమంతప్పకుండా పెరుగుతున్నాయి. 20 నెలల్లో రూ.300కి పైగా వంట గ్యాస్‌బండ ధరలు పెరిగాయి. 2021 జూన్‌లో రూ.840 ఉన్న సిలిండర్ జూలైలో రూ.865.50కి చేరింది. ఆగష్టులో రూ.890.50, సెప్టెంబర్‌లో రూ.915.50, 2022 ఫిబ్రవరిలో రూ.939, ఏప్రిల్ నాటికి రూ.989, మే, జూన్‌లో రూ.1037 ఉండగా పన్నులు, డెలివరీతో కలిపి జూలై 6వ తేదీ నాటికి రూ.1110కి సిలిండర్ ధర చేరింది. 2023 మార్చి1న మరో 50 పెంచడంతో రూ.1,160కి గ్యాస్ ధరలు చేరాయి. ఇలా క్రమం తప్పకుండా గ్యాస్ ధరలు పెరుగుతుండటంపై వినియోగదారులు మండిపడుతున్నారు. చమురు సంస్థలపై నియంత్రణ లేకుండా విచ్చలవిడిగా ధరలు పెంచుతున్న కేంద్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- నెలకు ఉమ్మడి జిల్లాపై రూ.3 కోట్ల భారం...

గ్యాస్ ధరల పెంపుతో ఉమ్మడి జిల్లా ప్రజలపై నెలకు రూ.3 కోట్ల భారం పడుతుంది. ఖమ్మం జిల్లాలో వంట గ్యాస్ ఏజెన్సీలు 34 ఉండగా దీనిలో సింగిల్ సిలిండర్ కనెక్షన్లు 2,01,640, డబుల్ సిలిండర్లు 78,023, దీపం కనెక్షన్లు 59,742, ఉజ్వల 47,311, సీఎస్సార్ కనెక్షన్లు 23,688, మొత్తం 4,10,404 కనెక్షన్లున్నాయి. భద్రాద్రి జిల్లాలో 25 ఏజెన్సీల పరిధిలో 3,39,825 కనెక్షన్లు ఉన్నాయి. మొత్తం 7.5 లక్షల గ్యాస్ వినియోగదారులపై నెలకు రూ.3 కోట్ల భారం పడుతుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 59 ఏజెన్సీలు ఉండగా రోజుకు కనీసం 18వేల సిలిండర్లు వినియోగిస్తుండగా నెలకు 5 లక్షలకు పైగా వాడుతున్నారు. గృహ వినియోగ సిలిండర్‌పై రాయితీ రూ.18 నామమాత్రంగా ఇస్తున్నారు. ఇదిచాలదన్నట్లు డోర్ డెలివరీ పేరుతో ఏజెన్సీలు రూ.30 నుంచి రూ.50 వరకు వాయిస్తున్నాయి.

మోడీ హయంలో మూడు రెట్లు పెంపు

తాతా మధుసూదన్, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు



మోడీ ప్రభుత్వం రాకముందు రూ.400 ఉన్న వంటగ్యాస్ సిలిండర్ ధర ఎనిమిదేళ్లలో మూడు రెట్లు పెరిగింది. ఇప్పుడు సుమారు రూ.1200కు చేరింది. ఓవైపు నిత్యావసర వస్తువుల ధరలు, మరో వైపు గ్యాస్, పెట్రోల్ రేట్లు క్రమతప్పకుండా పెంచుతుండటంతో ప్రజలపై మోయలేని భారం పడుతుంది. దీన్ని నిరసిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నాం. ఖమ్మం ధర్నాచౌక్‌లో నిర్వహించే ఆందోళనకు రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హాజరవుతున్నారు.

- 8 ఏళ్లలో 13 సార్లు గ్యాస్ ధరల పెంపు

నున్నా నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి



ప్రధాని నరేంద్రమోడీ బాధ్యతలు స్వీకరించిన 8 ఏళ్లలో 13 సార్లు గ్యాస్ ధరలు పెరిగాయి. 2014లో రూ.414 ఉన్న వంటగ్యాస్ సిలిండర్ ధర 2015లో రూ.606, 2016లో రూ. 747, 2021లో రూ.819, 2022లో రూ.1130, ఇప్పుడు రూ.1,170 దాటి కొన్ని నగరాల్లో రూ.1,200కు చేరువైంది. 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు గ్యాస్ సబ్సిడీ దేశవ్యాప్తంగా రూ.34వేల కోట్లు ఉండగా దానిని క్రమేణా తగ్గిస్తున్నారు. ప్రస్తుతం రూ.5వేల కోట్లకు కుదించడంతో ఇక గ్యాస్ సబ్సిడీ ఎత్తివేసినట్టేనని రుజువు అవుతోంది.

హరితహారంపై కార్యాచరణ

జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



హరితహారం మొక్కలు నాటుటకు పకడ్బందీ కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. ఐడిఓసీలోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో తెలంగాణకు హరితహారం అమలుపై కలెక్టర్ గురువారం సమీక్ష నిర్వహించారు. 2023లో 32.477 లక్షల మొక్కలు నాటుటకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. లక్ష్య సాధనకు శాఖల వారీగా లక్ష్యం ఇచ్చి పూర్తికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అటవీశాఖ ద్వారా 7.6 లక్షలు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ద్వారా 10 లక్షలు, నీటిపారుదల శాఖచే 2.477 లక్షలు, వ్యవసాయం, సహకార శాఖల ద్వారా 4.5 లక్షలు, రెవిన్యూ శాఖకు 60 వేలు, పురపాలన, పట్టణాభివృద్ధి శాఖకు 4.780 లక్షలు, విద్యా శాఖకు 30 వేలు, పరిశ్రమల శాఖకు 30 వేలు, గనుల శాఖకు 60 వేలు, విద్యుత్ శాఖచే 1.320 లక్షల మొక్కల నాటడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు అన్నారు. నర్సరీల్లో సీడ్ డిబ్లింగ్, జెర్మేషన్ ప్రక్రియ మార్చిలోగా పూర్తిచేయాలన్నారు. ప్రైమరీ బెడ్‌లను బలోపేతం చేయాలన్నారు. రైతుల జాబితా, ఎంత మేర మొక్కల నాటడం చేస్తున్నది కార్యాచరణ చేయాలన్నారు. లే అవుట్ గ్రీన్ స్పెస్, గోళ్లపాడు ఛానల్ పట్టణ ప్రకృతి వనాలు, ఎన్ఎస్పీ కాల్వ వెంబడి మొక్కలు నాటుటకు కార్యాచరణ చేయాలన్నారు. ప్లాంటేషన్‌కు బ్లాకులను గుర్తించి, ఏ సర్వే నెంబర్ లో, ఏయే ప్రదేశాల్లో ఎంత మేర మొక్కల నాటడం చేసునున్నది పటిష్ట కార్యాచరణతో వచ్చే సమావేశానికి హాజరవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, డీఆర్డీఓ విద్యాచందన, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి వెంకట్రాం, ఎఫ్డివో ప్రకాశరావు, మునిసిపల్ కమిషనర్లు రమాదేవి, సుజాత, సునీత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యానుగుణంగా 'కంటివెలుగు'

నిర్దేశిత లక్ష్యాలకనుగుణంగా పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారందరికీ కళ్లజోళ్ల పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో కంటి వెలుగు పురోగతి, సాధారణ ప్రసవాలు, క్షయవ్యాధి బాధితుల గుర్తింపుపై కలెక్టర్ గురువారం సమీక్షించారు. రెండో విడత కంటి వెలుగులో సాధించిన పురోగతి, ప్రిస్కిప్షన్ కళ్లజోళ్ల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత సమయంకంటే ముందుగానే పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలపై గర్భిణులకి, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి సాధారణ ప్రసవాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో 171 హెల్త్, వెల్ నెస్ కేంద్రాలు గుర్తించినట్లు, ఇందులో 164 ప్రభుత్వ, 7 అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇందులో కొత్తగా మంజూరైన 53 కేంద్రాలు మినహా మిగిలిన చోట్ల పెయింటింగ్ పనులు చేపట్టి, పూర్తి చేయాలని, లోగో, ఇతర సూచనలు సమాచారం ఇస్తామని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.బి.మాలతీ, ఉప వైద్య, ఆరోగ్యాధికారి డా.రాంబాబు, డా.సైదులు, డా.సుబ్బారావు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



వైరా మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్‌గా యరమల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-వైరా

వైరా మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్‌గా గన్నవరం గ్రామానికి చెందిన యరమల రవీందర్ రెడ్డిని నియమిస్తూ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గురువారం నియామక పత్రం అందజేశారు. ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల్లో రైతు సమన్వయ సమితి కన్వీనర్‌గా ఉన్న మిట్టపల్లి నాగి పొంగులేటి వర్గంలో చేరిపోవడంతో ఆ పోస్టును రైతు కుటుంబానికి చెందిన రవీందర్ రెడ్డిని వరించింది. రవీందర్ రెడ్డి సతీమణి సౌజన్య గన్నవరం ఎంపీటీసీ సభ్యురాలిగా ఉన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధుల సమక్షంలో నియామక పత్రాన్ని అందజేశారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ వైరా పట్టణ అధ్యక్షురాలిగా వైరా మునిసిపాలిటీ విలీన గ్రామం గుండ్రాతిమడుగు మాజీ సర్పంచ్ బాణోత్ సక్కుబాయిని నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు.

పెంచిన గ్యాస్ ధరను ఉపసంహరించుకోవాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో "మోడీ దిష్టి బొమ్మ" దహనం

నవతెలంగాణ-ఖమ్మం



సామాన్యులపై మళ్ళీ పెను భారం పడిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం ఖమ్మం నగరంలోని సరిత క్లినిక్ సెంటర్ వద్ద పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం, మోడీ దిష్టి బొమ్మ దహనం చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే నిత్యావసరాల ధరలన్నీ మండిపోతుంటే ఇప్పుడు గ్యాస్ సిలిండర్ ధరను పెంచటం దారుణమని విమర్శించారు. గృహ వినియోగానికి ఉపయోగించే సిలిండర్ పైన 50/-రూ.లు, వాణిజ్య వినియోగం పైన 350/- పెంచి సామాన్యులకు బిజెపి ప్రభుత్వం గ్యాస్ వాతలు పెట్టిందని విమర్శించారు. మోదీ హయాంలో 13 సార్లు గ్యాస్ ధరలు పెరిగాయని మండిపడ్డారు. మహిళ దినోత్సవం సందర్భంగా దేశ మహిళలకు మోదీ కానుకగా దీనిని అభివర్ణించారు. రాష్ట్రాల్లో ఎన్నికలు అయిపోగానే గ్యాస్ ధరలు పెంచడం కేంద్రానికి ఆనవాయితీగా మారిందని అన్నారు. పెంచిన ధరలను తగ్గించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, బొంతు రాంబాబు, వై.విక్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, నందిపాటి మనోహర్, యర్రా శ్రీనివాసరావు, యస్. నవీన్‌రెడ్డి, దొంగల తిరుపతిరావు, ఆర్.ప్రకాష్, యస్.కె.బషీర్, పట్టణ కార్యదర్శులు బోడపట్ల సుదర్శన్, భూక్య శ్రీను, బత్తిన ఉపేందర్, జిల్లా నాయకులు మీరా, వజినేపల్లి శ్రీనివాసరావు, హిమామ్, భాగం అజిత, రమేష్, శీలం వీరబాబు, సిపిఎం కార్పొరేటర్ వెల్లంపల్లి వెంకట్రావు, జిల్లా నాయకులు నర్రా రమేష్, యం.డి.గౌస్, బీబీ తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక పిఎస్ఆర్ సెంటర్లో సీపీఐఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. తొలుత స్థానిక పార్టీ కార్యాలయం నుండి పిఎస్ఆర్ సెంటర్ వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. అనంతరం ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, మండడపు మురళీకష్ణ, ఏరదేశి నరసింహారావు, కె.వి చారి, బొడ్డు(మైకు) బాబు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంరూరల్ : కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ అన్నారు. పెరిగిన వంట గ్యాస్ ధరలను నిరసిస్తూ సిపిఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ క్రాస్‌రోడ్, నాయుడుపేట, ఇందిరమ్మ కాలనీ, జలగం నగర్, పెద్దతండా, కోట నారాయణపురం, ఏదులాపురం, ముత్తగూడెం, ఎం.వెంకటాయపాలెం, కాచిరాజు గూడెం తదితర గ్రామాల్లో గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నండ్ర ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు ఉరడీ సుదర్శన్‌రెడ్డిలు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పేదల పొట్ట కొడుతూ,పెద్దల జేబులు నింపుతుందని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నందిగామ కృష్ణ, ఏటుకూరి ప్రసాద్‌రావు, కారుమంచి గురవయ్య, వల్లమూడి నాగేశ్వరరావు, బానోత్ శివ, వెంకటేశ్వర్లు, గోగుల నాగరాజు, పొన్నెకంటి అనీష్, కిన్నెర మధు, బాబురావు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం : కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సామాన్యులపై అధిక భారాలు మోపుతూ కార్పొరేట్‌శక్తులకు ప్రజాధనాన్ని దోచిపెడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించి అనంతరం ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు యర్ర శ్రీనివాసరావు, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, రైతు సంఘం మండల అధ్యక్షులు బింగి రమేష్, రైతు సంఘం మండల కార్యదర్శి తుళ్లూరు నాగేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి వశపొంగు వీరన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నెర్సుల వెంకటేష్, గుండమాల ఉపేందర్, సిద్దుల వెంకన్న, యశోద, సనాతన చారి, బచ్చలకూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు : పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణకి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు, ఐద్వా మండల కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, వ్యకాస జిల్లా నాయకులు తన్నీరు కృష్ణార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి : పెరిగిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఖాళీ గ్యాస్ సిలిండర్‌తో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తోటకూరి రాజు, బిక్కసాని గంగాధర్, మల్లెపల్లి సర్పంచ్ నాగేశ్వరరావు, ఎస్‌కె బాబు, చీర్ల రాధాకృష్ణ, కాకర్ల వీరబాబు, మద్దెల రవి, తెల్లమేకల మాధవరావు పాల్గొన్నారు.





సత్తుపల్లి : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పతనమైతేనే యావత్ దేశంలోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని సీపీఐ(ఎం) సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ అన్నారు. మోదీ ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడంపై మండలంలోని సిద్దారంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అందలం ఎక్కిన దగ్గర నుంచి నిత్యావసర ధరలు, పెట్రో ధరలను పెంచడాన్ని అదేపనిగా పెట్టుకుందని విమర్శించారు. బీజేపీ పాలనలో పేద, మధ్య తరగతి ప్రజలపై భారాలు ఎక్కువగా వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కుమారస్వామి, ఎలగం కృష్ణ, రేసు లక్ష్మీ, నారాయణమ్మ సీతారావమ్మ, నాగార్జున, చెన్నయ్య, మహేశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బీజేపిని ఓడించి... కాంగ్రెస్‌ను గెలిపించాలి

నవతెలంగాణ- ఎర్రుపాలెం



కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు పేదలపై పెను భారాలను మోపి సామాన్య ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని, బిజెపిని ఓడించి కాంగ్రెస్ ను గెలిపించాలని ఎర్రుపాలెం సొసైటీ వైస్ అధ్యక్షుడు కడియం శ్రీనివాసరావు ప్రజలకు పిలుపు నిచ్చారు. మండల కేంద్ర మైన ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల కమిటీ ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో దేవరకొండ రాజీవ్ గాంధీ, బాణావత్ శ్రీను, దేవరకొండ అనిల్ కుమార్, దేవరకొండ సుధాకర్, దేశపోగు రోశయ్య, దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలపై సిపిఐ నిరసన

నవతెలంగాణ-ఖమ్మం

మోడీ ప్రభుత్వం సామాన్యులపై పెనుభారాన్ని మోపుతూ పేద, మధ్య తరగతి ప్రజలను బతకలేనిస్థితికి నెట్టివేస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ గురువారం ఖమ్మంలో సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. తొలుత సిపిఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి బైపాస్ రోడ్డులో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం

అంగన్వాడీలకు గ్రాట్యుటీ చెల్లించాలి

- పని భారం తగ్గించాలి
- ఎన్‌హెచ్‌టిఎస్ యాప్‌ని రద్దు చేయాలి
- ఖమ్మం ధర్నాచౌక్‌లో అంగన్వాడీల ఆందోళన





నవతెలంగాణ-ఖమ్మం

అంగన్వాడీల పోరాటం ఫలితంగా 2022 మే నెలలో 1972 చట్టం ప్రకారం దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు గ్రాట్యుటీ చెల్లించాలని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఇచ్చి 9 నెలలు గడుస్తున్నా నేటికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించడం లేదని వెంటనే చెల్లించాలని ఎన్‌హెచ్‌టిఎస్ యాప్ రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని మూడు రోజుల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా రెండో రోజు ఖమ్మం ధర్నా చౌక్‌లో ధర్నాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి డబ్బులు చెల్లించకుండా అంగన్వాడీ ఉద్యోగులతో అధికారులు బలవంతంగా రాజీనామా చేయిస్తున్నారని, వయస్సు పైబడ్డ అంగన్వాడీ ఉద్యోగులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా నడిరోడ్డుపాలు చేస్తున్నారన్నారు. ఆన్లైన్ పని పేరుతో అనేక యాప్లను తీసుకువచ్చి అంగన్వాడీ ఉద్యోగులకు పని భారాన్ని విపరీతంగా పెంచుతున్నారని పేర్కొన్నారు. 2017 నుండి టిఏడిఏలు, ఇంక్రిమెంట్, ఇన్చార్జి అలవెన్సు, 2018 నుండి కేంద్ర పెంచిన వేతనాలు నేటికీ ప్రభుత్వం చెల్లించడం లేదని, 2015 నుండి ఆరోగ్య లక్ష్మి మెనూ ఛార్జీలు పెంచలేదని, పెరిగిన ధరలకనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచకపోవడం వల్ల అంగన్వాడీ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మినీ వర్కర్లను మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా గుర్తించడానికి ప్రభుత్వం అనేక షరతులు పెట్టిందని , దీనివల్ల కొంతమంది మినీ వర్కర్లు నష్టపోయే ప్రమాదం ఉందని, సంవత్సరాల తరబడి ఖాళీ పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు అనేకమంది పని భారం పెరిగి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఐసిడిఎస్‌కు అత్యంత ప్రమాదకరమైన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్రంలో అత్యంత వేగవంతంగా అమలు చేయాలని చూశారని, సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాల ఫలితంగా తాత్కాలికంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని నిలుపుదల చేశారని వారు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీకాంత్, పెరుమలపల్లి మోహన్‌రావు, శీలం నరసింహారావు, తిరుమలచారి అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.కోటేశ్వరి, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.రమ్య, కే.సుధారాధ, అంగన్వాడీ యూనియన్ నాయకులు పాపారాణి, పద్మ, స్వరాజ్యం, జి.రమా, జల్లేపల్లి పద్మ, విజయలక్ష్మి, రత్నకుమారి, మాధవి, కృష్ణకుమారి పాల్గొన్నారు.

నకిలీ ధ్రువపత్రాలతో భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

బతికున్న మనిషి చనిపోయినట్లు నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి కోట్ల రూపాయల విలువ చేసే భూమి అక్రమ రిజిస్ట్రేషన్ రెవెన్యూ శాఖలో కొత్తదందా అనే పేరుతో గురువారం "నవ తెలంగాణలో" కథనం ప్రచురణ అయిన మాట విదితమే...ఆ కథనంకు స్పందించిన రెవెన్యూ అధికారులు నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తిపై ఖమ్మంరూరల్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నకిలీ ధ్రువపత్రాలతో భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తిపై ఖమ్మంరూరల్ పోలీస్ స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తనగంపాడు రెవెన్యూ పరిధిలో పాలగాని కోదండరామిరెడ్డి పేరుమీద 5 ఎకరాల 32 గుంటల భూమి ఉంది. కోదండరామిరెడ్డి 2021 ఏప్రిల్ 9వ తేదీన, అతని భార్య పద్మావతి 2022 ఫిబ్రవరి 12వ తేదీన మరణించారని, వారికి వారసులు ఎవరూ లేరని, వారి కర్మకాండలను తానే చేశానని, తాను పద్మావతి చెల్లెలి కుమారుడునని వారికి వారసుడుని తానేనని వారి పేరుతో తనగంపాడు రెవెన్యూలో ఉన్న భూమిని తనపేర చేయాలని, కోదండరామిరెడ్డి, పద్మావతిలకు చెందిన నకిలీ మరణధ్రువపత్రాలతో 2022 అక్టోబర్ 26 తేదీన రంగారెడ్డి జిల్లా ఘట్కేసర్ మండలం మేడిపల్లికి చెందిన నిరంజన్‌రెడ్డి వారసత్వ నమోదుకు దరఖాస్తు చేశాడు. ఆ సమయంలో ధరణి లాగిన్ సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దారు కరుణశ్రీ రిజిస్ట్రేషన్ చేశారు. తరువాత విచారణలో నిరంజన్‌రెడ్డి సమర్పించిన మరణధ్రువపత్రాలు నకిలీవని తెలిసింది. దీనిపై ఉప తహసీల్దారు కరుణశ్రీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.

ఢిల్లీలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ-తిరుమలాయపాలెం



5న ఢిల్లీలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో కామ్రేడ్ గజ్జల వెంకటయ్య భవన్‌లో నెరుసుల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన మండల రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు మండల జనరల్ బాడీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఢిల్లీలో కార్మిక కర్షక రైతుల మహా ధర్నా 10 లక్షల మందితో జరుగుతుందని, ఈ ధర్నాకు పెద్ద ఎత్తున కార్మికులు, కర్షకులు, రైతులు పెద్దఎత్తున కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. పంటకు గిట్టుబాటు ధర కావాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు భారీగా కేటాయించాలని, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలో మహాధర్నా జరుగుతుందని, ఈ యొక్క ధర్నాకు తరలిరావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యకాస జిల్లా నాయకులు యర్ర శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తుశ్లూరీ నాగేశ్వరరావు, బింగి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వెంకటేష్, సిఐటియు మండల కార్యదర్శి వశపొంగు వీరన్న, షేక్ పాషా, ధర్మాచారి, కొమ్ము వెంకన్న, కోట ఉపేందర్ రెడ్డి, సిద్దుల వెంకన్న, యశోద, రావుల వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు విజయ ఇంజనీరింగ్ కాలేజీలో...

మెగా జాబ్ ఫెయిర్

- రానున్న 40కి పైగా కంపెనీల ప్రతినిధులు
- 3వేల ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు
- విజయ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి కిరణ్ కుమార్

నవతెలంగాణ- కొణిజర్ల :

తనికెళ్లలో విజయ ఇంజనీరింగ్ కాలేజీలో జేఎన్టీయూహెచ్ ఆధ్వర్యంలో మెగా జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్టుగా విజయ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి కిరణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జేఎన్టీయూహెచ్ యూఐబీసీ నిర్వహించే ఈ జాబ్ ఫెయిర్లో 2020, 21, 22, 23సంవత్సరాలలో డిగ్రీ పొందిన వారు, ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, నర్సింగ్తో పాటు ఏదేనీ డిగ్రీ అర్హత కలిగిన యువతీ యువకులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ జాబ్ ఫెయిర్లో 40కి పైగా ఐటీ, ఐటీఈఎస్, మేనేజ్మెంట్, ఫార్మా కోర్, బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్ కేర్, హాస్పిటాలిటీ రంగాలకు చెందిన పలు కంపెనీలు దాదాపు మూడు వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దీనిలో పాల్గొనే వారికి ఎలాంటి రిజిస్ట్రేషన్ రుసుము లేదని, ఖమ్మం, ఇతర జిల్లాల్లోని నిరుద్యోగ యువతీయువకులకు ఇది చక్కని అవకాశమనీ, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. శనివారం ఉదయం 9 గంటలకు విజయ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రారంభమ య్యే ఈ జాబ్ ఫెయిర్ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జేఎన్టీయూహెచ్, యూనివర్సిటీ ఇండస్ట్రీ ఇంటరాక్షన్ సెంటర్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్ పాల్గొంటారని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు నిర్వాహకులు 9032586124, 9059186124 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.


మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి

మోక్షం ఎప్పుడో ?



- చైర్మన్ పదవీకాలం ముగిసి నాలుగు నెలలు
- చైర్మన్ రేసులో 'బంధం' వర్సెస్ 'ఇటికాల'
- 'బంధం'పై వ్యతిరేకత 'ఇటికాల' పై సానుకూలత
- కమల్‌రాజుకు తలనొప్పిగా మారిన 'చైర్మన్' గిరి

నవతెలంగాణ - బోనకల్



ఇటికాల శ్రీనివాసరావు



బంధం శ్రీనివాసరావు

మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జి, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజుకు తలనొప్పిగా మారినట్లు ప్రచారం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల విధానం ప్రకటించిన తర్వాత మొట్టమొదటగా మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చిత్తారు నాగేశ్వరరావు 19 అక్టోబర్ 20న అధికార బాధ్యతలు చేపట్టాడు. ఆ తర్వాత రెండుసార్లు ఆరు నెలల పాటు పొడిగించడంతో గత ఏడాది అక్టోబర్ 19తో చిత్తారు నాగేశ్వరరావు పదవి కాలం ముగిసింది. చిత్తారు నాగేశ్వరరావు పదవీకాలం ముగిసి నాలుగు నెలల గడుస్తున్నా నేటికీ మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి మోక్షం లభించలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడక ముందు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్ విధానం లేదు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయ మార్కెట్లకు రిజర్వేషన్ విధానాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. అంతకుముందు పాలకవర్గం పదవీకాలం ఐదు సంవత్సరాలు ఉండగా కేసీఆర్ ప్రభుత్వం ఒక ఏడాదికి మాత్రమే కుదించింది. ఇందులో భాగంగా మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీని బీసీ సామాజిక వర్గానికి రిజర్వు చేశారు. మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఎర్రుపాలెం, మధిర, బోనకల్లు మండలాలు ఉన్నాయి. మొట్టమొదటగా మధిర మండలానికి చెందిన చిత్తారు నాగేశ్వరరావుకి చైర్మన్ పదవి దక్కింది. ఆయన పదవీకాలం పూర్తయిన తర్వాత కూడా ఆరు నెలల పాటు రెండుసార్లు పొడిగించారు. ఈ రెండు సార్లు పదవీకాలం కూడా ముగిసింది. మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పడిన తర్వాత బోనకల్ మండలానికి చైర్మన్ పదవి దక్కలేదు. మధిర, ఎర్రుపాలెం మండలాలకు గతంలోనూ ప్రస్తుతం చైర్మన్ పదవులు దక్కాయి. కానీ ఈసారి బోనకల్ మండలానికి చైర్మన్ పదవి ఇవ్వాలని జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జి లింగాల కమల్ రాజు కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిసింది. అందులో భాగంగా బోనకల్ మండలానికి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా రెండుసార్లు కొనసాగిన ముష్టికుంట గ్రామానికి చెందిన బంధం శ్రీనివాసరావుకి ఇవ్వాలని జెడ్పీ చైర్మన్ ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఇందుకు అనుగుణంగానే బంధం శ్రీనివాసరావు తన ప్రయత్నాలను ముమ్మరంగా కొనసాగించాడు. ప్రధానంగా మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు ప్రధాన అనుచరుడుగా ఉంటున్న బంధం శ్రీనివాసరావుకి చైర్మన్ పదవి దక్కినట్లు రేపో మాపో ప్రకటిస్తారని జోరుగా ప్రచారం కూడా సాగింది. ఈ క్రమంలో గత ఏడాది అక్టోబర్ 17న 'నవ తెలంగాణ' దినపత్రికలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బంధం శ్రీనివాసరావు ఖరారు అనే శీర్షికతో కథనం వచ్చింది. దీంతో బోనకల్లు మండలంలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు తుఫాను వచ్చినట్లుగా ఉలిక్కిపడ్డారు. ఈ కథనంతో బోనకల్ మండలంలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులలో కదలిక ప్రారంభమైంది. దీంతో బోనకల్, గోవిందాపురం ఎల్, చొప్పకట్లపాలెం, కలకోట తదితర గ్రామాలలో గల బీసీ నాయకులు చైర్మన్ పదవి కోసం పావులు కదపటం ప్రారంభించారు. ఈ కథనంతో బోనకల్ మండలానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు మధిర, జిల్లా నాయకత్వం వద్దకు క్యూ కట్టారు. ఈ సమయంలో బోనకల్లు మండలానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన వారితోపాటు బంధం శ్రీనివాసరావు సామాజిక వర్గానికి చెందిన అన్ని గ్రామాలలోనే ఆ పార్టీ నాయకులు బంధం శ్రీనివాసరావుకి ఇవ్వటానికి వీలులేదని అల్టిమేట్ ఇచ్చినట్లు జోరుగా ప్రచారం సాగింది. మండలంలో ఎవరికిచ్చినా పూర్తిగా సహకరిస్తామని ఆ పార్టీ నాయకత్వానికి ఖరాకండిగా స్పష్టం చేసినట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. దీంతో మధిర, జిల్లా నాయకత్వం బంధం శ్రీనివాసరావుని చైర్మన్ గా నియమించే విషయంలో పునరాలోచనలో పడ్డట్లు తెలిసింది. శాసనసభ ఎన్నికల సమీపి స్తున్న సమయంలో చైర్మన్

ప ద వి

నియమించి వివాదాలు కొని తెచ్చుకునే బదులు ఎన్నికలు అయ్యేంతవరకు నియామకం ఆపితేనే మంచిదనే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం సాగింది. అయితే ప్రధానంగా చైర్మన్ గిరి కోసం బంధం శ్రీనివాసరావు కలకోట గ్రామానికి చెందిన సీనియర్ బీసీ నాయకుడు ఇటికాల శ్రీనివాసరావు హోరా హోరీగా ప్రయత్నాలు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఎక్కువ మంది ఆ పార్టీ బీసీ నాయకులతో పాటు ఇతర సామాజిక వర్గాలకు చెందిన నాయకులు కూడా ఇటికాల శ్రీనివాసరావుకు మద్దతుగా నిలుస్తున్నట్లు తెలిసింది. బంధం శ్రీనివాసరావు మాత్రం కొండబాల కోటేశ్వరరావు ద్వారా అలుపెరగని ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. తెలుగుదేశం బంధం కొండబాల కోటేశ్వరరావుని, బంధం శ్రీనివాసరావుని విడదీయకుండా ఉందని అందులో భాగంగానే కొండబాల కోటేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు వైపు మొగ్గు చూపుతున్నట్లు ఆ పార్టీ నాయకులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. క్షేత్రస్థాయిలో బంధం శ్రీనివాసరావుపై పెద్ద ఎత్తున ఆ పార్టీ నాయకుల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతుండటంతో లింగాల కమల్ రాజుకు చైర్మన్ పదవి నియామకం తలనొప్పిగా మారిందని ఆ పార్టీ నాయకులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాన్ని నియమిస్తూనే ఉన్నారు. తాజాగా ఖమ్మం కేంద్రంగా ఉన్న ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని కూడా ఇటీవల నియమించగా ప్రమాణస్వీకారం కూడా జరిగింది. కానీ మధిర వ్యవసాయం మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని మాత్రం నేటికీ ప్రకటించలేదు. దీంతో ఆ పార్టీ నాయకులలో అయోమయంతోపాటు ఆందోళన నెలకొని ఉంది. మండలంలో ఆ పార్టీ మెజార్టీ అభిప్రాయ ప్రకారం చైర్మన్ పదవిని ఎంపిక చేస్తారో లేక ఏకపక్షంగా ఎంపిక చేస్తారో తెలియని అయోమయ పరిస్థితి మండలంలో నెలకొని ఉందని ఆ పార్టీ నాయకులు అంటున్నారు. మెజార్టీ అభిప్రాయ ప్రకారం చైర్మన్‌ని నియమించకుండా ఏకపక్షంగా ఎంపిక చేస్తే తమ పార్టీలో ముసలం తప్పకుండా పుడుతుందని ఆ పార్టీ నాయకులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కొత్త చైర్మన్‌ను నియమిస్తారా లేక ఎన్నికల దాకా పాలకవర్గం లేకుండా కాలం వెళ్లదీస్తారా వేచి చూద్దాం మరి.

రేపు ఖమ్మంలో ఉచితంగా

బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు

నవతెలంగాణ- ఖమ్మం

సీపీఐ(ఎం) ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతి నెలా జరుగుతున్న మెడికల్ క్యాంపులో భాగంగా ఫస్ట్ టైం బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు ఉచితంగా ఈ నెల మొదటి శనివారం మంచికంటి హాల్‌లో నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, బివికె మేనేజర్ వై.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ కాంటినెంటల్ హాస్పిటల్ సౌజన్యంతో ప్రముఖ క్యాన్సర్ సర్జన్ డాక్టర్ రవి చందర్ టెస్టులు చేస్తారని తెలిపారు. అలాగే ప్రముఖ డాక్టర్ ఆర్థో డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి, సి భారవి, కొల్లి అనుదీప్, రావిళ్ళ రంజిత్, పి.సుబ్బారావు, జెట్ల రంగారావు పాల్గొంటారని తెలిపారు. రెగ్యులర్ జరిగే బిపి, షుగర్ సేవలు కూడా యథాతథంగా ఉంటాయని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు, మధిర

ఒ.ఎస్. నెం. 315/2022

బిట్వీన్ :

పట్టికొండ సత్యనారాయణ మరియు మరొకరు ....వాదులు

మరియు

ఎవరికి సంబంధించితే వారికి ....ప్రతివాది

నోటీసు

పైన తెలిపిన వాదులు కీ.శే. లేటు పట్టికొండ రాధాకృష్ణ మూర్తి గారి కుమారుడు, భార్య అయి ఉన్నారు. కీ.శే. లేటు పట్టికొండ రాధాకృష్ణ మూర్తి గారు మరణించినారు. వారికి వాదులు తప్ప ఇతర రక్త సంబంధీకులు ఎవరూ లేరు. కావున వాదులను కీ.శే. లేటు పట్టికొండ రాధాకృష్ణ మూర్తి గారి చట్టబద్ధమైన వారసులుగా ప్రకటించమని పైన తెలిపిన న్యాయస్థానం నందు డిక్లరేషన్ దావా వేసినారు. ఇట్టి దావా వాయిదా దీ. 26-4-2023న ఉన్నది. ఎవరికైనా ఏమైనా అభ్యంతర, ఆక్షేపణలు ఉన్న యెడల దీ. 26-4-2023 ఉ.గం. 10.30 ని॥లకు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గాని పైన తెలిపిన కోర్టు వారి ముందు హాజరు కాగలరు. లేని యెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//

చింతనిప్పు వెంకట్

న్యాయవాది, ఖమ్మం.

సెల్ : 9849762588

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఖమ్మం

ఒ.యస్. నెం. 313/2015

బిట్వీన్ :

గొట్టుపర్తి పార్వతి ...ప్లైంటిఫ్

మరియు

1) పర్సా అరుణ మరియు డి7, డి11, డి12, డి14, డి17, డి22 ఇతరులు ......డిఫెండెంట్స్

నోటీసు

డి7) పర్సా శ్రీవల్లి తండ్రి : లేటు రాంబాబు, వయస్సు : 28 సం.లు, వృత్తి : గృహిణి, నివాసం : ఇ.నెం. 4-2-638/1, రాధాకృష్ణ నగర్, రోటరీనగర్ ఎదురుగా, ఖమ్మం టౌన్.

డి11) పర్సా వరలక్ష్మి, భర్త : లేటు వెంకట సీతారామారావు, వయస్సు: 48 సం.లు, వృత్తి : గృహిణి, నివాసం : ఇ.నెం. 29-1502/3/1జి, రోడ్ నెం.1, వెస్ట్ కాకతీయ నగర్, నేరేడ్‌పేట్, సికింద్రాబాద్.

డి12) పర్సా భార్గవ కృష్ణ, తండ్రి : లేటు వెంకట సీతారామారావు, వయస్సు : 24 సం.లు, వృత్తి : సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, నివాసం : ఇ.నెం. 29-1502/3/1జి, రోడ్‌నెం.1, వెస్ట్ కాకతీయనగర్, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్.

డి14) లక్కరాజు చక్రధర్‌రావు, తండ్రి : లేటు విశ్వేశ్వరరావు, వయస్సు : 59 సం.లు, వృత్తి : రిటైర్డ్ ఉద్యోగి, నివాసం : చెరువు మాధారం గ్రామం, నేలకొండపల్లి మం॥, ఖమ్మం జిల్లా.

డి17) లక్కరాజు అపర్ణ, భర్త: యశస్వి, వయస్సు : 26 సం.లు, వృత్తి : గృహిణి, నివాసం : చెరువుమాధరం గ్రా॥, నేలకొండపల్లి మం॥, ఖమ్మం జిల్లా.

డి22) పర్సా వెంకటశేషగిరిరావు, తండ్రి : లేటు సూర్యప్రకాశరావు, వయస్సు 43 సం.లు, వృత్తి : వ్యవసాయం, నివాసం : ఇ.నెం. 2-1-15/1 రోడ్ నెం.1బి, మమతనగర్ కాలనీ, నాగోల్ క్రాస్ రోడ్, దేవిడెంటల్ క్లినిక్ ప్రక్కన, నాగోల్, హైదరాబాద్.

పైన తెలిపిన ప్లైంటిఫ్, డిఫెండెంట్స్ నెం. డి7, డి11, డి12, డి14, డి17, డి22 అయిన మీపై మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు ముట్టనందున పైన తెలిపిన న్యాయస్థానం నందు దావా వేసినారు. ఇట్టి దావా దీ. 15-3- 2023న ఉ.గం. 10.30 ని॥లకు వాయిదా ఉన్నది. కావున ఆరోజున మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని పైన తెలిపిన న్యాయస్థానం నందు హాజరు కాగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్పు వెలువరించెదరు.

//కోర్టు వారి అనుమతితో//

కె.పి. సత్యనారాయణరావు

వి. రామచందర్‌రావు

న్యాయవాదులు, ఖమ్మం.

సెల్ : 9885411833

మండల సర్వసభ్య సమావేశం రసాభాస

నకిలీ డెత్ సర్టిఫికెట్ల సృష్టి...అక్రమ రిజిస్ట్రేషన్లపై నిలదీత

నవతెలంగాణ- ఖమ్మంరూరల్



ఖమ్మంరూరల్ మండల సర్వసభ్య సమావేశం జలగంగనగర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నిర్వహించారు. అన్ని శాఖలపై సమీక్ష నిర్వహించారు. నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులకు రైతుబంధు పథకం డబ్బులు రావడం లేదని ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పరిశీలిస్తున్నామని ఏవో వివరణ ఇచ్చారు. అన్నిశాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన నివేదికను చదివి వినిపించారు. ఇటీవల ఎంపీడీవో కార్యాలయానికి విద్యుత్తు కనెక్షన్ తొలగించిన విషయంపై ఎంపీడీవో అశోక్ కుమార్ విద్యుత్తు అధికారులపై ఆగ్రహించారు. విద్యుత్తుబిల్లులకు సంబంధించి చెక్కులు అందజేసినా ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అలాగే నవతెలంగాణ దినపత్రిలో వచ్చిన 'రెవెన్యూ అధికారి కొత్త దందా...నకిలీ డెత్ సర్టిఫికెట్ల సృష్టి' కథనంపై సీపీఐ(ఎం) ప్రజాప్రతి నిధులు నిలదీశారు. ఒక సర్టిఫికెట్ ఇవ్వాలంటే వందలసార్లు కార్యాలయం చుట్టూరా తిప్పుతారు, బతికి ఉన్న వారికి మరణ ధ్రువపత్రం మంజూరు చేసి భూముల రిజిస్ట్రేషన్ ఎలా చేశారని ఎంపీటీసీ సభ్యుడు సండ్ర ప్రసాద్ నిలదీశారు. దీనిపై డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ ఈ విషయంపై ఇప్పటికే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమ, జడ్పీటీసీ సభ్యుడు యండపల్లి వరప్రసాద్, డిప్యూటీ తహసీల్దారు కరుణశ్రీ, ఎంపీడీవో, ఎంపీవో శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, కొత్తగూడెం

ఒ.ఎస్. నెం. 05/2023

బిట్వీన్ :

అల్లకొండ కుసుమ కుమారి ...వాది

మరియు

1) కురునెల్లి శ్రీనివాస్

2) ఎవరికి సంబంధించితే వారికి .....ప్రతివాదులు

నోటీసు

పైన తెలిపిన వాది కీ.శే. లేటు నర్సయ్య గారి కూతురు అయి ఉన్నారు. కీ.శే. లేటు నర్సయ్య గారు మరణించినారు. వారికి వాది తప్ప ఇతర రక్త సంబంధీకులు ఎవరూ లేరు. కావున వాదిని కీ.శే. లేటు నర్సయ్య గారి చట్టబద్ధమైన వారసులుగా ప్రకటించమని డిక్లరేషన్ దావా వాయిదా దీ. 7-3-2023న ఉన్నది. ఇట్టి దావాపై ఎవరికైనా ఏమైనా అభ్యంతర, ఆక్షేపణలు ఉన్న యెడల దీ. 7-3-2023న ఉ.గం. 10.30 ని॥లకు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గాని పైన తెలిపిన కోర్టు వారి ముందు హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమందు తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//

తేళ్ళూరి వెంకటేశ్వరరావు

న్యాయవాది, ఖమ్మం.

సెల్ : 9704097155

ప్రకటన

మహారాజశ్రీ సత్తుపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టునందు

ఒ.ఎస్.నెం.366/2020

బిట్వీన్: -

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సత్తుపల్లి టౌన్ బ్రాంచ్ ...వాది

మరియు

కుంచమ్ సాయికుమార్ ...ప్రతివాది

టూ,

కుంచమ్ సాయికుమార్ తండ్రి వెంకటేశ్వర్లు, వృత్తి సివిల్ కాంట్రాక్టర్ ఆర్/ఓ, ఇంటినెం. 11-10-610/1, బురహాన్‌పురం, ఖమ్మం పట్టణం, ఖమ్మం మండలం, ఖమ్మం జిల్లా

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది పైన కారు లోను బాపతు బాకీ ఉన్నందున అట్టి బాకీ వసూలు నిమిత్తము రూ.1,92,273/- లకు దావాను దాఖలు చేసి ఉన్నారు. ప్రతివాది అయిన కుంచమ్ సాయికుమార్ అనువారికి ఎన్ని పర్యాయములు కోర్టు నోటీసులు పంపినను మీరు తీసుకొనక తప్పించుకొని తిరుగుతూ ఉన్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటనను జారీ చేయడమైనది. సదరు దావా వాయిదా ది.31-03-2023వ తేదీన ఉదయం 10:30 ని॥లకు మీరు స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని సదరు పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరై ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల తెలియజేయుగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము//

సత్తుపల్లి

02-03-2023 ఇట్లు

కొండపల్లి విజయకుమార్, అడ్వకేట్

సత్తుపల్లి, ఖమ్మం జిల్లా,

సెల్: 9346962044

ప్రకటన

మహారాజశ్రీ సత్తుపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టునందు

ఒ.ఎస్.నెం.100/2022

బిట్వీన్: -

దోసపాటి వెంకట రమేశ్ తండ్రి పెద సత్యనారాయణ, ఆర్/ఓ. కల్లూరు గ్రామం మండలం, ఖమ్మం జిల్లా, ...వాది

మరియు

నందిగామ వెంకటేశ్వరరావు తండ్రి రామయ్య, ఆర్/ఓ. కరాలపాడు గ్రామం, పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా, ... ప్రతివాది

టూ,

నందిగామ వెంకటేశ్వరరావు తండ్రి రామయ్య, ఆర్/ఓ. కరాలపాడు గ్రామం, పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది పైన ప్రాంశరీ నోటు ఆధారముగా రూ.2,79,040/-లకు దావాను దాఖలు చేసి ఉన్నారు. ప్రతివాది అయిన నందిగామ వెంకటేశ్వరరావు అనువారికి ఎన్ని పర్యాయములు కోర్టు నోటీసులు పంపినను మీరు తీసుకొనక తప్పించుకొని తిరుగుతూ ఉన్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటనను జారీ చేయడమైనది. సదరు దావా వాయిదా ది.31-03-2023వ తేదీన ఉదయం 10:30 ని॥లకు మీరు స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని సదరు పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరై ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల తెలియజేయగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము//

సత్తుపల్లి

02-03-2023 ఇట్లు

కొండపల్లి విజయకుమార్, అడ్వకేట్

సత్తుపల్లి, ఖమ్మం జిల్లా,

సెల్: 9346962044

ప్రకటన

మహారాజశ్రీ సత్తుపల్లి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టునందు

ఒ.ఎస్.నెం.99/2022

బిట్వీన్: -

దోసపాటి ఆంజనేయులు తండ్రి పెద సత్యనారాయణ, ఆర్/ఓ. కల్లూరు గ్రామం మండలం, ఖమ్మం జిల్లా, ...వాది

మరియు

నందిగామ వెంకటేశ్వరరావు తండ్రి రామయ్య, ఆర్/ఓ. కరాలపాడు గ్రామం, పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా, ... ప్రతివాది

టూ,

నందిగామ వెంకటేశ్వరరావు తండ్రి రామయ్య, ఆర్/ఓ. కరాలపాడు గ్రామం, పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది పైన ప్రాంశరీ నోటు ఆధారముగా రూ. 1,36,838/-లకు దావాను దాఖలు చేసిఉన్నారు. ప్రతివాది అయిన నందిగామ వెంకటేశ్వరరావు అనువారికి ఎన్ని పర్యాయములు కోర్టు నోటీసులు పంపినను మీరు తీసుకొనక తప్పించుకొని తిరుగుతూ ఉన్నందున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటనను జారీ చేయడమైనది. సదరు దావా వాయిదా ది.31-03-2023వ తేదీన ఉదయం 10:30 ని॥లకు మీరు స్వయముగా గాని, న్యాయవాది ద్వారా గాని సదరు పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరై ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల తెలియజేయగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము//

సత్తుపల్లి

02-03-2023 ఇట్లు

కొండపల్లి విజయకుమార్, అడ్వకేట్

సత్తుపల్లి, ఖమ్మం జిల్లా,

సెల్: 9346962044

www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 03 మార్చి 2023

ఐసీడీఎస్‌ను బలహీన పరుస్తున్న కేంద్రం







కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో 36 గంటల దీక్ష

- కదం తొక్కిన అంగన్వాడీలు, నినాదాలతో మారుమోగిన దీక్ష శిబిరం

నవతెలంగాణ-పాల్వంచ

కేంద్ర బడ్జెట్‌లో నిధులు కోత పెట్టి బీజేపీ ప్రభుత్వం ఐసీడీఎస్‌ను బలహీన పరిచేందుకు కుట్ర పండుతోందని, ఐసీడీఎస్ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతిఘటించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి పిలుపునిచ్చారు. ఐసీడీఎస్ పరిరక్షణ, అంగన్వాడి హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్త అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో 36 గంటల దీక్ష, ధర్నాను కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో ప్రారంభించారు. ఈ ధర్నాకు జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లు చీమల దండల కదిలి వచ్చారు. అంగన్వాడి నినాదాలతో కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్ దద్దరిల్లింది. గ్రాడ్యుటీ చట్టం అమలు చేయాలని, ఐసీడీఎస్ బడ్జెట్ పెంచాలని, ఐసీడీఎస్ రక్షించాలని, పేద పేదలకు పోషక ఆహారాన్ని నాణ్యంగా అందించాలని, సమస్యలు పరిష్కారం చేయటం కోసం సమ్మెపై సిద్ధమే అంటూ నినాదాలతో ధర్నా చౌకు దద్దరిల్లింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని దీక్ష ధర్నాను ప్రారంభించిన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.విజయలక్ష్మి అనంతరం మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేదలకు పోషక ఆహారాన్ని దూరం చేస్తుందని విమర్శించారు. నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్లో నిధులు కోత పెట్టి ఐసీడీఎస్‌ను ప్రైవేట్ సంస్థకు అప్పగించే చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రక్తహీనత, శిశు మరణాల రేటును పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్స్ పాత్ర కీలకమైందని అన్నారు. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంగన్వాడి సేవలను గుర్తించినా కానీ, మన కేంద్రాలను కేంద్ర ప్రభుత్వ మాత్రం మన శ్రమను గుర్తించడం లేదని విమర్శించారు. అంగన్వాడీల శ్రమదోపిడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని పోరాటాల ద్వారా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించటం ద్వారా మాత్రమే ఐసీడీఎస్ రక్షణ నిలుస్తుందని అన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని నూతన విద్యా విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. తేరోగ్య లక్ష్మి మెనూ చార్జీలు పెంచాలని మే నెల మొత్తం అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీల పోరాటానికి అండగా ఉంటాం : ప్రజాపంథా జిల్లా కార్యదిర్శి రంగయ్య

ఐసీడీఎస్ ద్వారానే పేదలకు పోషకాహారం అందుతుంది. ఐసీడీఎస్‌ను రక్షించుకోవడం కోసం అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాటాలకు అండగా ఉంటాం. కలెక్టరేట్ ధర్నా వద్దకు వారి నాయకులతో వచ్చి మద్దతు తెలిపారు. కనీస వేతనాలు పెంచడంతోపాటు అంగన్వాడీల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి : ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం. జ్యోతి

మహిళలు తల్లులు పిల్లల కోసం శ్రమ చేస్తున్న అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. మహిళా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న పాలకులకు తగిన బుద్ధి చెప్పాలి. అనేక రంగాల పోరాటాలకు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చేస్తున్న పోరాటాలు పూర్తిగా అండగా ఉంటాం.

ఈ ధర్నా కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఈసం వెంకటమ్మ అధ్యక్షత వహించగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు కే.బ్రహ్మాచారి, ఏజే.రమేష్, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి జి.పద్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు కే.సత్య డి.వీరన్న, పిట్టల అర్జున్, శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్, పాయం రాధాకుమారి, యు.నరసింహ రావు, అంగన్వాడీ యూనియన్ ఆఫీస్ బెరర్ విజయశీల, వెంకటరమణ, పద్మ కృష్ణవేణి, చుక్కమ్మ, మాధవి, రాధ, మరియ, వీరభద్రమ్మ, సూరమ్మ అంజమ్మ, సావిత్రి, హేమలత, కళ్యాణి, పుల్లమ్మ, సారమ్మ తదితరులతో పాటు నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

196.7 కేజీల గంజాయి పట్టివేత

- విలువ రూ.39.లక్షలు
- ఐదుగురి పై కేసు నమోదు, వాహనం సీజ్



నవతెలంగాణ-బూర్గంపాడు

మండలంలోని సారపాకలో బూర్గంపాడు పోలీసులు 196.7 కేజీల గంజాయిని చాకచక్యంగా పట్టుకున్నారు. పట్టుబడిన గంజాయి రూ.39 లక్షల 34 వేల విలువ ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఐదుగురి పై కేసు నమోదు చేసి, గంజాయిని తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను పాల్వంచ సీఐ ఎం.నాగరాజు పాత్రికేయులకు వివరించారు. బూర్గంపాడు మండల పరిదిలోని సారపాకలో ఎస్ఐ పి.సంతోష్ గురువారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో భద్రాచలం నుంచి పాల్వంచ వైపునకు వెళ్తున్న ఐషర్ వ్యాన్ పోలీసులను చూసి ఆపకుండా వెళ్తుండగా వెంబ డించిన పోలీసులు బీపీఎల్ స్కూల్ దగ్గర పట్టుకున్నారు. వ్యాన్‌ను తనిఖీ చేయగా ఒక ప్రత్యేక డబ్బా ఏర్పాటు చేసుకుని దానిలో పది బస్తాలలో ఈ గంజాయిని పోలీసులు గుర్తించారు. పట్టుబడిన వ్యక్తులు మహరాష్ట్రలోని చాలిస్ గాన్ ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ ఫారూఖ్ అల్తాఫ్ షేక్, దూలే ప్రాంతానికి చెందిన క్లీనర్ షేక్ ఖలీల్‌గా పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో వారిని విచారించగా అరకు ప్రాంతం నుంచి గంజాయి రవాణా చేస్తున్నట్లు అంగీకరించారు. ఆజాద్ అనే వ్యక్తి అరుకు పారెస్ట్‌లో గురు అనే వ్యక్తి నుండి గంజాయి తీసుకుని నాందేడ్కు తరలిస్తే రూ.10వేలు చెల్లిస్తానని తెలపడంతో గంజాయి రవాణాకు పాల్పడినట్లు నిందితుల ద్వారా తెలుసుకున్నారు. వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి నలుగురు నిందితులతో పాటు లారీ యాజమాని సయ్యద్ ఖదీర్ పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఆజాద్, గురు, ఖదీర్ అనే వ్యక్తులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ పి.సంతోష్, అదనపు ఎస్ఐ భూక్యా శీను పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-సుజాతనగర్

మండల పరిధిలోని వేపలగడ్డ గ్రామంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ సందర్శించి మాట్లాడుతూ కంటి పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చేవారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బందితోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మేలైన పశు యాజమాన్య పద్ధతులు పాటించాలి

- జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత



నవతెలంగాణ-బూర్గంపాడు

మేలైన పశు యాజమాన్య పద్ధతులను పాటించాలని జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. ఐటీసీ సహకారంతో బైపు సంస్థ ఆధ్వర్యంలో మోరంపల్లి బంజర్ గ్రామంలో గురువారం మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పశువులకు కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన 50 మేలు జాతి దూడలు గేదలు, ఆవులను ప్రదర్శించి పాడి పోషణ కృత్రిమ గర్భధారం ద్వారా కలిగే లాభాలు మేలైన పశు యాజమాన్య పద్ధతులు పశుగ్రాసాల పెంపకం వ్యాక్సినేషన్ పై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ పశువులకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు వేయించడం ద్వారా పాడి రైతుల ఇంటి వద్దనే మేలు జాతి దూడలు, అధిక పాల ఉత్పత్తి పొందవచ్చునని ఆమె తెలిపారు. అనంతరం ఐటిసి ప్రోగ్రాం అధికారి సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఐటీసీ బంగారు భవిష్యత్తు ద్వారా చేస్తున్న కార్యక్రమాలను పాడి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మోరం పల్లి బంజర సర్పంచ్ భూక్య దివ్యశ్రీ, బైప్ సంస్థ ప్రతినిధి హేమంత్, సైదయ్య, వెంకట్రామి రెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

పేదల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం : విప్ రేగా

నవతెలంగాణ-మణుగూరు

కేంద్ర ప్రభుత్వం పేదల నడ్డి విరుస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం గృహ అవసరాల సిలిండర్ ధరను రూ.50, కమర్షియల్ సిలిండర్ ధరను రూ.350 భారీగా పెంచి సామాన్యుడు నడ్డి విరుస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం రాకముందు రూ.400 ఉన్న సిలిండర్ ధర నేడు రూ.1200లకు చేరిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రజల కష్టాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే మాదిరిగా కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ రెండు రోజులపాటు పార్టీ శ్రేణులు అందరూ జిల్లా వ్యాప్తంగా 5 నియోజకవర్గాలు వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, సర్పంచులు, మండల అధ్యక్షులు, చైర్మన్‌లు, ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘం నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, సోషల్ మీడియా సభ్యులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు హాజరుకావాలని ఆయన కోరారు.



పత్రికాప్రకటన నోటీసు
మహారాజశ్రీ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ మొబైల్ కోర్టు, భద్రాచలం.
ఒ.యస్. నెం. 148/2022

బిట్వీన్ :
శ్రీ పమిడిగంటం వెంకటరమణ హరిదాస నిత్య అన్నదాన సత్రం, అంబాసత్రం, భద్రాచలం మేనేజర్
.........పిటీషనర్
మరియు
శ్రీ ఈసం సారయ్య, తండ్రి : నరసయ్య, పోలీస్ కానిస్టేబుల్, అనిశెట్టిపల్లి గ్రామం, మెయిన్ రోడ్, అనిశెట్టిపల్లి గ్రామం, లక్ష్మీదేవిపల్లి మం॥, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
........ప్రతివాది

ఇందుమూలముగా ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా, మీరు పిటీషనర్‌కు దాతలు ఇచ్చిన పట్టా భూమిని దురాక్రమణ చేయుటకు ప్రయత్నించుచున్నందున మీపై భద్రాచలం మొబైల్ కోర్టు నందు దావా వేసియున్నారు. అట్టి దావా సమన్లు అందుకోవటం లేదు. కావున హనరుబుల్ కోర్టు వారు మీకు నోటీసు విషయం తెలియచేయుటకు గాను, పిటీషనర్‌కు ది. 25.2.2022 నాడు పత్రికా నోటీసు ఇచ్చుటకు అనుమతి ఇచ్చి నందు వలన మీకు పత్రికా నోటీసు ద్వారా ది. **18-3-2023** నాడు వాయిదా ఉన్నదని మీరు భద్రాచలం మొబైల్ కోర్టు వారు నిర్వహించు క్యాంపు కోర్టు, ఆర్‌డిఓ ఆఫీస్, కొత్తగూడెం నందు మధ్యాహ్నం **2.00** గంటలకు హాజరు కావలసిందిగా ఈ నోటీసు ద్వారా తెలియపర్చుచున్నాము. మీరు హాజరు కాని యెడల కోర్టు నిర్ణయం తీసుకోగలరని తెల్పుచున్నాము.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
ఎం. గణపతిరావు
ఎం. రవితేజ,
న్యాయవాదులు, కొత్తగూడెం.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

గ్రామంలో పర్యటించిన మండల అధికారుల బృందం

- అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు తయారు



నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలంలోని కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలోని వలస గొత్తికోయ గిరిజన గ్రామమైన మానగట్టు గ్రామంలో మండల అధికారుల బృందం గురువారం పర్యటించింది. కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారికి కావాలలసిన కనీస సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలో విద్యుత్ ఏర్పాటు, రహదారి సౌకర్యం, అంగన్వాడీ భవన నిర్మాణం, ఉపాధిహామీ పనుల ద్వారా చెరువు నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరారు. విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం 16 లక్షలు, రహదారి 3.3 కిమీటర్లకు 1 కోటి 10 లక్షలు, గ్రామంలో మూడు మంచినీటి బోర్లు ఏర్పాటుకు 1 లక్షా 44 వేల దీంతో పాటు ప్రాదమిక పాఠశాలకు కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, నూతన అంగన్వాడీ భవన నిర్మాణం ప్రహరీగోడల నిర్మాణం కోసం అంచనా వ్యయంతో ప్రతిపాదనలు కలెక్టర్‌కు పంపించనున్నట్లు ఎంపిడిఓ యం.చంద్రమౌళి తెలిపారు. వీటితో పాటు పాఠశాల ఆవరణలో గ్రామీణ క్రీడా ప్రాంగణం, అంగన్వాడీ కేంద్రంలో చదువుకునే చిన్న పిల్లల కోసం గ్రామపంచాయతీ నిధులతో రేకుల షెడ్ ఏర్పాటు, ప్రతి నెల మొదటి వారంలో హెల్త్ క్యాంపు, సోలార్ లైట్లు కోసం బ్యాటరీలు ఏర్పాటు, అర్హులైన వారికి అసరా ఫించన్లు మంజూరు వంటి చర్యలు తీసుకోనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసు లక్ష్మీ, ఎంపీఓ ముత్యాలరావు, పర్ణశాల వైద్యాధికారి రేణుకారెడ్డి, సీడీపీఓ సులోమి, పంచాయతీరాజ్ ఏఈ శ్రీరామ్, నీటిపారుదల శాఖ ఏఈ రాజ్ సుహాస్, విద్యుత్ శాఖ ఏఈ మోహన్‌రెడ్డి, ఎంఆర్‌పి ఏజె ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి కాదు ఇష్టంతో చదవండి

- ఎంపీపీ శ్రీరామమూర్తి



నవతెలంగాణ-అశ్వారావుపేట

విద్యార్థులు ఎవరైనా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి అన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎ.సాగర్ అధ్యక్షతన నిర్వహించిన కళాశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో విద్యకు అత్యధిక నిధులు కేటాయిస్తుందని అన్నారు. అశ్వారావుపేటలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రయత్నిస్తున్నారని, తప్పకుండా అతి త్వరలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తారని తెలిపారు. అదే విధంగా కళాశాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. కళాశాలలో మరమ్మత్తులకు గురైన ఆర్ఓ వాటర్ ప్లాంట్ పునరుద్ధరణకు రూ.5 వేలు నగదును ప్రిన్సిపాల్ సాగర్‌కు అందజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులను కళాశాల సిబ్బంది శాలువాలతో సన్మానించారు. స్థానిక భూస్వామి దామెర కుమార మహిపాల్ (కన్న నాయన) కళాశాలకు విరాళంగా డిపాజిట్‌గా అందజేసిన రూ.2 లక్షల నగదుతో వచ్చే వడ్డీతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక పారితోషికాన్ని 9 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15 వందల చొప్పున నగదును అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు మందపాటి రాజమోహన్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు, అశ్వారావుపేట పాలక వర్గం సభ్యులు యం.ఎస్ ప్రకాష్ రావు, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ శీమకుర్తి సుబ్బారావు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహరావు, పత్తేపరపు రాంబాబు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

- జాయింట్ యాక్షన్ కమిటీ
- కేటీపీఎస్ కాంప్లెక్స్‌లో 6వ రోజు విద్యుత్ ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-పాల్వంచ

జెన్కో యజమాన్యం సమస్యల పరిష్కారానికి స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు హెచ్చరించారు. తెలంగాణ విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు పిఆర్సి 2022, 1999, 2004 బ్యాచ్ ఉద్యోగులకు ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్ సౌకర్యం ఇతర ఆర్టిజన్ సమస్యలు పరిష్కారం కోరుతూ తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనలతో భాగంగా గురువారం 6వ రోజు కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కాంప్లెక్స్‌లో ఏడవ, ఐదు, ఆరవ దశలో నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సర కాలం గడుస్తున్నప్పటికీ యాజమాన్యం ఇంకా పిఆర్సిని తేల్చడం లేదని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ ఏడవ దశ చీఫ్ ఇంజనీరింగ్ వెంకటేశ్వరరావు, జేఏసీ నాయకులు మంగీలాల్, సుధీర్, మజీద్, మహేష్, సీతారామరెడ్డి, రాధాకృష్ణ, నరసింహారావు, నాగేశ్వరరావు, రవీందర్, కోటేశ్వరరావు, ప్రభాకర్ రావు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు : విద్యుత్ ఉద్యోగుల దశల వారి ఆందోళనలు కొనసాగుతున్నాయని గురువారం బీటీపీఎస్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన ధర్నా నిర్వహించామని, జేఏసీ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. 6వ రోజు సమ్మెలో భాగంగా జరిగిన కార్యక్రమాలు పాల్గొని మాట్లాడుతూ పిఆర్సి అమలు చేయాలని, విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న దశల వారి ఆందోళనలు కొనసాగుతాయని అన్నారు. విద్యుత్ ఉద్యోగులకు పిఆర్సి ప్రకటించాలని ఈ ఆందోళన కార్యక్రమంలో భాగంగా శుక్ర, శనివారాల్లో కూడా ధర్నాలు ఉంటాయని వివరించాడు. ఆందోళనలను మరింత విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వి.ప్రసాద్, రవి ప్రసాద్, బి.సత్యనారాయణ, కె.ప్రేమ్ కుమార్, వీరస్వామి, అసోసియేషన్ నాయకులు రాజబాబు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ జిల్లా కలెక్టర్ భద్రాద్రి కొత్తగూడెం వారి కోర్టులో
ఒ.యస్. నెం. 147/2022

బిట్వీన్ :
తేజావత్ రమేష్ ....వాది
మరియు
తేజావత్ సుందర్
భూక్య కైక ....ప్రతివాదులు
టు,
1) తేజావత్ సుందర్, తండ్రి : లేటు బాలు, వయస్సు : 48 సం.లు, ప్రభుత్వ హాస్టల్
2) భూక్య కైక, భర్త : బిక్కు, 37 సం.లు, కూలీ, ఇద్దరి నివాసం : నివాసం : వివార్ అంజనేయస్వామి గుడి, నాగారం కాలనీ, నాగారం గ్రామం, పాల్వంచ మం", భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

మీకు ఇరువురు పై ఉదహరించిన కేసులో కోర్టు నోటీసులు ముట్టిన హాజరు కాలేదు. కావున కోర్టు వారు పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసు ఇవ్వదమైనది. కావున మీ వాయిదా ది. 4-3-2023న వాయిదాకు పైన తెలిపిన కోర్టులో హాజరు కాగలరు. అట్లు మీరు హాజరు కాని పక్షాన మీ పరోక్షమున తీర్మానం జరుగును.

//కోర్టు వారి ఆదేశాల మేరకు//
కొత్తగూడెం **లక్కినేని సత్యనారాయణ**
ది.28-2-2023 **దాసరి కార్తిక్**
అడ్వకేట్స్, కొత్తగూడెం,
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
సెల్ : 9494316483

డబ్బులు ఇప్పించండి మహాప్రభో...?!

- పంచాయతీ కార్యాలయం ఎదుట నర్సరీ యజమాని దంపతుల నిరసన



నవతెలంగాణ-బూర్గంపాడు

మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామంలో భద్రాద్రి నర్సరీ నిర్వహిస్తున్న యజమాని నారపరెడ్డి దంపతులు తమకు చెల్లించాల్సిన డబ్బులు ఇవ్వటం లేదని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం ఈ మేరకు దయచేసి నా డబ్బులు నాకు ఇవ్వండి.. అంటూ ఈ దంపతులు ఆయా పంచాయతీ కార్యాలయాల ఆఫీసుల ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నారపరెడ్డి మాట్లాడుతూ లక్ష్మీపురం, నకిరిపేట, ముసలమడుగు, అంజనాపురం, ఇరవెండి, ఉప్పుసాక పంచాయతీల సర్పంచులు, సెక్రటరీలు పంచాయతీలో వేసేందుకు సంవత్సరం క్రితం మొక్కలు తీసుకున్నారని ఆయన అన్నారు. మొక్కలు తీసుకునే టప్పుడు నెల రోజుల్లో మీ అకౌంట్లో డబ్బులు వేస్తామని చెప్పారని ఆయన పేర్కొన్నారు. మొక్కలు తీసుకొని వెళ్లారని, ఎప్పుడు అడిగినా రేపు ఇస్తాం అనే సమాధానం చెబుతున్నారని, కొంతమంది సర్పంచ్లు, సెక్రటరీలు ఫోన్లు కూడా ఎత్తటం మానేశారని ఆయన అన్నారు. ఆరు పంచాయతీల నుంచి రూ.4 లక్షల 30 వేలు తానకు రావాలని, అదేవిధంగా కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా వేరే పంచాయతీలకు కూడా మొక్కలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రూ.22 లక్షల రావాలని, ఏ పంచాయతీ వాళ్ళు కూడా సంవత్సరం నుంచి డబ్బులు ఇవ్వడం లేదని, 22 లక్షలు 1.50 వడ్డీకి తెచ్చి మొక్కలు తీసుకున్న వద్ద జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దీంతో నెలకి రూ.35,000 వడ్డీలే కట్టడం జరుగుతుందని, సర్పంచ్‌లు, కార్యదర్శులు ఎవరూ స్పందించడం లేదని ఆయన అన్నారు. ఇకనైనా తమకు చెల్లించాల్సిన డబ్బులను జిల్లా ఉన్నత అధికారులు స్పందించి చెల్లించాలని ఆయన పేర్కొన్నారు.



రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ గుండాల దాడి అమానుషం

ఎమ్మెల్యే పొదెం వీరయ్య

నవతెలంగాణ-బూర్గంపాడు

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ పార్టీ గుండాలు దాడి చేయడం అమానుషమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. గురువారం మండలంలోని సారపాకలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ క్రమంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండాలుగా వ్యవహరించటం తగదని ఆయన పేర్కొన్నారు. దాడికి, ప్రతిదాడి చేయడం కంటే ప్రజాస్వామ్య విలువలే మాకు ప్రాధాన్యమని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా ఆయా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. జరిగిన సంఘటనపై స్థానిక ఎమ్మెల్యే, నాయకులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు తాళ్ళూరి చక్రవర్తి, బట్టా విజయ్ గాంధీ, ఐఎన్టీయూసీ రాష్ట్ర విభాగ నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, కణితి కృష్ణ, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటనారాయణ, మాజీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, వాసుదేవ రావు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ ఇండ్లు మంజూరు చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా



నవతెలంగాణ-కొత్తగూడెం

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా డిమాండ్ చేశారు. స్థానిక శేషగిరిభవన్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ పరిధిలో సుమారు ఆరు వేల మంది ఇండ్లు లేని పేదలు ఉన్నారని, పలుమాలర్లు పేదల నుంచి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు స్క్రీనింగ్ పేరుతో దరఖాస్తులను బుట్టదాఖలు చేశారని ఆరోపించారు. ఇండ్ల నిర్మాణం పూర్తికాన్నప్పటికీ హడావుడిగా సర్వేలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. కేవలం 684 మందిని మాత్రమే లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేసిన మిగిలిన అర్హులను నిరాశకు గురిచేశారన్నారు.

అనుదినం...జనస్వరం
www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 03 మార్చి 2023
8

సీఎం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశంలోనే నెంబర్ వన్

- లాటరీ ద్వారా 700 మంది డబుల్ ఇండ్ల లబ్దిదారులు ఎంపిక
- పేదలందరికీ ఇండ్లు ఇవ్వడమే లక్ష్యం : ఎమ్మెల్యే వనమా



నవతెలంగాణ-కొత్తగూడెం

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నాయని, కొత్తగూడెంలో నిర్మించిన 700 డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేసి వారికి అందజేస్తామని, పేదలందరికీ ఇండ్లు ఇవ్వడమే లక్ష్యం కృషి చేస్తానని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కొత్తగూడెం క్లబ్‌లో కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల నుండి సుమారు 700 మంది డబల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులను లాటరీ తీసి, లబ్దిదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని చెప్పారు. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు అమల్లో వెనుకబడి ఉందని విమర్శించారు. నా తుది శ్వాస వరకు పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. కొత్తగూడెం తహసీల్దార్‌కు సుమారు 5686 మంది దరఖాస్తులు చేసుకున్నారని, అందులో 1475 మందిని ప్రాధిమికంగా ఎంపిక చేశామని, వార్డుకు 19 మంది చొప్పున డ్రా పద్ధతిలో ఎంపిక చేసి, వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేస్తామని చెప్పారు. పట్టణంలో 376 జీవో, 76 జీవో ద్వారా ఇండ్ల క్రమబద్ధీ కరణ పట్టాల పంపిణీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కొత్తగూడెం ఎమ్మార్వో రామకృష్ణ, కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్, 36 వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి చేయాలి

- సీఅండ్ ఎండీ ఎన్.శ్రీధర్

నవతెలంగాణ-మణుగూరు

రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎం.డి.ఎస్.శ్రీధర్ ఆదేశించారు. గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్లో ఆయన సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లు, అన్ని ఏరియాల జి.ఎంలతో ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న నాలుగు నెలల్లో 2.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నారు. ప్రతీ రోజూ 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలన్నారు. సింగరేణితో ఇంధన ఒప్పందం గల అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలు వేసవి ప్రవేశించిన నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తిని పెంచుతున్నాయని, దీనికి అనుగుణంగా బొగ్గుకు డిమాండ్ రోజురోజుకు పెరుగుతుందన్నారు. ఏరియాల్లో పెండింగ్లో ఉన్న భూసేకరణ, పునరావాస పనులు మరింత వేగవంతం చేయాలని, ఏరియాల యాజమాన్యాల వారు సంబంధిత జిల్లా కలెక్టర్లతో అటవీశాఖ వారితో సంప్రదిస్తూ పనులు పూర్తి చేయాలన్నారు. ఏరియాల వారీగా ఉత్పత్తి లక్ష్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎన్. బలరామ్ ఫైనాన్స్ అండ్ పర్సనల్, డైరెక్టర్ ఈఅండ్ ఎం.డి.సత్యనారాయణ రావు, ఎన్.వి.కె.శ్రీనివాస్ ఆపరేషన్స్, శ్రీ జి.వెంకటేశ్వర్ రెడ్డి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్, అడ్వైజర్లు డి.ఎస్.ప్రసాద్ (మైనింగ్), సురేంద్ర పాండే ఫారెస్ట్రీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె.ఆల్విన్, జీఎం కో ఆర్డినేషన్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, కొత్తగూడెం కార్పొరేట్ నుంచి వివిధ విభాగాల జి.ఎంలు తదితరులు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్ట్ ఫోరమ్ భద్రాద్రి జిల్లా కమిటీ ఎన్నిక

- జిల్లా అధ్యక్షునిగా కాకటి బాబు

నవతెలంగాణ-కొత్తగూడెం

దళిత జర్నలిస్ట్ ఫోరమ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్ గురువారం ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షులు కాకటి బాబు, ఉపాధ్యక్షుడు కనుకు రమేష్, ప్రధాన కార్యదర్శి శ్యామ్‌ను నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలో దళిత జర్నలిస్టులను ఏకతాటిపైకి తేవడానికి కృషి చేయాలని కోరారు. నూతన బాధ్యతలు చేపట్టిన కాకటి బాబు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి జిల్లా భాద్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. దళిత జర్నలిస్టులు అనేక ప్రాంతాల్లో వివక్షకు గురవుతున్నారని, దళిత జర్నలిస్టులకు ఎక్కడ అన్యాయం జరిగినా వారి పక్షాన దళిత జర్నలిస్ట్ ఫోరమ్ అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు.




ఇఫ్టూ ద్వితీయ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మణుగూరు

ఐఎఫ్‌టీయూ తెలంగాణ ద్వితీయ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ ఆవిష్కరించారు. గురువారం కూనవరం గేట్ సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 2, 3 తేదీలలో కొత్తగూడెంలో జరగనున్న ఈ మహాసభల ఆహ్వాన సంఘం ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారన్నారు. కార్మికుల హక్కుల హక్కుల సాధనకై ఐఎఫ్‌టీయు అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. ఈ మహాసభలకు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాస్, ఆరెల్లి కృష్ణ, జే.సీతారామయ్య, విశ్వనాథం, ఎండి రాసుద్దీన్ పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో కె.రవికుమార్, కే.గురుమూర్తి, జి.నాగేశ్వరరావు, వి.శంకర్, కే.వెంకటనారాయణ,రామకృష్ణ, బ్రైసన్, జి.సాయి కుమార్, ఎం.రవికుమార్, ఎం.వెంకటేశ్వర్లు, వినయ్ కుమార్, ఎం.సమ్మయ్య నాగరాజు, జి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ



నవతెలంగాణ-సుజాతనగర్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో 'హత్ సే హత్ జోడో అభియాన్" కరపత్రాలు, నూతన సంవత్సర క్యాలెండర్‌లు గడప గడపకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గరిపేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ టీపీసీసీ ఉపాధ్యక్షులు కోట్ల నాగేశ్వరరావు ఆదేశానుసారం కరపత్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జెబి.శౌరి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ మోతుకూరి ధర్మారావు, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వీరాపురం రామలక్ష్మణ్ రావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీరా సురేష్ నాయక్, భీరెల్లీ వీరభద్రం, సంగు యాలాద్రి, మనోజ్ నాయక్, మాన్ సింగ్, సంతోష్, మనోజ్ చిట్టి బాబు, జల్లారపు సాయి చందు, బొడా మాన్ సింగ్, బొమ్మన బోయిన సైదులు, మనోజ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీమా పథకాలు ఖాతాదారులకు రక్షణ

నవతెలంగాణ-చంద్రుగొండ

మండలం స్థానిక నాగార్జున గ్రామీణ బ్యాంక్ నందు భీమా చెక్కును నామినీకి సీనియర్ మేనేజర్ భాను ప్రసాద్‌తో కలిసి మేనేజర్ రవికుమార్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రావికంపాడు గ్రామానికి చెందిన ఆనంగి కళమ్మ గత సంవత్సరం స్థానిక బ్యాంక్ మిత్ర కోదుమూరు పుష్పాంజలి వద్ద రూ.436తో ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన పథకంలో భీమా చేయించుకుంది, ఆమె గత మూడు నెలల క్రితం ఆమె మరణించింది. ఇట్టి బీమాకు సంబంధించిన రూ.2 లక్షల చెక్కును నామిని అరవింద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ త్రినాథ్, శ్రీలక్ష్మి షాన్వాజ్, కావ్య, సత్యనారాయణ, కోదుమూరి తిరుమలరావు, ఖాతాదారులు ఇనుముల రహీం, కుసాల లక్ష్మీపతి, రామారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

లంక మల్లారంలో మంచినీటి సమస్య పరిష్కరించాలి



నవతెలంగాణ-మణుగూరు

లంక మల్లారం పంచాయతీలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ కార్యదర్శి కొడిశాల రాములు డిమాండ్ చేశారు. గురువారం బ్రహ్మంగారి గుట్ట (లంక మల్లారం) గ్రామంలో మంచినీటి సమస్యపై ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత ఆరు రోజులుగా మంచినీరు రాక ప్రజలు అవస్థ పడుతున్నారన్నారు. బోరు బావులు తదితర మంచినీటి సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నరన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మంచి నీటిసమస్య లేదని సభ్యులు తెలిపారని, కానీ దానికి విరుద్ధంగా గ్రామాలలో తీవ్ర మంచినీటి సమస్య ఉన్నదన్నారు. మండలంలో 14 గ్రామపంచాయతీలో మంచినీటి సమస్య ఉన్నదని అధికారులు స్పందించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సభ్యులు టీవీ ప్రసాద్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభల ద్వారా ఎంపిక చేయాలి

అర్హత కలిగిన లబ్దిదారులకు ఇండ్లు అందజేయాలి

- సీపీఐ(ఎం) కొత్తగూడెం టౌన్ కమిటీ డిమాండ్
- న్యాయం జరిగేలా చూడాలని ఆందోళన, పోలీసుల తోపులాట, అరెస్ట్
- ఇండ్లు పూర్తి కాకుండానే లబ్దిదారుల ఎంపిక ఎలా చేస్తారు..?





నవతెలంగాణ-కొత్తగూడెం

మున్సిపల్ వార్డు సభలు నిర్వహించకుండా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తారని, అథారిటీ కమిటీలు వేయకుండా, వార్డుల వారీగా అర్హులైన లబ్దిదారులను ఎలా గుర్తించారని సీపీఐ(ఎం) కొత్తగూడెం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు ప్రశ్నించారు. గురువారం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని 36 వార్డులకు చెందిన అబ్దిదారులనుఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఇది సరైన పద్ధతి కాదని, వార్డు సభలు నిర్వహించాలని, లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నినాదాలు చేస్తు సభ వేదిక వద్ద ప్లకార్డులు ధరించి నినాదాలు చేస్తు ఆందోళన చేశారు. ఎమ్మెల్యే ఏకపక్షంగా తమ వర్గీయులకే డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపుచేశారని ఆరోపించారు. అర్హులైన పేద లందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపిక, లాటరీ విధానం ఓ బూటకమని మండి పడ్డారు. పాత కొత్తగూడెంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి కాకుండానే ఎలా లబ్దిదారుల ఎంపిక చేస్తారని, ఈ ప్రక్రియను నిలిపి వేయాలని నినాదాలు చేశారు. ఆందోళన కారులను పోలీ సులు అడ్డుకున్నారు. కొద్ది సేపు ఆందోళన కారులకు, పోలీసులకు మధ్య వాగ్వి వాదం, తోపులాట చోటుచేసు కుంది. బలవంతంగా ఆందోళన కారులను పోలీసులు సభ స్థలం నుండి ఈడ్చుకు వెళ్లారు. అదుపులోకి తీసుకుని వాహనాల్లో పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కొత్తగూడెం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రవే ఎష్, ఐద్వా టౌన్ కార్యదర్శి లక్ష్మీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శికి బుర్ర వీర భద్రం, కొత్తగూడెం డివిజ న్ కార్యదర్శి నవీన్, పట్టణ కార్యదర్శి నాగకృష్ణ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే, అధికారులను నిలదీసిన సీపీఐ(ఎం)

పాల్వంచ : డబుల్ బెడ్ రూంల నిర్మాణమే పూర్తి కాకుండా, సమగ్ర సర్వే జరపకుండా లబ్దిదారుల ఎంపిక ఎలా చేస్తారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే.రమేష్, పట్టణ కార్యదర్శి రవికుమార్, పట్టణ కమిటీ సభ్యులు తులసి రామ్ ఎమ్మెల్యే, తహసీల్దార్, అధికారులను నిలదీశారు. పాల్వంచలోని పాత ఆర్డిఓ కార్యాలయంలో డ్రా పద్ధతి ద్వారా డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల ఎంపిక కార్యక్రమం వెంటనే నిలిపివేయాలని నిరసన తెలియజేశారు. తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తపరిచారు. వార్డుల వారీగా లబ్దిదారుల లిస్ట్ ప్రకటించి స్థానికంగానే లాటరీ తీయాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకొని బలవంతంగా వారిని అడ్డుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. నాయకుల అక్రమ అరెస్టలను నిరసిస్తూ, నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పేదలు ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ పట్టణ కమిటీ సభ్యులు వాణి, రహీమ్, క్రాంతి, నాయకులు మాధవి, రెహమాన్ తదితరులు నాయకత్వం వహించారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు 'తాళ్లూరి' 50 బెంచీలు వితరణ

నవతెలంగాణ-భద్రాచలం

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తాళ్లూరి భారతీదేవి జ్ఞాపకార్థం తాళ్లూరి పంచాక్షరయ్య, తాళ్లూరి జయ శేఖర్ (మాజీ తానా అధ్యక్షులు) 50 సిమెంట్ బెంచీలను బహూకరించారు. ఈ సందర్భంగా తాళ్లూరి పంచాక్షరయ్య, రిటైర్డ్ ప్రిన్సిపాల్ తిప్పని సిద్దులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్ వేముల కామేశ్వరరావు, ప్రముఖులు అడుసుమిల్లి జగదీష్, చిగురుమల శ్రీనివాస్, చావ లక్ష్మీనారాయణ, పల్లంటి దేశప్ప, కళాశాల అధ్యాపకులు శ్యాంప్రసాద్ రెడ్డి, వీరన్న, జాయి కిరణ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు మన బడి పనుల్లో నాణ్యతను పాటించాలి

- కలెక్టర్ అనుదీప్
- పనులను వేగవంతం చేయాలని ఇంజనీర్లకు ఆదేశం
- పనులపై ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలి





నవతెలంగాణ-పాల్వంచ

మన ఊరు మనబడి పనుల్లో సగం సగం పనులు చేస్తే సహించేది లేదని నాణ్యత పాటించాలని కలెక్టర్ అనుదీప్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్లో మన ఊరు మనబడి కార్యక్రమాలపై విద్య ఇరిగేషన్ టీఎస్‌డబ్ల్యూ ఐడీసీ రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో ఎంపిక చేసిన మన ఊరు మనబడి ద్వారా 87 పాఠశాలలో 415 పనులు చేపట్టామని, 20034 పనులు పూర్తికాగా, 145 పనులు పురోగతిలో ఉన్నాయని, 36 పనులు ప్రారంభించాల్సి ఉన్నట్లు చెప్పారు. మార్చి 25వ తేదీ నాటికి పూర్తి చేయాలని చెప్పారు. 20 రోజులు అత్యంత ప్రధానమని జరుగుతున్న పనులపై ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు ధృవీకరణ చేస్తేనే బిల్లులు మంజూరు చేస్తామని తెలిపారు. నిధులు చెల్లింపు ప్రక్రియ వేగంగా చేస్తున్నామని, ఇలాంటి జాప్యం లేదని, పనులు వేగవంతం చేయాల్సిన బాధ్యత ఇంజనీరింగ్ అధికారుల దేనిని ఆయనే స్పష్టం చేశారు. పచ్చదనం ఏర్పాటుతో పాఠశాలలు బ్రహ్మాండంగా తయారు కావాలని సూచించారు. పరమతులకు ముందు తదుపరి ఫోటోలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. సివిల్ పనులు పూర్తయి, రంగులు వేయడానికి సిద్ధంగా ఉన్న 34 పాఠశాలల్లో తక్షణమే రంగులు వేయాలని, మెగా ఇంజనీరింగ్ కంపెనీ అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం చేసే కాంట్రాక్టర్లకు నోటీసు జారీ చేయాలని, భవిష్యత్తులో ఎలాంటి పనులు చేపట్టకుండా బ్లాక్లిస్టులో పెట్టేందుకు ఆస్కారం ఉంటుందని చెప్పారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలలు పరమత్తు పనులు ఛాలెంజ్గా తీసుకొని అన్ని అడ్డంకులు తొలగిపోతాయని ఆయన స్పష్టం చేశారు. మండల వారీగా పాఠశాలల పనులు ప్రగతిని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్న వెనుకబడిన మండలాల్లో పనులు వేమంతం చేసేందుకు రోజువారి షెడ్యూల్ తయారు చేయాలని చెప్పారు. మన ఊరు మనబడి పాఠశాలలో మంచినీటి సరఫరా లేని పాఠశాలలు వివరాలు అందజేయాలని చెప్పారు. పాఠశాలలంటే భావి భారత పౌరులను తీర్చిదిద్దే పాఠశాలలని, వాటిని అందంగా ముస్తాబు చేసేందుకు విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు ఎంతో ప్రాధాన్యతతో కార్యక్రమం చేపట్టిందని ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూడకుండా బాగు చేసుకోవాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. ఈ సమావేశంలో డీఈఓ సోమశేఖర్ శర్మ, ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు పెంచడం దారుణం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నబి





నవతెలంగాణ-ఇల్లందు

బీజేపీ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడం దారుణమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నబి, ఆలేటి కిరణ్ అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ రాజీవ్ నగర్ గుడిసెవాసుల నివాస ప్రాంతంలో మన్యం మోహన్ రావు అధ్యక్షతన గురువారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం వచ్చిన ఏడు ఏండ్లలో రూ.600 ఉన్న గ్యాస్ ధర నేటితో రూ.1200 వరకు పెంచడం ప్రధాని మోడీ పరిపాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని విమర్శించారు. అదే విధంగా నిత్యవసర ధరలు డీజిల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజల నడ్డి విరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీల రేట్లు గాని ఉద్యోగస్తుల జీతాలు గాని పెంచకుండా కార్పొరేట్లకు లబ్ది కూర్చేందుకు పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు దారవత్ శంకర్, పాషా, సంతోష్, గోబ్రియా, వెంకన్న, వైకుంఠం, కోటమ్మ, ఈశ్వర్, ఉపేందర్, అనూష తదితరులు పాల్గొన్నారు.

సుజాతనగర్ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వీర్ల రమేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని మెయిన్ సెంటర్ నందు గ్యాస్ బండతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గ్యాస్ ధర రూ.400 ఉంటే నేడు రూ.1200 అయినదని, పెట్రోల్ రూ.60 నుంచి 110 అయినదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగపరుస్తున్నాడని అన్నారు. ఇప్పటికైనా ఇటువంటి పనులు మానుకోకపోతే త్వరలోనే ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గండమల్ల భాస్కర్, వీర్ల ముత్తయ్య, నాగరాజు, మంచాల రాణి, శ్రీనివాస్, వినోద్, శివ తదితరులు పాల్గొన్నారు.

తునికాకు ప్రూనింగ్ పనులు వెంటనే చేపట్టాలి

- తునికాకు బోనస్‌ను చెల్లించాలి
- మాజీ ఎంపీ మిడియం బాబురావు



నవతెలంగాణ-భద్రాచలం

భద్రాచలం నియోజకవర్గంలో వేసవి పంట అయినటువంటి తునికాకు సేకరణ ప్రూనింగ్ పనులను వెంటనే చేపట్టాలని, తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ పట్టణ కమిటీ సమావేశం ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలో గిరిజన పేదలుకు వేసవిపంటగా ఆర్థికంగా ఉపయోగపడుతున్న తునికాకు సేకరణకు సంబంధించిన మండకొట్టుడు ప్రూనింగ్ పనులను వెంటనే చేపట్టాలని ఆయన కోరారు. భద్రాచలం నియోజకవర్గంలో 2017 నుండి చెల్లించవలసిన తునికాకు పెండింగ్ బోనస్‌ను ప్రభుత్వం విడుదల చేస్తున్నట్లు ప్రకటించిందని, వెంటనే బోనస్ చెక్కులను నేరుగా తునికాకు కార్మికులకు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను ఎండకడుతూ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచార క్యాంపెయిన్ నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు బండారు శరత్ బాబు, సున్నం గంగా, వై.వెంకట రామారావు, పి.సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు ఎస్.నాగరాజు, డి.సీతాలక్ష్మి, బి.కుసుమ, యు.జ్యోతి, జీవనజ్యోతి, సిహెచ్ మాధవరావు, ఎస్.డి ఫిరోజ్ ఖాన్, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీఓ-22 అమలు చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ-కొత్తగూడెం

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీఓ-22 అమలు చేయాలని, సింగరేణి యాజమాన్యం ఒప్పుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి కార్పోరేట్ పరిధిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడారు. జీవో నెంబర్ 22, ఖాళీ కోటర్స్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులందరూ పాల్గొని సంతకాల సేకరణ చేశారు. వీలైనంత తొందరలో ఒప్పుకున్న డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ ఈనెల 6వ తేదీన హైదరాబాద్‌లో జరిగే ధర్నాలో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సూరం ఐలయ్య, వీరన్న, శ్యామ్, శేఖర్, ప్రభాకర్, భాస్కర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

యాంత్రిక వ్యవసాయంతో అధిక దిగుబడులు : ఏడీ



నవతెలంగాణ-అశ్వారావుపేట

వ్యవసాయంలో యాంత్రిక సాగుతో అధిక దిగుబడులు రాబట్టవచ్చని స్థానిక వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ సయ్యద్ అహ్మద్ హుస్సేన్ అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలోని సేద్య విభాగ బోధనా సిబ్బంది చే ఐకార్ (ఐసీఏఆర్)లో గిరిజన ఉప ప్రణాళిక 2022-23 ఆర్థిక సంవత్సరంలో సమగ్ర వ్యవసాయ వ్యవస్థల పై ఒక్క రోజు శిక్షణా నేపద్యంలో మండల పరిధిలోని మల్లాయిగూడెంలో గురువారం గిరిజన రైతులకు శిక్షణా శిభిరం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ఎరలు పెంచే బెడ్స్, స్ప్రేయర్లు, వ్యవసాయ దిక్సూచి పుస్తకాలు, వానపాముల ఎరువులు , జీవన ఎరువుల ప్యాకెట్లు అందచేశారు. అనంతరం సేద్య విభాగ సహ ఆచార్యులు డాక్టర్ నాగాంజలి రైతులకు ఆ గ్రామంలోని వ్యవసాయ పంటల యాజమాన్యం, వ్యవసాయ ఆధారిత రంగాలు, ముఖ్యంగా పాడి పశువులు, పెరటి కోళ్ల పెంపకం, జీవాల పెంపకం మొదలగు వాటి వల్ల లాభాలు గురించి తెలిపారు. మృత్తిక శాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ సంప్రదాయ వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత రంగాలకు శాస్త్రీయ సాంకేతికను జోడించి వానపాముల ఎరువు తయారీ, పుట్టగొడుగుల పెంపకం, పట్టుపురుగుల పెంపకం, తేనెటీగల పెంపకాన్ని ఆచరించాలని అభిప్రాయ పడ్డారు. కీటక శాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ టి.పావని మాట్లాడుతూ తేనెటీగలు లేకపోతే నాలుగు సంవత్సరాలలో మానవ మనుగడ అంతరిస్తుందని తెలిపారు. గ్రామ సమన్వయ సమితి సభ్యులు దారా ప్రసాద్ మాట్లాడుతూ గిరిజన రైతులందరూ వాళ్ళు వదిలిపెట్టిన చిరుధాన్యాల సాగును తిరిగి మళ్ళీ మొదలు పెట్టాలి అని కోరారు. చిరుధాన్యాల సాగుతో మంచి ఆదాయమే కాక ఆరోగ్యం కూడా ప్రాప్తిస్తుందని అభిప్రాయపడ్డాం. ఆయిల్ పామ్ సేద్య మెళకువల గురించి డాక్టర్ ఐ.వి శ్రీనివాస రెడ్డి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి డాక్టర్ రెడ్డిప్రియ వివరించారు. సేద్య విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ కాడా సిద్ధప్ప రైతు సోదరులకు వీటితో పాటు పాడి పశువులకు ఉచితంగా నులి పురుగు మందులు కూడా ఇచ్చారు. కార్యక్రమంలో వెటర్నరి అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ స్వప్న పశు పోషణలో రైతులు పాటించాల్సిన జాగ్రత్తలు, మెళకువలు గురించి వివరించారు. అనంతరం మేకల, గొర్రెల పెంపకంలో రైతుల సమస్యలను నివృత్తి చేసారు. ఈ శిభిరాన్ని స్రవంతి, డాక్టర్ కె.నాగాంజలి, డాక్టర్ కాడా సిద్ధప్ప,డాక్టర్ శిరీష సమన్వయ పరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నారం రాజశేఖర్, కళాశాల సీనియర్ బోధనా సిబ్బంది డాక్టర్ వి.వెంకన్న, డాక్టర్ కె. గోపాల కృష్ణ మూర్తి, ఉప సర్పంచ్ బుచ్చయ్య, వార్డ్ సభ్యులు శ్రీ రాం బాబు, చంద్రశేఖర్, వ్యవసాయ విస్తర్ణాధికారి షకీరా భాను, సెక్రటరీ రోహిత్, వ్యవసాయ కళాశాల నాలుగవ సంవత్సర విద్యార్థులు, ఇతర బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

9 ఖమ్మం నవతెలంగాణ మానవి
శుక్రవారం 3 మార్చి 2023 www.navatelangana.com



నిదురించే ముందు ఇవి వద్దు



రాత్రుళ్లు ఆలస్యంగానో లేక టైంపాస్‌కో ఆహారం తినడం వల్ల తీసుకున్న ఆహారం సరిగ్గా జీర్ణమవదు సరికదా.. శరీరంలో అనవసరమైన కొవ్వులు, క్యాలరీలు చేరి క్రమంగా బరువు పెరగడం, నిద్రలేమి.. వంటి పలు ఆరోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంటుంది. అందుకే రాత్రుళ్లు ఆలస్యంగా తినకూడని కొన్ని ఆహార పదార్థాల గురించి తెలుసుకుందాం...

- తీపి పదార్థాలు తినడం వల్ల నిద్రొస్తుందనే భావన చాలామందిలో ఉంటుంది. అందుకే పడుకోవడానికి ముందు ఏదైనా స్వీటో లేదంటే చాక్లెటో, ఐస్‌క్రీమో.. ఇలా ఏదో ఒకటి తినేసి పడుకుంటారు. కానీ చక్కెరలు ఎక్కువగా ఉండే ఇలాంటి పదార్థాలు లేట్‌నైట్స్ తినకపోవడమే ఉత్తమం. ఒకవేళ తిన్నట్లయితే వాటిలోని చక్కెరలు రక్తంలోకి చేరిపోయి శరీరంలోని శక్తిని క్షీణింపజేస్తాయి. అలాగే ఇవి నిద్రాభంగం కలిగించే అవకాశం కూడా లేకపోలేదు. కాబట్టి ఇలాంటి చక్కెరలు అధికంగా ఉండే ఆహార పదార్థాలను రాత్రుళ్లు తినకపోవడమే మంచిది.
- పిజ్జా, బర్గర్, డ్రైఫ్రూట్స్, ఐస్‌క్రీమ్స్, కేక్స్.. వంటి కొవ్వులు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తినడం వల్ల అవి కడుపు నిండుగా అనిపించేలా చేస్తాయి. దీనివల్ల ఒక్కోసారి జీర్ణవ్యవస్థ మందగించి ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. దీంతో మరుసటి రోజు ఉదయం బద్ధకంగా అనిపిస్తుంటుంది. అలాగే వీటిలోని అనవసరమైన కొవ్వు పదార్థాలు రక్తనాళాల గోడలకు అంటుకుపోతాయి. తద్వారా రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంటుంది. కాబట్టి రాత్రుళ్లు ఇలాంటి పదార్థాలకు దూరంగా ఉండడం మంచిది.
- కూల్‌డ్రింక్స్, నిమ్మజాతి పండ్లతో తయారు చేసిన రసాలు.. వంటి ఆమ్లత్వం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను రాత్రుళ్లు తీసుకోకపోవడమే మంచిది. ఎందుకంటే ఇందులో ఉండే ఆమ్ల గుణాలు జీర్ణవ్యవస్థలోకి చేరి పలు జీర్ణ సంబంధిత సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది. కాబట్టి వీటిని రాత్రిపూట తీసుకోకపోవడమే ఉత్తమం. అలాగే నైట్‌షిఫ్ట్‌ల్లో పనిచేసే చాలామంది పని ఒత్తిడి, తలనొప్పి.. వంటి వాటి నుంచి ఉపశమనం పొందడానికి కాఫీలు, టీలు ఎక్కువగా తాగుతుంటారు. ఇందులో ఉండే కెఫీన్ కడుపులోకి చేరి జీర్ణవ్యవస్థలో ఆమ్లత్వం మరింతగా పెంచే అవకాశం ఉంటుంది. ఇది కూడా ఆరోగ్యకరం కాదు. కాబట్టి వీటిని పదే పదే తాగకుండా జాగ్రత్తపడటం మంచిది.
- కొంతమంది రాత్రి పడుకునే ముందు చికెన్, మటన్.. వంటి పదార్థాల్ని ఫుల్‌గా తినేసి పడుకుంటుంటారు. ఇలా ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాలు ఎక్కువ మొత్తంలో తిని పడుకోవడం వల్ల కడుపు నిండుగా ఉండి అసౌకర్యంగా అనిపిస్తుంటుంది. అలాగే జీర్ణక్రియ కూడా సాఫీగా సాగక అజీర్తి సమస్య ఎదురవ్వచ్చు. కాబట్టి రాత్రిపూట ఇలాంటి ఆహార పదార్థాలు ఎంత తక్కువగా తింటే అంత మంచిది. అలాగే ఎక్కువ మసాలాలతో తయారు చేసిన స్పైసీ ఫుడ్స్ జోలికి కూడా వెళ్లకపోవడం ఉత్తమం.
- పండ్ల ఫ్లేవర్స్‌తో తయారు చేసిన పెరుగు కూడా రాత్రుళ్లు తినడం అంత శ్రేయస్కరం కాదు. ఎందుకంటే ఇందులో అధికంగా ఉండే చక్కెరలు ఆరోగ్యానికి హాని చేస్తాయి. కాబట్టి దీనికంటే మామూలుగా మనం ఇంట్లో తయారు చేసుకునే పెరుగు తీసుకోవడం చాలా మంచిది.

విజయకేతనాన్ని ఎగరేస్తున్న 'ధీర'ల రోజిది


మరికొద్ది రోజుల్లో మహిళా దినోత్సవం జరుపుకోబోతున్నాం. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవమిది. అయితే ఈ ఉత్సవం జరుపుతున్నందుకు భిన్నాభిప్రాయాలు అనేకం వున్నాయి. స్త్రీలంటే వుండే కొంత వ్యంగ్యంతో 'స్త్రీల దినమిది' అనే మాటలు వింటుంటాం. ఒక్కరోజు తల్చుకుంటే సరిపోయిందా అనే మాట ఒకటి చలామణిలో వుంది. తమకు ఏమాత్రం సంబంధం లేని క్రతువు మాత్రమే అనే పురుషులూ ఉన్నారు. స్త్రీల ఆధిక్యతను, శ్రమశక్తిని గుర్తు చేసి చెప్పే ప్రకటించే రోజిది అన్నవాళ్ళు ఉన్నారు.



నిజానికి సమాజానికి రెండు సమాన భాగాలైన స్త్రీ, పురుషులు ఇరువురూ కలిసి చేయాల్సిన ఉత్సవమిది. కొత్త కొత్త ఒప్పందాలు, నిర్ణయాలు చేసుకోవాల్సిన రోజిది. స్త్రీలు సాధించిన విజయాలు, ఈరోజు ప్రాముఖ్యత, స్త్రీలు ఎదుర్కొన్న విషయాలు, స్త్రీలు పోరాడి సాధించుకున్న వైనాలు ఒకటేమిటి? ఎన్నెన్నో ఆధునిక విషయాలను తలుచుకో వచ్చును. కానీ, కొన్ని చోట్ల ఇది కేవలం స్త్రీలకు సంబంధించేదేనంటూ, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్ వంటి రోటీన్ ఆటలు కొన్ని, గిఫ్ట్‌లు, ఆఫీసుల్లో సైతం పూజాకార్యక్రమాలు, వేదికల మీద కుప్పలుగా స్త్రీలను కూర్చోబెట్టి, తామెంతో అవకాశమిచ్చామని గర్వించే వైఖరులు, ఈ ఒక్కరోజుకే మేం చేయంగానీ, హొటల్ నుంచో, జుమోటో నుంచే తెచ్చుకోండనే రాయితీలు వెరసి, స్త్రీ ఒక ఆటబొమ్మగా, విలాస వస్తువుగా, కుటుంబాలను మోసే భార వాహికలుగా, రెండవ శ్రేణి మనుషులుగా ఇంకా చూడబడుతున్న స్థితి నేటికీ కొనసాగుతుంది.

శ్రమకు ప్రతిఫలం కావాలి

మారాలి... మనుషులు ఇకనైనా కొంత వరకన్నా మారాలి. ఏదో ఒక్క క్షణంలో రాదుకదా! ఇన్నాళ్ళ, ఇన్నేళ్ళ శ్రమకు ప్రతిఫలం కావాలి. ఆధునికులు అనుకున్న కొందరిలో కూడా ఇంకా ఛాందసవాదాల పేరిట, సంస్కృతి పేరిట పాత భావాలే కొనసాగుతున్నాయి. ఈతరం వ్యక్తుల్ని చూసినప్పుడు ఆశ మళ్ళీ చిగురిస్తోంది. భావ విప్లవాలు వచ్చాయి. ఒకరినొకరు గౌరవించుకునే స్థితి వచ్చింది. బలవంతంగా కలిసుండే స్థితులు తగ్గి, ఒకరి పట్ల ఒకరికి ఉండాల్సిన సమానస్థితిని కొందరైనా సాధించుకోగలుగుతున్నారు అన్నది అంగీకరించాల్సిన నిజం.



ప్రశ్నే మార్పు తెచ్చింది

ముఖ్యంగా సాహిత్యం జీవితాల్లో భాగమై పోయాక స్త్రీవాదం స్పష్టమైన రూపంతో కనిపించిన, ఆలోచనా ధోరణుల్లో చాలా మార్పులొచ్చాయి. 'ప్రశ్న నుండే జ్ఞానం ఉదయిస్తుంది అన్నట్టుగా ప్రశ్నలే, తిరుగుబాటే స్త్రీలల్లో పెను మార్పులు తెచ్చింది. ఇవాళ స్త్రీలు సాధించుకున్న విజయాల వెనుక స్త్రీల చైతన్యం, పట్టుదల, ధైర్యం, సాహసం కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్నాయి.

పెంపకంలో మార్పు రావాలి

శ్రామిక స్త్రీలు దోపిడీని ఎదుర్కొన్న స్థితి, ప్రపంచ వ్యాప్తంగా 'ధీర'లుగా నిలబడ్డ పరిస్థితి మనం అంగీకరించాల్సిందే. స్త్రీ పురుషుల ఆలోచనా విధానాల్లో మార్పు వచ్చినప్పుడు సమాజం, కుటుంబాలు బాగుపడతాయి. జెండర్ వివక్ష కుటుంబాల్లోని మూల స్వభావంగా మారి పోవడాన్ని గమనించాలి. పిల్లల పెంపకంలో తగు మార్పులు రావాలి. ఒకటిగానే పెంచాలి. చిన్నప్పటి నుంచీ పెంచిన, పెరిగిన విధానాలే పెద్దయ్యాక కనిపిస్తాయి. ఆడగా, మగగా కాక ఒకటిగా పెంచాలి. కూతురు, కోడలు, కొడుకు, అల్లుడు అందరిపై ఒకే ధోరణితో వుండాలి. కుటుంబాల మూల స్వాభావంలో మార్పు రాకుండా పిల్లలో మార్పు రావడం చాలా కష్టం.

శీలమంటే అర్థం మారాలి

పని విభన కూడా ఉండొద్దు. ఇంటిపని, పిల్లల్ని కనేపని, పెంచేపని, కుటుంబ పెద్దల్ని చూసే పని, ఉద్యోగం చేసే పని, ఊడిగం చేసే పని ఉండొద్దు. ఆర్థిక స్వాతంత్ర్యం లేని స్థితి ఇవన్నీ ఉన్నాయి. స్త్రీ తనను తానొక మనిషిగా గుర్తుంచుకోవడంతో పాటు, దేన్నయినా సాధించుకోగలిగిన శక్తిని గుర్తెరగాలి. తమ మేధో సంపద ద్వారా ఎలాంటి చిక్కుముడులైనా విప్పగల 'ధీర' స్త్రీ. అటువంటి స్త్రీగా పుట్టినందుకు గర్వించగలగాలేకానీ, న్యూనతకు గురికావొద్దు. శీలమంటే ఉన్న అర్థం మారాలి. ఇది ఇరువురికీ సంబంధించింది. శరీరపు దాడిగా మాత్రమే గుర్తించాలి, గుర్తిస్తున్నారు కూడా.

విజయకేతనం ఈరోజు

అయితే స్త్రీలు సాధించుకున్న అనేక విజయాలను ఈరోజు ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొన్న తీరుతెన్నులు గర్వకారణమే. 30 ఏండ్ల కిందట రాసిన కవిత్వంలో వున్న స్త్రీల స్థితే ఈనాటికీ కొనసాగుతుండటం చూసి నిర్వేదం కలగక తప్పదు. అప్పటిలానే స్త్రీలింకా హింసకు గురవుతూనే ఉన్నారు. హింసల్లో మార్పులొచ్చాయి. క్రూరత్వం మరింత పెరిగింది. ఇది కొంచెం బాధించే అంశమైనప్పటికీ, ఈతరపు స్త్రీలు మారిన వైఖరులు బతుకు పట్ల గొప్ప ఆశల్ని చిగురింప చేస్తున్నాయి. మహిళలు సాధించిన, సాధించుకుంటున్న విజయకేతనం ఈరోజు. ఈరోజు మనం గొప్ప ఆత్మగౌరవాన్ని, ఆత్మ విశ్వాసాన్ని, విజయాలను సాధించుకున్న 'ధీర'లుగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న విలువైన రోజిది. రేపటి తరాలకు మరో మైలురాయి.

– శిలాలోలిత

అలజడి నుండి బయటపడేందుకు



ఒక్కోసారి ఏ కారణం లేకుండానే అంతరంగంలో అలజడిగా ఉంటుంది. ఏ పనీ చేయాలనిపించదు. సోమరితనం ఆవరించడమే కాదు.. ఏదో తెలియని విసుగు, అసహనం పట్టి పీడిస్తాయి. ఇలాంటి స్థితి ఎక్కువ రోజులు కొనసాగితే అది డిప్రెషన్‌కు దారితీసే ప్రమాదముంది. మరి దాన్నుంచి ఎలా బయట పడాలంటారా? అదేం పెద్ద కష్టమైన విషయం కాదు. అనుభవజ్ఞులు సూచిస్తున్న ఈ సూత్రాలను పాటిస్తే చాలు..

- చిరాకు వల్ల చిన్న చిన్న కారణాలకే ఇంట్లో అందరి మీదా అరిచేస్తున్నారా? అర్జెంటుగా మొక్కల్లోకి వెళ్లిపోయి పూలూ కాయలను గమనించండి. వాటి మీద కొన్ని నీళ్ల మెల్లగా చిలకరించండి. ఆకుల మీద దుమ్మూధూళీ పోయి పచ్చగా మెరుస్తూ మీకు కృతజ్ఞత చెబుతున్నట్లే ఉంటాయి. మీ విసుగు ఎలా మాయమయ్యిందో కూడా తెలియకుండా ఆనందం ఆవరిస్తుంది.
- ఇష్టమైన పరిమళభరిత సబ్బుతో నచ్చినంతసేపు స్నానం చేయండి. మనసూ, శరీరం కూడా సేదతీరతాయి.
- హాస్యప్రవృత్తి ఉన్న బంధుమిత్రులతో కాసేపు కులాసాగా మాట్లాడండి. చిరాకూ పరాకూ హుష్ కాకీ అయిపోతాయి.
- చీర లేదా కర్టెన్ మీద మీకు తోచినట్లు ఫ్యాబ్రిక్ పెయింట్ వేయండి. ప్రొఫెషనల్స్‌తో పోల్చుకుని అద్భుతంగా రాలేదని దిగులు పడొద్దు. అది మీ రంగం కాకపోయినా ఎంత బాగా వేశాను కదా అనుకోండి. అనిర్వచనీయమైన ఆనందం సొంతమవుతుంది.
- కాళ్లు, చేతులు, మెడ, నడుము.. అన్నిటినీ వంచుతూ కాసేపు వ్యాయామం చేయండి. లేదంటే అరగంట సేపు వేగంగా నడవండి. ఎక్కడ లేని హుషారూ వస్తుంది.
- కొంతసేపు ఫొటో ఆల్బమ్స్ చూడండి. పాత అనుభవాలను నెమరేసుకోవడంతో ప్రస్తుత అలసట, ఆందోళనలు పరారైపోతాయి.
- ఇవేవీ కాదంటే ఎక్కడి పనులు అక్కడ ఆపేసి పడగ్గదిలో రూమ్ ఫ్రెష్‌నర్ స్ప్రే చేసుకుని నిద్రకు ఉపక్రమించండి. కొత్త ఉత్తేజం వచ్చి చేరుతుంది.

ఇట్ల చేద్దాం



గుప్పెడు కరివేపాకుల్ని కడిగి నీళ్లలో వేసి మరిగించండి. ఆపై వడకట్టి కాస్త పటిక బెల్లం వేసుకుని తాగి చూడండి. ఆ ఆకుల సువాసన నరాలను రిలాక్స్ చేస్తుంది. ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది. అంతేకాదు, కరివేపాకులో ఫినోలిక్స్ అనే యాంటీ ఆసిడ్ చర్మ వ్యాధులను నయం చేస్తుంది. కరివేపాకు చాయ్ రోజూ తాగితే ఇందులోని విటమిన్లూ, ఖనిజాలు కంటి చూపుని మెరుగుపరుస్తాయి. వ్యాధినిరోధక శక్తిని పెంచి జుట్టు, చర్మాన్ని మెరిపిస్తాయి.

సోలార్‌పై కేంద్రం బాదుడు

(మొదటిపేజీ తరువాయి)

నెల 15 నుంచి ఈ సబ్సిడీని రూ. 14,588 కు తగ్గిస్తున్నారు. అలాగే ఐదు కిలోవాట్ల పీక్ సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే ప్రస్తుతం రూ.74,560 సబ్సిడీ ఉంది. దాన్ని రూ.58,352కు తగ్గించారు. 10 కిలోవాట్ పీక్ సోలార్ వ్యవస్థకి ప్రస్తుతం రూ.1,21,160 సబ్సిడీ ఉండగా, దాన్ని రూ.94,822కు తగ్గించారు. అపార్ట్‌మెంట్లకు ప్రస్తుతం కిలోవాట్ పీక్ సోలార్ వ్యవస్థకు రూ.10,660 సబ్సిడీ ఉండగా, దాన్ని రూ.7,294 రూపాయలకు తగ్గించారు. మూడు కిలోవాట్ పీక్ ప్యానల్స్‌కి సబ్సిడీ రూ.28,680 ఉండగా, దాన్ని రూ.21,882కు కుదించారు. ఈ నిర్ణయాలు సోలార్ విద్యుదుత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. వినియోగదారులపై ఆర్థికభారం పెరుగుతుంది. గతంలో కరోనా కారణంగా మధ్యలో నిలిచిపోయిన సోలార్ ప్రాజెక్టుల నిర్మాణంపై ఈ ప్రభావం తీవ్రంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం గతేడాది సోలార్ విద్యుత్ ఉపకరణాలపై దిగుమతి సుంకం పెంచిన విషయం తెలిసిందే. ఈ తాజా నిర్ణయాల వల్ల దాదాపు 40 గిగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టులపై ఆర్థికభారం పడనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 3,289.55 మెగావాట్ల సోలార్ విద్యుత్ కోసం పంపిణీ సంస్థలు (డిస్కంలు) కొనుగోలు ఒప్పందాలు (పీపీఏ)లు చేసుకున్నాయి. అవికాకుండా మరో 227.34 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ కోసం కూడా పీపీఏలు చేసుకున్నాయి. కరోనా సందర్భంగా ఈ ఒప్పందాల్లోని పలు ప్రాజెక్టులు సగంలో ఆగిపోయాయి. వాటి పనులు ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్నాయి. కేంద్ర నిర్ణయం వల్ల ఇప్పుడు వాటన్నింటిపై ఆర్థికభారం పెరుగుతుంది. దీనితో పీపీఏలను సవరించాలని ఆయా సంస్థలు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి(టీఎస్ఈఆర్సీ)ని సంప్రదించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతిమంగా ఈ కేంద్ర నిర్ణయాల భారం విద్యుత్ వినియోగదారులపైనే పడనుంది.

త్రిసభ్య కమిటీ సిఫారసుల మేరకే ఈసీల నియామకం

(మొదటిపేజీ తరువాయి)

ఉండాలి. కానీ అది స్వతంత్రంగా క్లెయిమ్ చేయదు. ఆపై అన్యాయంగా ప్రవర్తిస్తుంది. ప్రభుత్వానికి బాధ్యత వహించే స్థితిలో ఉన్న వ్యక్తికి స్వతంత్ర ఆలోచన ఉండదు. స్వతంత్ర వ్యక్తి అధికారంలో ఉన్నవారికి సేవ చేయడు" అని పేర్కొంది. "స్వాతంత్ర్యం అంటే ఏమిటి? యోగ్యత అంటే భయంతో బంధించకూడదు. యోగ్యత గుణాలు స్వాతంత్ర్యంతో భర్తీ చేయబడాలి. నిజాయితీ గల వ్యక్తి సాధారణంగా ఉన్నతమైన, శక్తిమంతమైనవాటిని నిర్విఘ్నంగా తీసుకుంటాడు. ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని నిర్ధారించుకోవడానికి ఒక సాధారణ వ్యక్తి అతని వైపు చూస్తాడు" అని తెలిపింది. "చట్ట పాలనకు హామీ ఇవ్వని ఈసీ ప్రజాస్వామ్యానికి విరుద్ధం. దాని విస్తృత అధికారాలను చట్టవిరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఉపయోగించినట్లయితే, అది రాజకీయ పార్టీల ఫలితాలపై ప్రభావం చూపుతుంది" అని పేర్కొంది. "తప్పు మార్గాలను సమర్థించలేం. ప్రజల అభీష్టాన్ని ప్రతిబింబించేలా ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను కాపాడుకోవడానికి వాటాదారులందరూ దానిపై పని చేస్తేనే ప్రజాస్వామ్యం విజయవంతమవుతుంది. మీడియా కవరేజీతో ఎన్నికల యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసే ప్రవృత్తిగా ఉంది" అని వ్యాఖ్యానించింది. "ఈ కోర్టు ముందు ఎన్నికల ప్రక్రియను మెరుగుపరిచే ఏ ప్రయత్నమైనా తప్పనిసరిగా పరిగణించబడుతుంది. లింకన్ ప్రజాస్వామ్యం ప్రజల చేత, ప్రజల కోసం అని ప్రకటించాడు. ప్రభుత్వం చట్ట ప్రకారం నడుచుకోవాలి" అని పేర్కొంది. "అపాయింట్‌మెంట్ అధికారాలు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది. రాజకీయ పార్టీలు, వాటి అభ్యర్థుల భవితవ్యం ఈసిఐ చేతిలో ఉంటుంది. దాని వ్యవహారాలకు నాయకత్వం వహించే వారు చాలా ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు" అని తెలిపింది. "ప్రజాస్వామ్యాన్ని పాలక పక్షాలు స్ఫూర్తితో నిలబెట్టడానికి ప్రయత్నించినప్పుడు మాత్రమే సాధించవచ్చు. రాష్ట్రాలు, పార్లమెంటుకు ఎన్నికలను నిర్వహించే బాధ్యత, అధికారాలను ఈసిఐకి అప్పగించారు. స్వేచ్ఛగా, న్యాయంగా వ్యవహరించడం విధిగా ఉంటుంది" అని పేర్కొంది. "ప్రజాస్వామ్యం ప్రజల శక్తితో విడదీయరాని విధంగా ముడిపడి ఉంది. బ్యాలెట్ శక్తి అత్యున్నతమైనది" అని వ్యాఖ్యానించింది.

జేఎన్‌యూలో నిరసనలు చేస్తే

(మొదటిపేజీ తరువాయి)

ఛాన్సెలర్ ఈ నిబంధనలను అమల్లోకి తెచ్చారని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. తాజాగా కొత్త నిబంధనలు అమల్లోకి రానున్న నేపథ్యంలో జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్ గురువారం అన్ని విద్యార్థి సంఘాల సమావేశాన్ని ఏర్పాటు చేసింది.కాగా, కొత్త నిబంధనలను యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదించినట్టు పత్రాలు పేర్కొన్నాయి. అయితే ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుల్లో ఒకరు మీడియాతో మాట్లాడుతూ... 'ఈ నిబంధనలపై కౌన్సిల్‌లో సరైన చర్చ జరగలేదు' అన్నారు. దీనిపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యదర్శి వికాస్ పటేల్ మాట్లాడుతూ.. 'వైస్ ఛాన్సెలర్ క్రూరమైన ప్రవర్తనా నియమావళిని అమలుచేసేందుకు యత్నిస్తున్నారు. ఇది తుగ్లక్ చర్య. విద్యార్థి సంఘాలతో ఎలాంటి చర్చ జరపకుండా నిబంధనలను రూపొందించారు. వీటిని వెనక్కి తీసుకోవాలని మేం డిమాండ్ చేస్తున్నాం' అన్నారు. అయితే ఈ నిబంధనలపై విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయుల నుంచి ఎన్ని విమర్శలు వస్తున్నా.. వైస్ ఛాన్సెలర్ శాంతిశ్రీ మాత్రం స్పందించటంలేదు.

తాజా నిబంధనల్లో యూనివర్సిటీలో జూదం ఆడటం, హాస్టల్ గదులను అనధికారికంగా ఆక్రమించడం, వాటిని దుర్వినియోగం చేయడం, అవమానకరమైన పదజాలం ఉపయోగించడం, ఫోర్జరీ చేయడం వంటి 17 నేరాలను, వాటికి శిక్షలను విధిస్తూ కొత్త జాబితాను రూపొందించారు. ఫిర్యాదుల కాపీలను విద్యార్థుల తల్లిదండ్రులకు పంపుతామని నిబంధనల్లో పేర్కొనడం జరిగింది. గతంలో ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులకు రూ. 20 వేల జరిమానా విధించే నిబంధన ఉంది. అయితే, పాత నిబంధనలను మార్పు చేసి.. విద్యార్థులకు విధించే జరిమానాను రూ.50 వేలకు పెంచుతూ వైస్ ఛాన్సలర్ కొత్త నిబంధనలను తీసుకొచ్చారు.

వంటగ్యాస్ ధర వెంటనే ఉపసంహరించుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ఎస్, కాంగ్రెస్, వామపక్షాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఆమనగల్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. రాజేంద్రనగర్ పరిధిలోని దుర్గానగర్ చౌరస్తాలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. చేవెళ్ల పరిధిలోని హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.

హనుమకొండ జిల్లాలోని అదాలత్ సెంటర్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కాజీపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. దామెర మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. జనగామ పట్టణంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి రాస్తారోకో చేపట్టారు.

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జనగామ జెడ్పీ చైర్మెన్ పాగాల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు. బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా చేపట్టారు. రోడ్డుపైనే వంటావార్పు చేసి నిరసన తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నెహ్రూ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు.

ఖమ్మం నగరంలోని సరిత క్లినిక్ సెంటర్ వద్ద కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ దిష్టిబొమ్మలు దహనం చేశారు. ముందుగా పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా సెంటర్‌కు వచ్చారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఇప్పటికే నిత్యావసరాల ధరలన్నీ మండిపోతుంటే మళ్లీ గ్యాస్ సిలిండర్ ధరను పెంచటం ఏంటని ప్రశ్నించారు. ఖమ్మం బైపాస్ రోడ్డులో సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడు పేట, వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మలు దహనం చేశారు. కూసుమంచిలో ఖమ్మం- సూర్యాపేట ప్రధాన రహదారిపై మోడీ దిష్టి బొమ్మ దహనం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో గ్యాస్ బండతో నిరసన తెలిపారు.

హైదరాబాద్ మీర్‌పేట్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లెలగూడ సండే చెరువు కట్ట నుంచి మీర్‌పేట్ చౌరస్తా వరకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి నెత్తిపై కట్టెల మోపు పెట్టుకొని నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పొరపాటున కమలం గుర్తుకు ఓటు వేస్తే కట్టెల పొయ్యి వస్తది.. మళ్లీ మునుపటి రోజులు వస్తాయన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని ఎంజీ రోడ్‌లో గల మహాత్మాగాంధీ విగ్రహం వద్ద పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం కట్టెల పొయ్యిపై మంత్రి వంట చేశారు. ఎల్బీనగర్ చౌరస్తాలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో స్థానిక మహిళలు సిలిండర్లపై పూలు చల్లి నిరసన తెలిపారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడా బస్తీ చౌరస్తాలో ఖాళీ సిలిండర్లతో నిరసన తెలిపారు.

సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం నుంచి 'వై' జంక్షన్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



పాల్గొన్నారు. వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.50 పెంచడంతో పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుగుతున్నదని కూనంనేని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలను దోపిడీ చేసి తన కార్పొరేట్ మిత్రులకు దోచిపెడుతున్న ప్రధాని మోడీ జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసీఎల్ కమలానగర్ చౌరస్తాలో ఐద్వా మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కట్టెల పొయ్యితో నిరసన తెలిపారు. ఆవాజ్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో మెహిదిపట్నం చౌరస్తాలో నిరసన తెలిపారు.

నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో నయాబాది చౌరస్తాలో ధర్నా చేపట్టారు. కడెం మండల కేంద్రంలో ఎమ్మెల్యే రేఖానాయక్ రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు.

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. కొనరావుపేట మండల కేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో మహిళలు నిరసన తెలిపారు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఐఎఫ్‌టీయు నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

కరీంనగర్‌లోని గీతా భవన్ చౌరస్తాలో సీపీఐ(ఎం), కమాన్ చౌరస్తాలో సీపీఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఖాళీ సిలిండర్లు నెత్తిన ఎత్తుకొని, కట్టెల మోపు ఎత్తుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

గ్యాస్ ధరలు పెంచుతూ సామాన్యులపై భారం మోపుతున్న మోడీ నిరంకుశ పాలన నశించాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మానకొండూర్, గన్నేరువరం, శంకరపట్నం, హుజూరాబాద్, మేడిపల్లి మండలాల్లో కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంతోపాటు గోదావరిఖనిలో కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో చేశారు. పెద్దపల్లిలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు విజయరమణారావు ఆధ్వర్యంలో రోడ్డుపై ఖాళీ సిలిండర్లతో ఆందోళన చేశారు.

దేశానికి మోడీ ప్రధాని కావడం దురదృష్టమని, మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తి కావడంతోనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరోసారి పేద, మధ్య తరగతి ప్రజలపై భారాన్ని మోపిందని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ప్రధాని మోడీ మిత్రుడు అదానీకి జరిగిన నష్టాన్ని భర్తీ చేసేందుకే ఈ ధరల పెంపు అని ఆరోపించారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ కరీంనగర్ తెలంగాణ చౌక్‌లో మంత్రి గ్యాస్ సిలిండర్ ఎత్తుకుని నిరసన వ్యక్తం చేశారు.

జయతీ ఘోష్‌కు అరుదైన గౌరవం

(మొదటిపేజీ తరువాయి)

అప్లైడ్ ఎకనామిక్స్ అసోసియేషన్ (ఏఏఈఏ) ప్రకటించింది. జయతీఘోష్ ప్రస్తుతం యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్ అమ్హెర్స్ట్‌లో ప్రొఫెసర్‌గా ఉన్నారు. పరిశోధన, విద్య, ప్రజాసేవలో విజయాలను సాధించిన వారిని కెనడియన్ ఆర్థికవేత్త జాన్ కెన్నెత్ గాల్‌బ్రైత్ పేరు మీద ఈ అవార్డుతో సత్కరిస్తుంటారు. ఘోష్ గతేడాది ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ స్థాపించిన 'ఎఫెక్టివ్ మల్టీలెటరలిజం' పై ఉన్నత స్థాయి సలహా మండలిలోనూ సభ్యురాలిగా నియమితులయ్యారు. కార్మికులు, మహిళలు, ఆర్థికశాస్త్ర అభివృద్ధిపై ఆమె అనేక వ్యాసాలతోపాటు, 20కి పైగా పుస్తకాలను రచించారు. 2023-24 బడ్జెట్‌లో సామాజిక వ్యయం, గ్రామీణ పేదలకు చోటు కల్పించలేదని విమర్శనాత్మకంగా రాశారు.

ఆర్బీఎల్ గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ హ్యాట్రిక్

(మొదటిపేజీ తరువాయి)

కమిషనర్ ఆఫ్ లేబర్ సంగారెడ్డి రవీందర్‌రెడ్డి సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 160 ఓట్లు ఉండగా.. 160 ఓట్లు పోలయ్యాయి. ఇందులో సీఐటీయూకు 95 ఓట్లు, బీఎంఎస్‌కు 64 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటు చెల్లలేదు. 31 ఓట్ల మెజార్టీతో సీఐటీయూ విజయం సాధించింది. అనంతరం రాణే బ్రేక్ లైనింగ్ పరిశ్రమ నుంచి గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, ఉపాధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ.. ఇది కార్మికుల విజయమన్నారు. వరుసగా సీఐటీయూపై నమ్మకంతో మూడుసార్లు గెలిపించిన కార్మికవర్గానికి విప్లవ జేజేలు తెలిపారు. కార్మికులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం మంచి వేతన ఒప్పందం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సందబోయిన ఎల్లయ్య, కాముని గోపాలస్వామి, ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ భిక్షపతి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట్రావు, రంగారెడ్డి, మల్లయ్య, నర్సింలు, శివయ్య, రవికుమార్, కుత్బుద్దీన్, సాజిద్, రమేష్, పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

బిల్లుల పెండింగ్‌పై సుప్రీంకు రాష్ట్రం

(మొదటిపేజీ తరువాయి)

న్యాయశాఖను ప్రతివాదులుగా చేర్చుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. బిల్లులను గవర్నర్ ఆమోదించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ రేపు విచారణకు వచ్చే అవకాశం ఉంది. సెప్టెంబర్ నుంచి 7 బిల్లులు, గత నెల నుంచి 3 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది.

ఇవీ పెండింగ్ బిల్లులు...

- పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు
- మున్సిపల్ చట్ట సవరణ బిల్లు
- మోటార్ వెహికల్ టాక్సేషన్ సవరణ బిల్లు
- వ్యవసాయ విశ్వవిద్యాలయ సవరణ బిల్లు
- తెలంగాణ విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బోర్డు బిల్లు
- ములుగులో అటవీ కళాశాల, పరిశోధనా సంస్థను అటవీ వర్సిటీ అప్‌గ్రేడ్ బిల్లు
- అజామాబాద్ పారిశ్రామిక ప్రాంత చట్ట సవరణ బిల్లు
- పబ్లిక్ ఎంప్లాయిమెంట్ చట్ట సవరణ బిల్లు
- జీఎస్టీ చట్ట సవరణ బిల్లు
- ప్రయివేటు విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు

ఆసీస్ లక్ష్యం 76

టీమ్ ఇండియా మళ్లీ స్పిన్ ఉచ్చులో పడింది. హోల్కర్ పిచ్‌పై నాథన్ లయాన్ (8/64) మాయజాలం ముందు రోహిత్‌సేన తేలిపోయింది. చతేశ్వర్ పుజార (59) అర్థ సెంచరీతో ఆదుకున్నప్పటికీ.. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 163 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్ లోటు 88 పరుగులను భర్తీ చేసి.. ఆసీస్‌కు 76 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. స్వల్ప ఛేదనలో స్పిన్ త్రయం అశ్విన్, జడేజా, అక్షర్‌లపైనే భారత్ ఆశలు పెట్టుకుంది.

- స్పిన్ త్రయంపైనే భారత్ ఆశలు
- భారత్ రెండో ఇన్నింగ్స్ 163/10
- ఆదుకున్న చతేశ్వర్ పుజార, అయ్యర్

భారత్, ఆసీస్ మూడో టెస్టు రెండో రోజు

నవతెలంగాణ-ఇండోర్

మూడో టెస్టుపై ఆస్ట్రేలియా పట్టు బిగించింది. వరుసగా రెండో ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టును స్వల్ప స్కోరుకే ఆలౌట్ చేసిన కంగారూలు.. ఇండోర్‌లో విజయంపై కన్నేశారు!. నాథన్ లయాన్ (8/64) ఎనిమిది వికెట్ల ప్రదర్శనతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో 1-2తో బోణీ కొట్టేందుకు ఆసీస్ ఉవ్విళ్లూరుతుంది. చతేశ్వర్ పుజార (59, 142 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) అర్థ సెంచరీకి తోడు శ్రేయస్ అయ్యర్ (26, 27 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) దీటైన ఇన్నింగ్స్‌తో భారత్ ఎదురుదాడి చేసే ప్రయత్నం చేసినా.. ఫలితం దక్కలేదు. రెండో ఇన్నింగ్స్‌లో 163 పరుగులకే భారత్ కుప్పకూలింది. అంతకుముందు, ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 197 పరుగులు చేసింది. 186/5తో ఉన్న ఆసీస్‌ను అశ్విన్, ఉమేశ్ 197 పరుగులకు కుప్పకూల్చారు. తొలి ఇన్నింగ్స్‌లో విలువైన 88 పరుగుల ఆధిక్యం ఆసీస్ సొంతమైంది. నేడు మూడో రోజు ఆటలో ఆస్ట్రేలియా 76 పరుగుల లక్ష్యంతో ఛేదన షురూ చేయనుంది.

పుజార ఒక్కడే

భారత బ్యాటర్లు వరుసగా రెండో ఇన్నింగ్స్ చేతులెత్తేశారు. తొలి ఇన్నింగ్స్‌లో చేసిన తప్పిదాలనే మళ్లీ పునరావృతం చేశారు. ఓపెనర్లు సహా మిడిల్ ఆర్డర్‌లోనూ ఎవరూ బాధ్యతగా ఆడలేకపోయారు. ఆసీస్ సీనియర్ స్పిన్నర్ నాథన్ లయాన్ లంచ్ తర్వాత సెషన్‌లో మ్యాజిక్ చేశాడు. భారత బ్యాటర్లను కుదురుగా ఆడనివ్వలేదు. రోహిత్ శర్మ (12), శుభ్‌మన్ గిల్ (5) నిరాశపరిచారు.



క్రీజులో నిలదొక్కుకున్నట్టే కనిపించిన విరాట్ కోహ్లి (13).. కునేమాన్‌పై చెత్త షాట్‌కు వెళ్లి వికెట్ కోల్పోయాడు. రవీంద్ర జడేజా (7) సైతం లయాన్ ముందు తేలిపోయాడు. ఈ సమయంలో పుజార (59), అయ్యర్ (26) ఎదురుదాడి చేశారు. వేగంగా పరుగులు పిండుకున్నారు. శ్రేయస్ మూడు ఫోర్లు, రెండు సిక్సర్లతో ఆసీస్‌పై ఒత్తిడి పెంచాడు. కానీ కంగారూ కెప్టెన్ స్మిత్.. బంతిని మిచెల్ స్టార్క్‌కు అందించి ప్రమాదకరంగా మారుతున్న భాగస్వామ్యాన్ని విడదీశాడు. దీంతో మ్యాచ్ మళ్లీ ఆసీస్ చేతుల్లోకి వెళ్లింది. అశ్విన్ (16), అక్షర్ పటేల్ (15 నాటౌట్) చివర్లో ఫర్వాలేదనిపించారు. 60.3 ఓవర్లలో 163 పరుగులకు భారత్ కథ ముగిసింది.

11 పరుగులకే 6 వికెట్లు

అంతకుముందు, రెండో రోజు తొలి సెషన్లో అశ్విన్, ఉమేశ్ అదరగొట్టారు. 186/4తో ఉన్న ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా సాగింది. ఈ పరిస్థితుల్లో ఆసీస్ మరోసారి బ్యాటింగ్ చేయాల్సిన అవసరం రాదేమో అనిపించింది. కానీ ఉమేశ్ యాదవ్ మూడు ఓవర్లలో మూడు వికెట్లు పడగొట్టగా..మరో ఎండ్‌లో అశ్విన్ మాయ కొనసాగింది. 34 బంతుల వ్యవధిలో 11 పరుగులకు 6 వికెట్లు పడగొట్టిన ఉమేశ్ యాదవ్, అశ్విన్‌లు భారత్‌ను తిరిగి రేసులోకి తీసుకొచ్చారు. 76.3 ఓవర్లలో 197 పరుగులకు ఆసీస్ కుప్పకూలింది. ఉదయం సెషన్‌లో భారత బ్యాటర్లు చేసిన అద్వితీయ ప్రదర్శన నేడు విలువైన ఆత్మవిశ్వాసం అందిస్తోంది. అదే తరహా ప్రదర్శన పునరావృతం చేయగలిగితే 76 పరుగులను కాపాడుకోవటం పెద్ద కష్టం కాబోదని భారత్ భావిస్తోంది.

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్ : 109/10

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : 197/10

భారత్ రెండో ఇన్నింగ్స్ : రోహిత్ (ఎల్బీ) లయాన్ 12, గిల్ (బి) లయాన్ 5, పుజార (సి) స్మిత్ (బి) లయాన్ 59, కోహ్లి (ఎల్బీ) కునేమాన్ 13, జడేజా (ఎల్బీ) లయాన్ 7, అయ్యర్ (సి) ఖవాజ (బి) స్టార్క్ 26, భరత్ (బి) లయాన్ 3, అశ్విన్ (ఎల్బీ) లయాన్ 16, అక్షర్ నాటౌట్ 15, ఉమేశ్ (సి) గ్రీన్ (బి) లయాన్ 0, సిరాజ్ (బి) లయాన్ 0, **ఎక్స్‌ట్రాలు : 7, మొత్తం :** (60.3 ఓవర్లలో ఆలౌట్) 163.

వికెట్ల పతనం : 1-15, 2-32, 3-54, 4-78, 5-113, 6-118, 7-140, 8-155, 9-155, 10-163.

బౌలింగ్ : మిచెల్ స్టార్క్ 7-1-14-1, కునేమాన్ 16-2-60-1, లయాన్ 23.3-1-64-8, టాడ్ మర్ఫీ 14-6-18-0.

క్యూరేటర్‌కు స్వేచ్ఛ ఇవ్వాలి

- పిచ్ తయారీపై ఇయాన్ చాపెల్




మెల్‌బోర్న్ : భారత క్రికెట్‌పై విమర్శలు చేసేందుకు ముందు వరుసలో నిల్చునే మాజీ క్రికెటర్లలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఇయాన్ చాపెల్ ఒకరు. 79 ఏండ్ల ఇయాన్ చాపెల్ ఏమాత్రం అవకాశం చిక్కినా.. భారత క్రికెట్‌ను విమర్శించేందుకు వెనక్కి తగ్గడు. తాజాగా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో రూపొందించిన పిచ్‌లపై చాపెల్ స్పందించారు. టెస్టు మ్యాచ్‌కు ఎటువంటి పిచ్‌ను అందించాలనే నిర్ణయం పూర్తిగా క్యూరేటర్‌కే వదిలేయాలని.. క్రికెటర్లు, ఆఫీస్ బేరర్లు జోక్యం చేసుకుంటే అదో చెత్త పని అవుతుందని అన్నారు. ' పిచ్ ఎలా ఉండాలనే అంశంలో ఆటగాళ్లు, అడ్మినిస్ట్రేటర్లు క్యూరేటర్‌కు సూచనలు ఇస్తున్నారా? నేను విన్న అత్యంత చెత్త విషయం ఇదే. పిచ్ రూపకల్పన పూర్తిగా క్యూరేటర్‌కు వదిలేయాలి. మంచి పిచ్‌ను ఎలా చేయాలనే సంగతి అతడు చూసుకుంటాడు. ఆ పిచ్‌పై ఆటగాళ్లు ఆడాలి. ఎటువంటి పిచ్ కావాలో క్రికెటర్లే కోరుకుంటే.. కష్టాలకు ఆహ్వానం పలికినట్టే అవుతుంది. ఈ తరహా పిచ్ కావాలని కోరే క్రికెటర్లు, ఆఫీస్ బేరర్లను చెరువులో దూకమని చెప్పాలి' అని చాపెల్ అన్నాడు.

ఇక టీమ్ ఇండియా బ్యాటర్లపై చాపెల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. టెస్టు స్పెషలిస్ట్ పుజార, స్పిన్ ఎటాకర్ శ్రేయస్ అయ్యర్‌పై విమర్శ చేశాడు. ' చతేశ్వర్ పుజార నాకు ఎప్పుడూ ఆందోళనగానే కనిపిస్తాడు. అతడు ఒత్తిడిని ఏమాత్రం తీసుకోలేడు. ఇక శ్రేయస్ అయ్యర్ స్పిన్ బౌలింగ్ ఆడటంలో దిట్ట అని చెబుతున్నారు. ఆ సంగతి నేను చూడలేదు. సిరీస్‌లో ఇప్పటి వరకు అతడు స్పిన్‌పై ఏమాత్రం మెరుగైన ప్రదర్శన చేయలేదు. శ్రేయస్ అయ్యర్ నిజానికి ఒత్తిడికి గురి చేస్తాడు' అని చాపెల్ ఓ చానెల్‌తో పేర్కొన్నాడు.

హెచ్‌సీఏ అకౌంట్ల ఫోరెన్సిక్ ఆడిట్?

హైదరాబాద్ : హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) పరిణామాలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. జస్టిస్ ఎల్. నాగేశ్వరరావు ఏకసభ్య కమిటీ హెచ్‌సీఏ అకౌంట్ల ఫోరెన్సిక్ ఆడిట్‌కు ఆదేశించినట్టు తెలుస్తుంది!. గత మూడేండ్ల కాలంలో నిధుల దుర్వినియోగంపై ఇటీవల ఏకసభ్య కమిటీకి మాజీ ఆఫీస్ బేరర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీంతో హెచ్‌సీఏ అకౌంట్ల ఫోరెన్సిక్ ఆడిట్ బాధ్యతను ఓ ప్రయివేట్ కంపెనీకి అప్పగించినట్టు సమాచారం. దీనిపై ఏక సభ్య కమిటీ, హెచ్‌సీఏ వర్గాలు అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. ఇక మార్చి 2న సుప్రీంకోర్టు ముందుకు రావాల్సిన హెచ్‌సీఏ వ్యవహారం వాయిదా పడింది. ఏకసభ్య కమిటీని నియమిస్తూ.. జస్టిస్ ఎల్. నాగేశ్వరరావుకు ఏమైనా సందేహాలు ఉంటే అవి తర్వాతి విచారణలో వింటామని ధర్మాసనం పేర్కొంది. మార్చి 2న హెచ్‌సీఏ అంశం లిస్ట్ చేయలేదని, ఈ వారంలోనే లిస్ట్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. హెచ్‌సీఏ ఎన్నికల నిర్వహణ, ఎలక్ట్రోరల్ కాలేజీ, వివాదాస్పద క్లబ్‌ల ఓటు హక్కు తదితర అంశాలపై జస్టిస్ నాగేశ్వరరావు ధర్మాసనం నుంచి స్పష్టత తీసుకునే అవకాశం కనిపిస్తోంది




కివీస్‌కు బుమ్రా!

ముంబయి : భారత పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రా త్వరలోనే న్యూజిలాండ్‌కు బయల్దేరనున్నాడు. తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతున్న బుమ్రా ఈ ఏడాది ఐపీఎల్ సహా డబ్ల్యూటీసీ ఫైనల్స్‌కు దూరమైన సంగతి తెలిసిందే. బుమ్రా గాయం దృష్ట్యా అతడికి న్యూజిలాండ్‌లో శస్త్రచికిత్స చేయించనున్నారు. ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ రోవాన్ గతంలో జోఫ్రా ఆర్చర్, షేన్ బాండ్‌లకు సైతం వెన్నునొప్పి గాయాలకు శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుత ముంబయి ఇండియన్స్ బౌలింగ్ కోచ్ షేన్ బాండ్ సూచనతో బుమ్రాకు కివీస్ డాక్టర్ దగ్గర చికిత్స చేయించేందుకు రంగం సిద్ధం చేశారు. సర్జరీ అనంతరం బుమ్రా 20-24 వారాలు ఆటకు దూరం కానున్నాడు. ఈ ఏడాది ఐసీసీ వన్డే వరల్డ్‌కప్‌కు అందుబాటులో ఉండేలా బుమ్రా పునరాగమనాన్ని బీసీసీఐ ప్లాన్ చేస్తోంది.

క్యాపిటల్స్ కెప్టెన్ మెగ్ లానింగ్

న్యూఢిల్లీ : ఆస్ట్రేలియా కెప్టెన్ మెగ్ లానింగ్ మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ఆరంభ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు సారథ్యం వహించనుంది. టీమ్ ఇండియా స్టార్ జెమీమా రొడ్రిగస్ వైస్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనుంది. ఈ మేరకు ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ గురువారం ప్రకటించింది. ఇటీవల ఐసీసీ టీ20 వరల్డ్‌కప్‌ను అందుకున్న మెగ్ లానింగ్ (30).. డబ్ల్యూపీఎల్ కోసం గురువారమే న్యూఢిల్లీకి చేరుకుంది. 132 టీ20ల్లో మెగ్ లానింగ్ 3405 పరుగులు చేసింది. అందులో రెండు సెంచరీలు, 15 అర్థ సెంచరీలు ఉన్నాయి. ఆస్ట్రేలియాకు వంద టీ20ల్లో నాయకత్వం వహించిన మెగ్ లానింగ్..ఈ ఫార్మాట్‌లో అత్యధిక మ్యాచులకు కెప్టెన్సీ వహించిన రికార్డు సొంతం చేసుకుంది.





రజనీకాంత్

జై భీమ్ దర్శకుడితో సినిమా

అగ్ర కథానాయకుడు రజనీకాంత్ తన 170వ చిత్రానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి అభిమానులకు స్వీట్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ప్రస్తుతం ఆయన 'జైలర్' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. దీంతోపాటు ఆయన కుమార్తె ఐశ్వర్య దర్శకత్వంలో రూపొందబోయే 'లాల్ సలాం' చిత్రంలోనూ ఆయన నటించనున్నారు. ఇందులో రజనీ చెల్లెలుగా జీవిత రాజశేఖర్ కనిపించనుండటం విశేషం. ఇదిలా ఉంటే, రజనీ 170వ చిత్రానికి సంబంధించి ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ గురువారం అధికారికంగా ఓ ప్రకటన విడుదల చేసింది. 'తలైవా.. 170వ చిత్రాన్ని మేం చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఆయనతో కలిసి పని చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నాం. దీనికి 'జై భీమ్' దర్శకుడు టీజే జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్నారు. అనిరుధ్ సంగీతం సమకూరుస్తున్నారు' అని నిర్మాత సుభాస్కరన్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

నవచిత్రం

యాంటీ లవ్‌స్టోరీ షురూ



ప్రిష, రామ్‌కార్తీక్, పృథ్వీ

రామ్ కార్తీక్, ప్రిష జంటగా రూపొందుతున్న చిత్రం 'ఔను.. నేనింతే'. ఎం.ఎ.సత్తార్ సమర్పణలో శ్రీ సత్య విధుర మూవీస్ పతాకంపై డి.వి.కెనాగేశ్వరరావు దర్శకత్వంలో జి.వి.చౌదరి, నాగరాజు చిర్రా సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

ఈ చిత్ర పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. హీరో, హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి నటులు పృథ్వీ క్లాప్ కొట్టగా, అనీష్ కురువెళ్ల కెమెరా స్విచాన్ చేశారు. చిత్ర సమర్పకులు ఎం.ఎ. సత్తార్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా నిర్మాతలు జి.వి.చౌదరి, నాగరాజు చిర్రా మాట్లాడుతూ,'ఖర్చుకు వెనుకాడకుండా ఈ సినిమాని నిర్మిస్తున్నాం. ప్రతి ఒక్కరినీ ఆలోచింప జేసే విధంగా రూపొందనున్న మా చిత్రానికి చక్కటి నటీనటులు, టెక్నీషియన్స్ కుదిరారు' అని అన్నారు. 'ఇదొక యాంటీ లవ్‌స్టోరీ. రివర్స్ స్క్రీన్ ప్లేతో రాసుకున్న కథ. క్షణక్షణం అడ్వాన్స్ అయిపోతున్న ప్రస్తుత ట్రెండ్‌లో యూత్ కూడా ఇంకా అడ్వాన్స్‌గా ఉంటున్నారు. దీంతో వారు చేసే పనుల వలన వారి జీవితాలను ఎలా నాశనం చేసుకుంటున్నారు అనే విషయాన్ని ప్రతి ఒక్కరికీ అర్థమయ్యే విధంగా అండర్ కరెంట్ మెసేజ్ ఇస్తూ అవుట్ అవుట్ కామెడీతో చూపించబోతున్నాం' అని దర్శకుడు నాగేశ్వరరావు చెప్పారు.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అలవలపాటి శేఖర్ మాట్లాడుతూ,'మంచి కథతో వస్తున్న ఈ సినిమాకి తగ్గట్టే రఘు కుంచె చక్కటి పాటలు అందిస్తున్నారు. మంచి టీమ్, మంచి కంటెంట్ ఉన్న కథతో వస్తున్న ఈ సినిమా బిగ్ హిట్ అవ్వాలని కోరుతున్నాను' అని అన్నారు.

విచిత్ర సమస్యతో విరూపాక్ష



సాయిధరమ్ తేజ్

'చరిత్రలో ఇలాంటి సంఘటన జరగటం ఇదే మొదటిసారి' అని సాయిచంద్ ఓ విషయాన్ని గురించి ప్రస్తావించాడు. అదే సమయంలో ఓ జీపు అడవి మార్గం గుండా ప్రయాణించి ఓ భవంతి ముందు ఆగుతుంది. అలాగే దీనికి పరిష్కారం ఉందా? లేదా? అని ఓ వ్యక్తి సాయి చంద్‌ని ప్రశ్నించగా, దీని నుంచి బయట పడటానికి మనకు ఒకే ఒక మార్గం ఉందని సాయిచంద్ మార్గాన్ని చెబుతాడు. వెంటనే ఆ వ్యక్తి అసలేం జరుగుతుందిక్కడ అని అడుగుతాడు. వెంటనే సాయిధరమ్ తేజ్ పాత్రను మనకు చూపిస్తారు. అసలు సాయిధరమ్ తేజ్‌కి..సాయిచంద్ చెబుతున్న సమస్యకు పరిష్కారం ఏంటనేది తెలుసుకోవాలంటే 'విరూపాక్ష' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్.

సాయిధరమ్ తేజ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మిస్టిక్ థ్రిల్లర్ 'విరూపాక్ష'. కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పీ, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై బాపినీడు.బి సమర్పణలో నిర్మాత బీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్‌లో ఈ చిత్రాన్ని ఏప్రిల్ 21న భారీ ఎత్తున రిలీజ్ చేయటానికి నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా గురువారం ఈ సినిమా టీజర్‌ను అగ్ర కథానాయకుడు పవన్ కళ్యాణ్ విడుదల చేశారు. 1990లో జరిగే కథలో ఓ ప్రాంతంలోని ప్రజలు విచిత్రమైన సమస్యతో బాధపడుతుంటారు. ప్రశ్న ఎక్కడ మొదలైందో సమాధానం అక్కడే వెతకాలని, ఏదో పుస్తకాన్ని హీరో చదువుతుండటం, ప్రమాదాన్ని దాటడానికే నా ప్రయాణం అని హీరో సాయిధరమ్ తేజ్ చెప్పటం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపటానికి మన కథానాయకుడు సాయిధరమ్ తేజ్ ఏం చేశారనేదే అసలు కథ అని విరూపాక్ష సినిమా అని టీజర్ చూస్తుంటే అర్థమవుతుంది. శ్యామ్ దత్ సైనుద్దీన్, అజనీష్ లోక్‌నాథ్ బీజీఎం సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తున్నాయి. టీజర్ చివరలో ఓ అమ్మాయి అలా గాలిలో ఎగురుతూ కనపడుతున్న సన్నివేశంలో ఆడియెన్స్‌లో తెలియని ఓ భయాన్ని కలిగిస్తోంది' అని చిత్ర బృందం తెలిపింది. సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రానికి డైరెక్టర్ సుకుమార్ స్క్రీన్‌ప్లే అందించటం విశేషం. ఈ చిత్రానికి ఎడిటర్: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీనాగేంద్ర తంగల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: సతీష్ బి.కె.ఆర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అశోక్ బండ్రెడ్డి.

బేబీ కోసం.. ఆర్య దయాల్ పాట



ఆర్య దయాల్

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య నటించిన సినిమా 'బేబీ'. సాయి రాజేశ్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రాన్ని ఎస్.కే.ఎన్ నిర్మించారు. ఈ సినిమా నుంచి విడుదల చేసిన 'ఓ రెండు ప్రేమ మేఘాలిలా' తొలి లిరికల్ సాంగ్‌కు ప్రపంచ వ్యాప్తంగా గొప్ప స్పందన వచ్చింది.

ఈ నేపథ్యంలో ఈ పాటకి మించి ఉండాలనే లక్ష్యంతో ఈ చిత్రంలోని రెండో పాటను ప్రముఖ మలయాళ సింగర్ ఆర్య దయాల్‌తో పాడించింది చిత్ర బృందం. అంతేకాదు.. ఓ పెద్ద బడ్జెట్ సినిమా పాటలాగా ఆర్య దయాల్ పాడుతుండగా ఈ గీతాన్ని వీడియోగానూ చేశారు. ఆ లిరికల్ వీడియో పూర్తయిన సందర్భంగా దర్శకుడు సాయి రాజేశ్ మాట్లాడుతూ,'మా ఫస్ట్ సాంగ్ ఓ పెద్ద సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పటి వరకూ అన్ని డిజిటల్ ప్లాట్ ఫామ్స్‌లో 20 మిలియన్ వ్యూస్ సంపాదించుకుంది. ఆర్య దయాల్‌తో పాడించిన రెండవ పాట ఫస్ట్ సాంగ్‌కు మించి పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకంతో ఉన్నాం. ఈ పాట తర్వాత తెలుగు ప్రజలు ఆర్యదయాల్ వాయిస్‌తో ప్రేమలో పడతారు అని ఖచ్చితంగా చెప్పగలను' అని అన్నారు. "బేబీ' మూవీ మ్యూజిక్ హిట్ అవుతుందని నమ్ముతున్నాం. సినిమాలో రెండవ పాట వస్తున్నప్పుడు ఓ హై మూమెంట్ వస్తుంది. ఎక్స్‌పీరియన్స్‌డ్ డైరెక్టర్‌లా సాయి రాజేశ్ ఈ సినిమాను చాలా అద్భుతంగా తెరకెక్కించాడు' అని నిర్మాత ఎస్కేఎన్ చెప్పారు. సింగర్ ఆర్య దయాల్ మాట్లాడుతూ, 'తెలుగు పాట కోసం ఇంత మంచి భాష నేర్చుకోవడం సంతోషంగా అనిపించింది. రికార్డింగ్ అంతా చాలా ఫన్నీగా జరిగింది. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు గర్వంగా ఉంది' అని చెప్పారు.

మహిళల్లో స్ఫూర్తి నింపే చిత్రం



ప్రియాంక ఉపేంద్ర

ప్రియాంక ఉపేంద్ర నటించిన తాజా చిత్రం 'డిటెక్టివ్ తీక్షణ'. ఇది ఆమె నటిస్తున్న 50వ చిత్రం కావడం విశేషం. ఈ చిత్రానికి త్రివిక్రమ్ రఘు దర్శకత్వం వహిస్తుండగా, గుత్తముని ప్రసన్న, జి ముని వెంకట్ చరణ్ (ఈవెంట్ లింక్స్, బెంగళూర్), పురుషోత్తం బి (ఎస్‌డిసి) నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ సందర్భంగా నాయిక ప్రియాంక ఉపేంద్ర మాట్లాడుతూ, '20 సంవత్సరాలకు పైగా సుదీర్ఘమైన కెరీర్ దక్కినందుకు నేను అదృష్టవంతురాలిని. బెంగాలీ, హిందీ, తెలుగు, తమిళ్, కన్నడ, ఒడియా భాషల్లో ఎన్నో చిత్రాలు నటించాను. చాలా పెద్ద స్టార్స్‌తో సినిమాలు చేశాను. ఇది నా 50వ సినిమా. దర్శకుడు రఘు చాలా హార్డ్ వర్కింగ్ అండ్ ప్యాషనేట్. ఆయన ఈ సినిమా వన్ లైన్ చెప్పినప్పుడే నేను ఇంప్రెస్ అయిపోయాను. ఎందుకంటే ఇలాంటి ప్రధాన పాత్రని ఇంతక ముందు ఎప్పుడూ ఒక మహిళ చేయలేదు. 'బ్యోంకేష్ బక్షి, నాన్సీ డ్రూ' లాంటి సినిమాలు నాకు గుర్తొచ్చాయి. అలాగే ఇదొక స్ట్రాంగ్, ఇంటెలిజెంట్, బ్రేవ్ ఉమన్ కథ. ఈ చిత్రం తప్పకుండా ఆడవాళ్ళని ఇన్స్పైర్ చేస్తుంది. ముఖ్యంగా ఆడపిల్లల్ని. ఇప్పటివరకు సూపర్ హీరో పాత్రలో మగవారిని చూసిన వాళ్లు ఇప్పుడు మొట్టమొదటిసారి ఒక ఫిమేల్ సూపర్ హీరోని చూడబోతున్నారు. ఇది వారి మీద బలమైన ప్రభావాన్ని చూపిస్తుంది. ఆడవారు కూడా పవర్ ఫుల్‌గా, ఇంటెలిజెంట్‌గా ఉండగలరని, ఒక క్రైమ్‌ని సాల్వ్ చేయగలరని వారికి అర్థమయ్యేలా చేస్తుందీ చిత్రం' అని తెలిపారు.

సరికొత్త పాయింట్



గగన్ విహారి, అవ్యుక్త

ఎం. విజయశేఖర్ రెడ్డి సమర్పణలో విజయ గౌతమి ఆర్ట్ మూవీస్ బ్యానర్ పై టి.హేమ కుమార్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'గాంగేయ'. ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వ బాధ్యతలను బి. రామచంద్ర శ్రీనివాస కుమార్ నిర్వర్తిస్తున్నారు.

గగన్ విహారి, అవ్యుక్త హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమా ఇటీవల ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి దర్శకులు సముద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి, ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టగా, సమర్పకులు ఎం విజయ శేఖర్ రెడ్డి కెమెరా స్విచాన్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు బి.రామచంద్ర శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ, 'రామానాయుడులా కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమాను నిర్మిస్తున్నాం. దేశ జాతీయ సమగ్రతను చాటి చెప్పేలా.. కుల మత బేధాలు లేకుండా మనిషి మనిషిని ప్రేమిస్తేనే శాంతి చేకూరుతుందనే పాయింట్ మీద సినిమా రాబోతోంది. ఈ చిత్రాన్ని జాతీయ స్థాయిలో ఐదు భాషల్లో నిర్మిస్తున్నాం' అని తెలిపారు. 'అందరి సహకారంతో త్వరగా సినిమాను పూర్తి చేయాలని అనుకుంటున్నాం' అని నిర్మాత టి. హేమకుమార్ రెడ్డి అన్నారు.

సమర్పకుడు ఎం.విజయ్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, 'చాలా మంచి కథతో ఈ సినిమా రాబోతోంది. సినిమా విజయవంతం అవ్వాలని కోరుకుంటున్నాను' అని చెప్పారు.హీరో గగన్ విహారి మాట్లాడుతూ, 'అన్ని రకాల ఎమోషన్స్‌తో కూడుకున్న సినిమా ఇది. దైవ భక్తి, దేశ భక్తి, ప్రేమ కథ ఇలా అన్నీ ఈ చిత్రంలో ఉంటాయి. మంచి సినిమాను తీయాలని మా నిర్మాతలు ఎంతో కష్టపడుతున్నారు' అని తెలిపారు. 'తెలుగులో నాకు ఇది మొదటి చిత్రం. ఈ సినిమా కథ, స్క్రిప్ట్, నా పాత్ర ఎంతో బాగుంది' అని నాయిక అవ్యుక్త అన్నారు.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886